

State Council of Educational Research & Training
Andhra Pradesh

9th Class ECONOMICS
అర్థశాస్త్రం

Textbook of
# ECONOMICS
# అర్థశాస్త్రం

Class
# 9





Free distribution by Samagra Shiksha, Government of Andhra Pradesh

सत्यमेव जयते

# CONSTITUTION OF INDIA

## Preamble

WE, THE PEOPLE OF INDIA, having
solemnly resolved to constitute India into a
SOVEREIGN SOCIALIST SECULAR DEMOCRATIC REPUBLIC
and to secure to all its citizens:
JUSTICE
Social, economic and political;
LIBERTY
of thought, expression, belief, faith and worship;
EQUALITY
of status and of opportunity; and to
promote among them all
FRATERNITY
assuring the dignity of the individual and the unity and
integrity of the Nation;
IN OUR CONSTITUENT ASSEMBLY
this twenty-sixth day of November, 1949, do
HEREBY ADOPT, ENACT AND GIVE TO
OURSELVES THIS CONSTITUTION

## భారత రాజ్యాంగం - పౌర విధులు

1. రాజ్యాంగమునకు బద్ధుడై వుండుట, దాని ఆదర్శాలను, సంస్థలను, జాతీయ పతాకమును,జాతీయ గీతమును గౌరవించుట;
2. జాతీయ స్వాతంత్ర్య పోరాటమునకు స్ఫూర్తినిచ్చిన ఉన్నతాదర్శములను మనస్సుయందు ఉంచుకొని వాటిని అనుసరించుట;
3. భారత సార్వభౌమత్వం, ఐక్యత, అఖండతను సమర్థించుట మరియు సంరక్షించుట.
4. దేశమును రక్షించుట మరియు కోరినపుడు జాతికి సేవ చేయుట;
5. భారత ప్రజల మధ్య మత, భాష, ప్రాంతీయ, వర్గ వైవిధ్యములను అధిగమించి, సామరస్యమును, సోదర భావమును పెంపొందించుట, స్త్రీల గౌరవం తగ్గించు ఆచారములను విడనాడుట;
6. మన ఉమ్మడి సంస్కృతినీ, సుసంపన్న సంప్రదాయాలను గౌరవించి రక్షించుట;
7. అడవులు, సరస్సులు, నదులు, అడవి జంతువులతో సహా ప్రాకృతిక పరిసరాలను కాపాడి అభివృద్ధి చేయుట మరియు సమస్త జీవుల యెడల కరుణార్ద్రత కలిగి వుండుట.
8. శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతావాదాన్ని, జిజ్ఞాసను, సంస్కరణ తత్వాన్ని పెంపొందించుకొనటం;
9. ప్రజల ఆస్తిని సంరక్షించుట, హింసను విడనాడుట;
10. ప్రయత్నాలు, సాధనల ఉన్నతస్థాయిలను నిరంతరం అందుకొనునట్లుగా వైయక్తిక, సమిష్టి కార్య రంగాలన్నింటిలో శ్రేష్ఠత కోసం, కృషి చేయుట ప్రాథమిక కర్తవ్యమై వుండవలెను.
11. ఆరు నుండి పద్నాలుగు సంవత్సరముల వయస్సు కలిగిన బాలునికి లేదా బాలికకు తల్లి తండ్రి లేదా సంరక్షకునిగావున్న వ్యక్తి తనబిడ్డ లేదా సందర్భానుసారము తన సంరక్షితునికి విద్యార్జనకు అవకాశములు కల్పించవలెను.

(అధికరణం 51 A)

## విద్యాహక్కు చట్టం

6 నుండి 14 సంవత్సరముల పిల్లలందరికి ఉచిత నిర్భంద ఎలిమెంటరీ విద్యనందించడానికి ఉద్దేశించబడినవి. ఇది ఏప్రిల్ 1, 2010 నుండి అమల్లోకి వచ్చింది.

**చట్టంలోని ముఖ్యాంశాలు:**

- పిల్లలందరికి అందుబాటులో పాఠశాలలను ఏర్పాటుచేయాలి.
- పాఠశాలలకు మౌలిక వసతులను కల్పించాలి.
- పిల్లలందరిని వయస్సుకు తగిన తరగతిలో చేర్పించాలి.
- వయస్సుకు తగ్గ తరగతిలో చేర్చిన తర్వాత తోటి వారితో సమానంగా ఉండటానికి ప్రత్యేకశిక్షణ ఇప్పించాలి.
- ప్రత్యేక అవసరాలు కల్గిన పిల్లలకు సాధారణ పిల్లలతోపాటు విద్యకొనసాగించడానికి తగువసతులు ఏర్పాట్లు చేయాలి.
- బడిలో చేర్చుకోడానికి ఎలాంటి పరీక్షలు నిర్వహించరాదు. ఎటువంటి రుసుము, చార్జీలు వసూలు చేయరాదు.
- బడిలో చేరిన పిల్లల పేరు తీసివేయడం, అదే తరగతిలో కొనసాగించడం చేయరాదు.
- పిల్లల్ని శారీరకంగా, మానసికంగా హింసించరాదు.
- వయస్సు నిర్ధారణ పత్రం, ఇతర ధృవీకరణ పత్రాలు లేవనే కారణం చేత పిల్లలకు బడిలో ప్రవేశాన్ని నిరాకరించరాదు.
- తగిన అర్హతలున్న వారిని మాత్రమే ఉపాధ్యాయులుగా నియమించాలి.
- పిల్లలు నిర్దేశించిన సామర్థ్యాలు సాధించేలా బోధనాభ్యసనం, మూల్యాంకనం ఉండాలి.
- ఎలిమెంటరీ విద్య పూర్తయ్యేవరకు పిల్లలకు ఎలాంటి బోర్డు పరీక్షలు నిర్వహించరాదు.
- పద్నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికినీ, ఎలిమెంటరీ విద్య పూర్తయ్యేవరకు పాఠశాలలో పిల్లలు కొనసాగవచ్చును.
- బలహీన వర్గాలకు, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న బృందాలకు చెందిన పిల్లలు ఏ విధమైన వివక్షతకు గురికాకుండా చూడాలి.
- రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలకు అనుగుణంగా, విద్యార్థులను భయం, ఆందోళనకు గురిచేయని రీతిలో వారి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే పాఠ్యప్రణాళిక రూపొందించాలి.

# ECONOMICS

## Class - IX

### Text Book Development Committee

Sri **Praveen Prakash** IAS
Principal Secretary to Government
Department of School Education, AP

Sri. **S. Suresh Kumar** IAS
Commissioner of School Education , AP

Sri. **B. Srinivasa Rao** IAS
State Project Director, Samagra Shiksha, AP

Sri. **K. Ravindranath Reddy** MA., B.Ed.
Director, Government Textbook Press, AP

Dr. **B. Pratap Reddy** MA., B.Ed., Ph.D.
Director, SCERT, AP

### Programme Co-ordinator

Dr. **G. Kesava Reddy**
MSc, MSc, MEd, MPhil, PhD
Prof. C&T, SCERT, AP

### Subject Co-ordinator

Dr. **K. Saritha**
MA, MA, MSc, MEd, MPhil, PhD
Prof. T.E, SCERT, AP

### Technical Co-ordinator

Dr. **Ch.V.S. Ramesh Kumar**
Faculty, SCERT, AP

**Published by Samagra Shiksha, Government of Andhra Pradesh, Amaravati.**

**© Government of Andhra Pradesh, Amaravati**

*First Published 2023*
*New Impression - 2024*

**All rights reserved**

No part of this publication may be reproduced, stored in a retrieval system, or transmitted, in any form or by any means without the prior permission in writing of the publisher, nor be otherwise circulated in any form of binding or cover other than that in which it is published and without a similar condition including this condition being imposed on the subsequent purchaser.

The copyright holder of this book is the Commissioner of School Education, Amaravati, Andhra Pradesh.

This book has been printed on 70 G.S.M. SS Maplitho
Title Page 220 G.S.M. White Art Card

**Free distribution by Samagra Shiksha, Government of Andhra Pradesh**

Printed in India
at the A.P. Govt. Text Book Press
Amaravati
Andhra Pradesh

## Translation Editors


Sri **K. Dasapathi Rao**
Lecturer (Rtd), STPM Govt IASE,
Nellore Dist,

Sri **Chapala Sudhakar** (SA)
ZPHS, Nagavaram, Chitvel Mandal,
Annamayya Dist.

Dr. **D.Vani Prabha** (SA)
ZPHS, Gorripudi, Karapa mandal,
Kakinada Dist

Smt. **G.K. Padmaja**
Faculty, SCERT, AP


## Translators


Sri **P. Madhu** (SA)
ZPHS, Nindra, Nindra Mandal
Chittoor District

Sri **R.Raghavaiah** (SA)
ZPHS, Chandaluru, J Panguluru Mandal,
Bapatla Dist.

Sri **P. Iqbal** (SA)
ZPHS, Rayadurgam,
Anantapur Dist.

Dr. **M. Venkata Raju** (SA)
ZPHS, Thondaladinne, Rajupalem mandal,
YSR Kadapa dist.

Smt. **S. Bhanumathi**
Faculty, SCERT, AP



**DTP & Layout Designing : Stockassortment, Bapatla.**

## Textbook Development Committee (NCERT)

**Chairperson, Advisory Committee for Textbooks in Social Sciences**

Hari Vasudevan, *Professor,* Department of History, University of Culculta, Kolkata

**Chief Advisor**

Tapas Majumdar, *Professor Emeritus of Economics,* Jawaharlal Nehru University, New Delhi.

**Team Members**

Gulsan Sachdeva, *Associate Professor,* School of International Studies, Jawaharlal Nehru University, New Delhi

Nutan Punj, *PGT,* Kendriya Vidhyalaya, Border Security Force, Najafgarh, New Delhi

Sukanya Bose, *Senior Economist,* Economic Research Foundation, Katwaria Sarai, New Delhi

**Member-Coordinator**

Jaya Singh, *Associate Professor,* DESS, NCERT, New Delhi

# FOREWORD

The National Curriculum Framework (NCF), 2005, recommends that children's life at school must be linked to their life outside the school. This principle marks a departure from the legacy of bookish learning which continues to shape our system and causes a gap between the school, home and community. The syllabi and textbooks developed on the basis of NCF signify an attempt to implement this basic idea. They also attempt to discourage rote learning and the maintenance of sharp boundaries between different subject areas. We hope these measures will take us significantly further in the direction of a child-centred system of education outlined in the National Policy on Education (1986).

The success of this effort depends on the steps that school principals and teachers will take to encourage children to reflect on their own learning and to pursue imaginative activities and questions. We must recognise that given space, time and freedom, children generate new knowledge by engaging with the information passed on to them by adults. Treating the prescribed textbook as the sole basis of examination is one of the key reasons why other resources and sites of learning are ignored. Inculcating creativity and initiative is possible if we perceive and treat children as participants in learning, not as receivers of a fixed body of knowledge.

These aims imply considerable change in school routines and mode of functioning. Flexibility in the daily time-table is as necessary as rigour in implementing the annual calendar so that the required number of teaching days are actually devoted to teaching. The methods used for teaching and evaluation will also determine how effective this textbook proves for making children's life at school a happy experience, rather than a source of stress or boredom. Syllabus designers have tried to address the problem of curricular burden by restructuring and reorienting knowledge at different stages with greater consideration for child psychology and the time available for teaching. The textbook attempts to enhance this endeavour by giving higher priority and space to opportunities for contemplation and wondering, discussion in small groups, and activities requiring hands-on experience.

The National Council of Educational Research and Training (NCERT) appreciates the hard work done by the textbook development committee responsible for this book. We wish to thank the Chairperson of the advisory group in Social Sciences, Professor Hari Vasudevan and the Chief Advisor for this book, Professor Tapas Majumdar for guiding the work of this committee. Several teachers contributed to the development of this textbook; we are grateful to their principals for making this possible. We are indebted to the institutions and organisations which have generously permitted us to draw upon their resources, material and personnel. We are especially grateful to the members of the National Monitoring Committee, appointed by the Department of Secondary and Higher Education, Ministry of Human Resource Development under the Chairmanship of Professor Mrinal Miri and Professor G.P. Deshpande, for their valuable time and contribution. As an organisation committed to systemic reform and continuous improvement in the quality of its products, NCERT welcomes comments and suggestions which will enable us to undertake further revision and refinement.

*Director*
National Council of Educational
Research and Training

New Delhi
*20 December 2005*

// ACKNOWLEDGEMENTS

The National Council of Educational Research and Training acknowledges the valuable contribution of all the individuals and organisation involved in the development of Economics textbook for Class IX.

We are grateful to Jan Breman and Parthiv Shah, for giving us permission to use photographs from their book *Working in the mill no more*, Oxford University Press, Delhi, 2005. We also acknowledge the contribution made by Arvind Sadana of Eklavya, Madhya Pradesh; Janmejoy Khuntia, *Senior Lecturer,* School of Corrrespondence Course, Delhi University.

Special thanks are due to Savita Sinha, *Professor* and *Head,* DESSH, NCERT for her constant support.

The Council also gratefully acknowledges the contributions of Dinesh Kumar, *Incharge,* Computer Station; Deependra Kumar and Achin Jain, *DTP Operators*; and Dillip Kumar Agasthi, *Proof Reader* in shaping this book. The efforts of the Publication Division, NCERT, in bringing out this book are also highly appreciated.

# THE CONSTITUTION OF INDIA

## PREAMBLE

**WE, THE PEOPLE OF INDIA,** having solemnly resolved to constitute India into a [1]**[SOVEREIGN SOCIALIST SECULAR DEMOCRATIC REPUBLIC]** and to secure to all its citizens :

**JUSTICE,** social, economic and political;

**LIBERTY** of thought, expression, belief, faith and worship;

**EQUALITY** of status and of opportunity; and to promote among them all

**FRATERNITY** assuring the dignity of the individual and the [2][unity and integrity of the Nation];

**IN OUR CONSTITUENT ASSEMBLY** this twenty-sixth day of November, 1949 do **HEREBY ADOPT, ENACT AND GIVE TO OURSELVES THIS CONSTITUTION.**

---

1. Subs. by the Constitution (Forty-second Amendment) Act, 1976, Sec.2, for "Sovereign Democratic Republic" (w.e.f. 3.1.1977)
2. Subs. by the Constitution (Forty-second Amendment) Act, 1976, Sec.2, for "Unity of the Nation" (w.e.f. 3.1.1977)

# Our National Anthem

***Jana-gana-mana adhinayaka, jaya he***
***Bharata-bhagya-vidhata.***
***Punjab-Sindh-Gujarat-Maratha***
***Dravida-Utkala-Banga***
***Vindhya-Himachala-Yamuna-Ganga***
***Uchchhala-jaladhi-taranga.***
***Tava shubha name jage,***
***Tava shubha asisa mage,***
***Gahe tava jaya gatha.***
***Jana-gana-mangala-dayaka jaya he***
***Bharata-bhagya-vidhata.***
***Jaya he, jaya he, jaya he,***
***Jaya jaya jaya, jaya he!***

Our National Anthem, composed originally in Bangla by Rabindranath Tagore, was adopted in its Hindi version by the Constituent Assembly as the national anthem of India on 24 January 1950.

# Constitution of India

**Part IV A (Article 51 A)**

# Fundamental Duties

It shall be the duty of every citizen of India —

(a) to abide by the Constitution and respect its ideals and institutions, the National Flag and the National Anthem;

(b) to cherish and follow the noble ideals which inspired our national struggle for freedom;

(c) to uphold and protect the sovereignty, unity and integrity of India;

(d) to defend the country and render national service when called upon to do so;

(e) to promote harmony and the spirit of common brotherhood amongst all the people of India transcending religious, linguistic and regional or sectional diversities; to renounce practices derogatory to the dignity of women;

(f) to value and preserve the rich heritage of our composite culture;

(g) to protect and improve the natural environment including forests, lakes, rivers, wildlife and to have compassion for living creatures;

(h) to develop the scientific temper, humanism and the spirit of inquiry and reform;

(i) to safeguard public property and to abjure violence;

(j) to strive towards excellence in all spheres of individual and collective activity so that the nation constantly rises to higher levels of endeavour and achievement;

*(k) who is a parent or guardian, to provide opportunities for education to his child or, as the case may be, ward between the age of six and fourteen years.

---

**Note:** The Article 51A containing Fundamental Duties was inserted by the Constitution (42nd Amendment) Act, 1976 (with effect from 3 January 1977).

*(k) was inserted by the Constitution (86th Amendment) Act, 2002 (with effect from 1 April 2010).

# Contents


Foreword
ముందుమాట

**Chapter 1**
**అధ్యాయం**
The Story of Village Palampur 12-41
పాలంపూర్ గ్రామ కథ

**Chapter 2**
**అధ్యాయం**
People as Resource 42-67
వనరుగా ప్రజలు

**Chapter 3**
**అధ్యాయం**
Poverty as a Challenge 68-93
ఒక సవాలుగా పేదరికం

**Chapter 4**
**అధ్యాయం**
Food Security in India 94-119
భారతదేశంలో ఆహార భద్రత


L7L1R2

**Student Corner**

I7N6F5

**Teacher Corner**

1

Chapter

0970CH01

# The Story of Village Palampur

## Overview

The purpose of the story is to introduce some basic concepts relating to production and this we do through a story of a hypothetical village called Palampur.*

Farming is the main activity in Palampur, whereas several other activities such as small scale manufacturing, dairy, transport, etc. are carried out on a limited scale. These production activities need various types of resources — natural resources, man-made items, human effort, money, etc. As we read through the story of Palampur, we will learn how various resources combine to produce the desired goods and services in the village.

## Introduction

Palampur is well-connected with neighbouring villages and towns. Raiganj, a big village, is 3 kms from Palampur. An all weather road connects the village to Raiganj and further on to the nearest small town of Shahpur. Many kinds of transport are visible on this road starting from bullock carts, *tongas*, bogeys (wooden cart drawn by buffalos) loaded with jaggery (*gur*) and other commodities to motor vehicles like motorcycles, jeeps, tractors and trucks.

This village has about 450 families belonging to several different castes. The 80 upper caste families own the majority of land in the village. Their houses, some of them quite large, are made of brick with cement plastering. The SCs (dalits) comprise one third of the population and live in one corner of the village and in much smaller houses some of which are of mud and straw. Most of the houses have electric connections. Electricity powers all the tubewells in the fields and is used in various types of small business. Palampur has two primary schools and one high school. There is a primary health centre run by the government and one private dispensary where the sick are treated.



**Picture 1.1** *Scene of a village*

- The description above shows that Palampur has fairly well-developed system of roads, transport, electricity, irrigation, schools and health centre. Compare these facilities with those in your nearby village.

The story of Palampur, an imaginary village, will take us through the different types of production activities in the village. In villages across India, farming is the main production activity. The other production activities, referred to as non-farm activities include small manufacturing, transport, shop-keeping, etc. We shall take a look at both these types of activities, after learning a few general things about production.

* The narrative is partly based on a research study by Gilbert Etienne of a village in Bulandshahr district in Western Uttar Pradesh.

1

అధ్యాయం

# పాలంపూర్ గ్రామ కథ

## పర్యావలోకనం

పాలంపూర్* అనే ఒక ఊహాజనిత గ్రామం ద్వారా ఉత్పత్తికి సంబంధించిన కొన్ని ప్రాథమిక భావనలను పరిచయం చేయడం ఈ కథ ఉద్దేశ్యం.

పాలంపూర్‌లో వ్యవసాయం ప్రధానమైన కార్యకలాపం కాగా, చిన్న తరహా వస్తువుల ఉత్పత్తి, పాడి పరిశ్రమ, రవాణా మొదలైన వివిధ రకాల ఇతర కార్యకలాపాలను పరిమితంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్పత్తి కార్యకలాపాలకు వివిధ రకాల వనరులు – సహజ వనరులు, మానవ నిర్మిత వస్తువులు, మానవ ప్రయత్నం, డబ్బు మొదలైనవి అవసరం. గ్రామంలో అవసరమైన వస్తు సేవలను ఉత్పత్తి చేయడానికి వివిధ రకాల వనరులను ఎలా మిళితం చేస్తారో పాలంపూర్ గ్రామ కథను చదవడం ద్వారా మనం నేర్చుకుందాం.



**చిత్రం 1.1** *ఒక గ్రామ దృశ్యం*

## పరిచయం

పాలంపూర్ గ్రామం చుట్టుపక్కల గ్రామాలు, పట్టణాలతో చక్కటి రవాణా సదుపాయం కలిగి ఉంది. రాయ్‌గంజ్ అనే పెద్ద గ్రామం పాలంపూర్‌కు మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. రాయ్‌గంజ్ నుంచి దగ్గర్లోని చిన్న పట్టణమైన షాపూర్‌కు అన్ని కాలాలలోనూ వాహనాలు తిరిగే రహదారి సదుపాయం ఉంది. ఈ రోడ్డు మీద ఎడ్లబండ్లు, టోంగాలు, బెల్లం(ఘుర్), ఇతర వస్తువులను నింపుకున్న భోగీలు (గేదెలు లాగే చెక్కబండ్లు)తో మొదలుకొని మోటార్ సైకిళ్ళు, జీపులు, ట్రాక్టర్లు, ట్రక్కుల దాకా వివిధ రకాల వాహనాలు కనపడతాయి.

ఈ గ్రామంలో వివిధ కులాలకు చెందిన 450 కుటుంబాలు ఉన్నాయి. గ్రామంలోని అధిక శాతం భూమి ఉన్నత కులాలకు చెందిన 80 కుటుంబాల చేతుల్లో ఉంది. వీరి ఇళ్ళు కొన్ని చాలా పెద్దవి. ఇటుకలు, సిమెంటుతో నిర్మించినవి. జనాభాలో మూడవ వంతు షెడ్యూల్డ్ కులాల వాళ్లు (దళితులు) ఉన్నారు. వీళ్ళు ఊరికి దూరంగా ఒక మూలన నివసిస్తున్నారు, చాలా చిన్న ఇండ్లలో ఉంటున్నారు. వీటిలో కొన్ని మట్టి, గడ్డితో నిర్మించినవి. చాలా ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఈ గ్రామంలోని పొలాలలో గల అన్ని గొట్టపు బావులకు మరియు వివిధ రకాలైన చిన్న వ్యాపారాల్లో కూడా విద్యుత్తును వాడుతున్నారు. పాలంపూర్‌లో రెండు ప్రాథమిక పాఠశాలలు, ఒక ఉన్నత పాఠశాల ఉన్నాయి. రోగులకు చికిత్స అందించడానికి ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఒక ప్రైవేటు డిస్పెన్సరీ ఉన్నాయి.

- పైన పేర్కొన్న దాని ప్రకారం చూస్తే పాలంపూర్‌లో బాగా అభివృద్ధి చెందిన రోడ్డు, రవాణా, విద్యుత్, నీటిపారుదల, పాఠశాలలు మరియు ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. ఈ సౌకర్యాలను మీకు సమీపాన గల గ్రామంలోని సౌకర్యాలతో సరిపోల్చండి.

ఊహాజనిత గ్రామమైన ఈ పాలంపూర్ గ్రామ కథ ఒక గ్రామంలోని వివిధ రకాల ఉత్పత్తి కార్యకలాపాలను మనకు పరిచయం చేస్తుంది. భారతదేశ గ్రామాలలో వ్యవసాయం ప్రధాన ఉత్పత్తి కార్యకలాపం. ఇతర ఉత్పత్తి కార్యకలాపాలను వ్యవసాయేతర కార్యకలాపాలు అంటారు. వీటిలో చిన్న వస్తువుల ఉత్పత్తి, రవాణా, దుకాణాల నిర్వహణ వంటివి ఉంటాయి. ఉత్పత్తికి సంబంధించిన కొన్ని సాధారణ విషయాలను తెలుసుకున్న తర్వాత, మనము ఈ రెండు రకాల కార్యకలాపాలను పరిశీలిద్దాం.

---

*పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షార్ జిల్లాలోని ఒక గ్రామంపై గిల్బర్ట్‌ఎటినీ చేసిన పరిశోధన పైన ఈ కథనం పాక్షికంగా ఆధారపడిఉంది.

## Organisation of Production

The aim of production is to produce the goods and services that we want. There are four requirements for production of goods and services.

The first requirement is **land**, and other natural resources such as water, forests, minerals.

The second requirement is **labour**, i.e. people who will do the work. Some production activities require highly educated workers to perform the necessary tasks. Other activities require workers who can do manual work. Each worker is providing the labour necessary for production.

The third requirement is **physical capital**, i.e. the variety of inputs required at every stage during production. What are the items that come under physical capital?

(a) *Tools, machines, buildings:* Tools and machines range from very simple tools such as a farmer's plough to sophisticated machines such as generators, turbines, computers, etc. Tools, machines, buildings can be used in production over many years, and are called **fixed capital**.

(b) *Raw materials and money in hand:* Production requires a variety of raw materials such as the yarn used by the weaver and the clay used by the potter. Also, some money is always required during production to make payments and buy other necessary items. Raw materials and money in hand are called **working capital**. Unlike tools, machines and buildings, these are used up in production.

There is a fourth requirement too. You will need knowledge and enterprise to be able to put together land, labour and physical capital and produce an output either to use yourself or to sell in the market. This these days is called human capital. We shall learn more about **human capital** in the next chapter.

- In the picture, identify the land, labour and fixed capital used in production.



**Picture 1.2** *A factory, with several labourers and machines*

Every production is organised by combining land, labour, physical capital and human capital, which are known as **factors of production**. As we read through the story of Palampur, we will learn more about the first three factors of production. For convenience, we will refer to the physical capital as the capital in this chapter.

## Farming in Palampur

### 1. Land is fixed

Farming is the main production activity in Palampur. 75 per cent of the people who are working are dependent on farming for their livelihood. They could be farmers or farm labourers. The well-being of these people is closely related to production on the farms.

But remember that there is a basic constraint in raising farm production. Land area under cultivation is practically fixed. Since 1960 in Palampur, there has been no expansion in land area under

## ఉత్పత్తి నిర్వహణ

మనకు అవసరమైన వస్తువులు, సేవలను ఉత్పత్తి చేయడమే ఉత్పత్తి యొక్క ఉద్దేశం. వస్తువులు, సేవలను ఉత్పత్తి చేయడానికి నాలుగు అంశాలు అవసరమౌతాయి.

మొదటిగా **భూమి** మరియు నీరు, అడవులు, ఖనిజాలు వంటి సహజ వనరులు కావాలి.

రెండవది **శ్రామికులు** అంటే పని చేసే వాళ్ళు కావాలి. కొన్ని ఉత్పత్తి ప్రక్రియలకు అవసరమైన పనులు చేయటానికి బాగా చదువుకున్న కార్మికులు కావాలి. మిగిలిన పనులకు శారీరక శ్రమ చేసే కార్మికులు కావాలి. ప్రతి శ్రామికుడు ఉత్పత్తికి అవసరమైన శ్రమను అందిస్తాడు.

మూడవది **భౌతిక మూలధనం** అంటే ఉత్పత్తి యొక్క ప్రతి దశలోనూ అవసరమైన రకరకాల ఉత్పాదకాలు కావాలి. ఏ ఏ అంశాలు భౌతిక మూలధనం క్రిందకి వస్తాయి?

(ఎ) *పనిముట్లు, యంత్రాలు, భవనాలు:* రైతు ఉపయోగించే నాగలి లాంటి చాలా సాధారణమైన పనిముట్లు నుండి జనరేటర్లు, టర్బైన్లు, కంప్యూటర్‌లు మొదలైన అత్యాధునిక యంత్రాల దాకా ఇందులో ఉన్నాయి. పనిముట్లు, యంత్రాలు, భవనాలను అనేక సంవత్సరాల పాటు వస్తువుల ఉత్పత్తిలో ఉపయోగించవచ్చు. వీటినే **స్థిర మూలధనం** అంటారు.

(బి) *ముడి సరుకులు, చేతిలోని ద్రవ్యం:* ఉత్పత్తి ప్రక్రియలో నేత పనిలో ఉపయోగించే నూలు మరియు కుండల తయారీలో కుమ్మరి ఉపయోగించే మట్టి వంటి అనేక రకాల ముడి పదార్థాలు అవసరం. అదే విధంగా అవసరమైన ఇతర సరుకులను కొనడానికి, చెల్లింపులు చేయడానికి ఉత్పత్తి దశలో కొంచెం ద్రవ్యం అవసరం అవుతుంది. ముడిసరుకులు, చేతిలోని ద్రవ్యాన్ని **నిర్వాహక మూలధనం** అంటారు. యంత్రాలు, పరికరాలు, భవనాల లాగా కాకుండా వీటిని ఉత్పత్తిలో ఉపయోగిస్తారు.

ఇక్కడ నాలుగవ అంశం అవసరం కూడా ఉంది. మీ ఉపయోగానికి లేదా మార్కెట్లో విక్రయించడం కోసం ఒక వస్తువును తయారు చేసేందుకు భూమి, శ్రమ, భౌతిక మూలధనాన్ని ఒక చోటుకు చేర్చే జ్ఞానం మరియు వ్యాపార దక్షత అవసరం. దీనిని ఈ రోజుల్లో మానవ మూలధనం అంటారు. ఈ **మానవ మూలధనం** గురించి మరింత వివరంగా తరువాత పాఠంలో తెలుసుకుందాం.

- ఉత్పత్తిలో ఉపయోగించే భూమి, శ్రమ మరియు స్థిర మూలధనాన్ని క్రింది చిత్రంలో గుర్తించండి.



**చిత్రం 1.2** *అనేక మంది కార్మికులు, యంత్రాలతో కూడిన కర్మాగారం*

భూమి, శ్రమ, భౌతిక మూలధనం, మానవ మూలధనాన్ని కలుపుకొని ఉత్పత్తిని నిర్వహిస్తారు. వీటిని **ఉత్పత్తి కారకాలు** అంటారు. పాలంపూర్ గ్రామ కథను మనం చదవడం ద్వారా మొదటి మూడు ఉత్పత్తి కారకాల గురించి మరింత తెలుసుకుందాం. మన సౌలభ్యం కోసం, ఈ అధ్యాయంలో భౌతిక మూలధనాన్ని మూలధనం (పెట్టుబడి)గా సూచించడం జరిగింది.

## పాలంపూర్ లో వ్యవసాయం

### 1. భూమి స్థిరమైనది:

పాలంపూర్‌లో వ్యవసాయం ప్రధానమైన ఉత్పత్తి కార్యకలాపం. 75% ప్రజలు వారి జీవనోపాధి కొరకు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. వారు రైతులు లేదా రైతు కూలీలు కావచ్చు. వీరి సంక్షేమం పొలాల్లో చేసే ఉత్పత్తితో దగ్గరి సంబంధం కలిగి ఉంది.

కానీ వ్యవసాయ ఉత్పత్తిని పెంచడంలో ప్రాథమిక అవరోధం ఒకటి ఉందని గుర్తించుకోండి. సాగు కింద ఉండే భూమి వాస్తవంగా స్థిరంగా ఉంటుంది. 1960 నుంచి పాలంపూర్‌లో సాగు కింద ఉండే భూమి విస్తరించలేదు.

cultivation. By then, some of the wastelands in the village had been converted to cultivable land. There exists no further scope to increase farm production by bringing new land under cultivation.

The standard unit of measuring land is hectare, though in the villages you may find land area being discussed in local units such as *bigha, guintha* etc. One hectare equals the area of a square with one side measuring 100 metres. Can you compare the area of a 1 hectare field with the area of your school ground?

## 2. Is there a way one can grow more from the same land?

In the kind of crops grown and facilities available, Palampur would resemble a village of the western part of the state of Uttar Pradesh. All land is cultivated in Palampur. No land is left idle. During the rainy season (kharif) farmers grow jowar and bajra. These plants are used as cattle feed. It is followed by cultivation of potato between October and December. In the winter season (rabi), fields are sown with wheat. From the wheat produced, farmers keep enough wheat for the family's consumption and sell the surplus wheat at the market at Raiganj. A part of the land area is also devoted to sugarcane which is harvested once every year. Sugarcane, in its raw form, or as jaggery, is sold to traders in Shahpur.

The main reason why farmers are able to grow three different crops in a year in Palampur is due to the well-developed system of irrigation. Electricity came early to Palampur. Its major impact was to transform the system of irrigation. Persian wheels were, till then, used by farmers to draw water from the wells and irrigate small fields. People saw that the electric-run tubewells could irrigate much larger areas of land more effectively. The first few tubewells were installed by the government. Soon, however, farmers started setting up private tubewells. As a result, by mid-1970s the entire cultivated area of 200 hectares (ha.) was irrigated.

Not all villages in India have such high levels of irrigation. Apart from the riverine plains, coastal regions in our country are well-irrigated. In contrast, plateau regions such as the Deccan plateau have low levels of irrigation. Of the total cultivated area in the country a little less than 40 per cent is irrigated even today. In the remaining areas, farming is largely dependent on rainfall.

To grow more than one crop on a piece of land during the year is known as multiple cropping. It is the most common way of increasing production on a given piece of land. All farmers in Palampur grow atleast two main crops; many are growing potato as the third crop in the past fifteen to twenty years.




**Picture 1.3** *Different crops*

### Let's Discuss

- The following Table1.1 shows the land under cultivation in India in units of million hectares. Plot this on the graph provided. What does the graph show? Discuss in class.

అప్పటికే గ్రామంలోని కొన్ని బంజరు భూములను సాగుభూములుగా మార్చారు. కాబట్టి కొత్త భూమిని సాగు కిందకి తీసుకురావడం ద్వారా వ్యవసాయ ఉత్పత్తిని పెంచడానికి ఇక అవకాశం లేదు.

భూమిని కొలవడానికి హెక్టారును (రెండున్నర ఎకరాలు) ప్రామాణిక కొలమానంగా ఉపయోగిస్తారు. అయితే గ్రామాల్లో *బిఘా, కుంట* వంటి మొదలైన స్థానిక కొలమానాలు ఉపయోగించడాన్ని మీరు చూడవచ్చు. ఒక వైపు 100 మీటర్లు కొలత గల ఒక చతురస్ర వైశాల్యమునకు ఒక హెక్టారు సమానం అవుతుంది. ఒక హెక్టారు పొలాన్ని మీ పాఠశాల మైదానంతో పోల్చగలవా?

## 2. అదే భూమి నుండి ఎవరైనా ఎక్కువ పండించడానికి ఒక మార్గం ఉందా?

పండించే పంటలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలను బట్టి చూస్తే పాలంపూర్ పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని ఒక గ్రామాన్ని పోలి ఉంటుంది. పాలంపూర్‌లో ఉన్న భూమి మొత్తాన్ని సాగు చేస్తున్నారు. కొంచెం భూమి కూడా ఖాళీగా లేదు. వర్షాకాలంలో (ఖరీఫ్) రైతులు జొన్న, సజ్జలు సాగు చేస్తారు. వీటిని పశువుల మేతగా వాడుతున్నారు. అక్టోబర్–డిసెంబర్ నెలల మధ్య బంగాళదుంపలను సాగు చేస్తారు. చలికాలం (రబీ)లో గోధుమను విత్తుతారు. ఉత్పత్తి చేసిన గోధుమ నుండి తమ కుటుంబాలకు కావలసినది ఉంచుకొని మిగిలినది రాయ్ గంజ్‌లోని మార్కెట్‌లో అమ్ముతారు. భూవిస్తీర్ణంలో కొంత భాగాన్ని చెరుకుకు కూడా కేటాయించారు. దీనిని సంవత్సరానికి ఒకసారి కోత కోస్తారు. చెరుకును దాని ముడి రూపంలో కానీ లేదా బెల్లంరూపంలో కానీ సమీప పట్టణమైన షాపూర్‌లోని వ్యాపారులకు అమ్ముతారు.

పాలంపూర్‌లో బాగా అభివృద్ధి చెందిన నీటిపారుదల వ్యవస్థ ఉన్నందువలన రైతులు సంవత్సరంలో మూడు రకాల పంటలు సాగు చేస్తున్నారు. పాలంపూర్‌కి ఎంతో ముందుగానే విద్యుత్ వచ్చింది. దీని ప్రధాన ప్రభావం సాగునీరు వ్యవస్థ రూపును మార్చింది. అప్పటివరకు రైతులు బావుల నుంచి నీళ్ళు పైకి తోడడానికి పర్షియన్ వీల్‌ను వాడి, తక్కువ భూమికి నీటిని అందించేవారు. విద్యుత్‌తో నడిచే బోరుబావుల ద్వారా చాలా ప్రభావవంతంగా ఎక్కువ విస్తీర్ణానికి సాగునీటిని అందించవచ్చని రైతులు గుర్తించారు. మొదట్లో కొన్ని బోరుబావులను ప్రభుత్వమే ఏర్పాటు చేసింది. తర్వాత రైతులే ప్రైవేటు బోరుబావులు ఏర్పాటు చేసుకోసాగారు. ఫలితంగా 1970 దశాబ్ది మధ్యకాలం నాటికే గ్రామంలోని మొత్తం 200 హెక్టార్ల భూమికి సాగు నీరు అందింది.

భారతదేశంలోని అన్ని గ్రామాలకు ఇలాంటి ఉన్నతస్థాయి సాగునీటి సదుపాయం లేదు. నదీ మైదానాలతో పాటు, మన దేశంలోని కోస్తా ప్రాంతాలలో మాత్రమే సాగునీటి సదుపాయాలు బాగున్నాయి. దీనికి విరుద్ధంగా దక్కన్ పీఠభూమి వంటి ప్రాంతాలలో సాగునీటి సదుపాయాలు తక్కువ. ఇప్పటికీ కూడా దేశంలోని మొత్తం సాగు భూమిలో 40 శాతం కంటే తక్కువ భూమికి మాత్రమే సాగునీటి సదుపాయం ఉంది. మిగిలిన ప్రాంతాలలో వ్యవసాయం ప్రధానంగా వర్షాధారంగా ఉంది.

ఒక భూభాగంలో సంవత్సరంలో ఒకటి కంటే ఎక్కువ పంటలను సాగు చేయడాన్ని బహుళ పంటల సాగు అంటారు. ఉన్న భూమి నుండి ఉత్పత్తిని పెంచడానికి ఇది చాలా సాధారణ మార్గం. పాలంపూర్‌లోని రైతులందరూ కనీసం రెండు ప్రధాన పంటలు సాగు చేస్తారు. చాలామంది గత 15 నుంచి 20 సంవత్సరాలుగా బంగాళదుంపను మూడవ పంటగా సాగు చేస్తున్నారు.




**చిత్రం 1.3** *వివిధ రకాల పంటలు*

### మనం చర్చిద్దాం

- కింద ఉన్న పట్టిక 1.1 భారతదేశంలో సాగు కింద ఉన్న భూమిని మిలియన్ హెక్టార్లలో చూపిస్తుంది. ఇచ్చిన గ్రాఫ్‌లో వీటిని పొందుపరచండి. గ్రాఫ్ ఏం తెలియజేస్తుంది? తరగతి గదిలో చర్చించండి.

**Table 1.1:** Cultivated area over the years

| Year | Cultivated Area (in Million ctares) |
|---|---|
| 1950–51 | 132 |
| 1990–91 | 186 |
| 2000–01 | 186 |
| 2010–11 (P) | 198 |
| 2011–12 (P) | 196 |
| 2012–13 (P) | 194 |
| 2013–14 (P) | 201 |
| 2014–15 (P) | 198 |
| 2015–16 (P) | 197 |
| 2016–17 (P) | 200 |

(P) - Provisional Data

***Source:*** Pocket Book of Agriculture Statistics 2020, Directorate of Economics and Statistics, Department of Agriculture, Cooperation and Farmers Welfare.

Cultivated area (in million hectares)




- Is it important to increase the area under irrigation? Why?
- You have read about the crops grown in Palampur. Fill the following table based on information on the crops grown in your region.

You have seen that one way of increasing production from the same land is by multiple cropping. The other way is to use modern farming methods for higher yield. Yield is measured as crop produced on a given piece of land during a single season. Till the mid-1960s, the seeds used in cultivation were traditional ones with relatively low yields. Traditional seeds needed less irrigation. Farmers used cow-dung and other natural manure as fertilizers. All these were readily available with the farmers who did not have to buy them.

The Green Revolution in the late 1960s introduced the Indian farmer to cultivation of wheat and rice using high yielding varieties (HYVs) of seeds. Compared to the traditional seeds, the HYV seeds promised to produce much greater amounts of grain on a single plant. As a result, the same piece of land would now produce far larger quantities of foodgrains than was possible earlier. HYV seeds, however, needed plenty of water and also chemical fertilizers and pesticides to produce best results.




**Picture 1.4** *Modern Farming Methods: HYV seeds, chemical fertilizer etc.*

| Name of crop | Month sown | Month Harvested | Source of irrigation (Rain, tanks, tubewells, canals, etc.) |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |

**పట్టిక 1.1** వివిధ సంవత్సరాలలోని సాగు భూమి

| సంవత్సరం | సాగు భూమి (మి॥హె॥లో) |
|---|---|
| 1950–51 | 132 |
| 1990–91 | 186 |
| 2000–01 | 186 |
| 2010–11 (P) | 198 |
| 2011–12 (P) | 196 |
| 2012–13 (P) | 194 |
| 2013–14 (P) | 201 |
| 2014–15 (P) | 198 |
| 2015–16 (P) | 197 |
| 2016–17 (P) | 200 |

**(P)** - తాత్కాలిక సమాచారం

***Source:*** Pocket Book of Agriculture Statistics 2020, Directorate of Economics and Statistics, Department of Agriculture, Cooperation and Farmers Welfare.

సాగు భూమి (మిలియన్ హెక్టార్లలో)




- నీటిపారుదల సౌకర్యం క్రింద ఉన్న సాగుభూమి విస్తీర్ణం పెంచడం అవసరమా? ఎందుకు?
- పాలంపూర్‌లో పండే పంటల గురించి మీరు చదివారు. మీ ప్రాంతంలో పండించే పంటల సమాచారం ఆధారంగా కింది పట్టికను పూరించండి.

ఒకే భూభాగంలో అధిక ఉత్పత్తిని సాధించడానికి బహుళ పంటల సాగు ఒక మార్గం అని మీరు చూశారు. అధిక దిగుబడి కోసం ఆధునిక వ్యవసాయ పద్ధతులు ఉపయోగించడం ఇంకొక పద్ధతి.

ఒక పంట కాలంలో ఇచ్చిన భూభాగంలో ఉత్పత్తి చేసిన పంటను దిగుబడిగా లెక్కిస్తారు. 1960ల మధ్య కాలం వరకు సాపేక్షంగా తక్కువ దిగుబడి నిచ్చే సంప్రదాయ విత్తనాలను వాడేవారు. సంప్రదాయ విత్తనాలకు తక్కువ సాగునీరు అవసరమవుతుంది. రైతులు ఆవు పేడ, ఇతర సహజ ఎరువులను ఎరువులుగా వాడేవారు. ఇవన్నీ రైతుల దగ్గరే సిద్ధంగా అందుబాటులో ఉండేవి. వీటిని కొనేవారు కాదు.

1960లలో వచ్చిన హరిత విప్లవం అధిక దిగుబడి నిచ్చే(HYV) విత్తనాలను ఉపయోగించి వరి, గోధుమ పంటలను పండించడాన్ని భారతీయ రైతులకు పరిచయం చేసింది. సంప్రదాయ విత్తనాలతో పోల్చి చూస్తే HYV విత్తనాలు ఒక మొక్క నుండి అధిక ధాన్యాన్ని ఉత్పత్తి చేయడానికి హామీ ఇచ్చేవి. దీని వలన అదే భూభాగం గతంలో అందించగలిగిన దాని కంటే చాలా అధిక పరిమాణంలో ఆహార ధాన్యాలను ప్రస్తుతం అందించగలుగుతుంది. అయితే ఉత్తమ ఫలితాలు పొందడానికి HYV విత్తనాలకు అధికంగా సాగునీరు మరియు రసాయన ఎరువులు, క్రిమిసంహారకాలు కూడా అవసరమయ్యాయి.




*చిత్రం 1.4 ఆధునిక వ్యవసాయ పద్ధతులు-అధిక దిగుబడి విత్తనాలు, రసాయన ఎరువులు మొదలగునవి.*

| పంట పేరు | నాటే నెల | పంట కోత కోసే నెల | సాగునీటి వనరు (వర్షం, చెరువులు, బోరుబావులు, కాలువలు మొదలగునవి) |
|---|---|---|---|
| | | | |
| | | | |
| | | | |

Higher yields were possible only from a combination of HYV seeds, irrigation, chemical fertilisers, pesticides, etc.

Farmers of Punjab, Haryana and Western Uttar Pradesh were the first to try out the modern farming method in India. The farmers in these regions set up tubewells for irrigation, and made use of HYV seeds, chemical fertilisers and pesticides in farming. Some of them bought farm machinery, like tractors and threshers, which made ploughing and harvesting faster. They were rewarded with high yields of wheat.

In Palampur, the yield of wheat grown from the traditional varieties was 1300 kg per hectare. With HYV seeds, the yield went up to 3200 kg per hectare. There was a large increase in the production of wheat. Farmers now had greater amounts of surplus wheat to sell in the markets.

**Let's Discuss**

- What is the difference between multiple cropping and modern farming method?
- The following table shows the production of wheat and pulses in India after the Green Revolution in units of million tonnes. Plot this on a graph. Was the Green Revolution equally successful for both the crops? Discuss.
- What is the working capital required by the farmer using modern farming methods?

**Table 1.2:** Production of pulses and wheat (in Million Tonnes)

| | Production of Pulses | Production of Wheat |
|---|---|---|
| 1965 - 66 | 10 | 10 |
| 1970 - 71 | 12 | 24 |
| 1980 - 81 | 11 | 36 |
| 1990 - 91 | 14 | 55 |
| 2000 - 01 | 11 | 70 |
| 2010 - 11 | 18 | 87 |
| 2012 - 13 | 18 | 94 |
| 2013 - 14 | 19 | 96 |
| 2014 - 15 | 17 | 87 |
| 2015 - 16 | 17 | 94 |
| 2016 - 17 | 23 | 99 |
| 2017 - 18 | 25 | 100 |
| 2018 - 19 | 23 | 104 |
| 2019 - 20 | 23 | 108 |

***Source:*** Pocket book of agricultural Statistics 2020, Directorate of Economics and Statistics, Department of Agriculture, Cooperation and Farmers Welfare.

- Modern farming methods require the farmer to start with more cash than before. Why?

**Suggested Activity**

- During your field visit talk to some farmers of your region. Find out:

1. What kind of farming methods — modern or traditional or mixed — do the farmers use? Write a note.
2. What are the sources of irrigation?
3. How much of the cultivated land is irrigated? (very little/nearly half/ majority/all)
4. From where do farmers obtain the inputs that they require?

## 3. Will the land sustain?

Land being a natural resource, it is necessary to be careful in its use. Scientific reports indicate that the modern farming methods have overused the natural resource base.

In many areas, Green Revolution is associated with the loss of soil fertility due to increased use of chemical fertilisers. Also, continuous use of groundwater for tubewell irrigation has led to the depletion of the water-table. Environmental resources, like soil fertility and groundwater, are built up over years. Once destroyed it is very difficult to restore them. We must take care of the environment to ensure future development of agriculture.

**Suggested Activity**

- After reading the following reports from newspapers/magazines, write a letter to the Agriculture Minister in your own words telling him how the use of chemical fertilisers can be harmful.

> ...Chemical fertilisers provide minerals which dissolve in water and are immediately available to plants. But these may not be retained in the

HYV విత్తనాలు, నీటిపారుదల సౌకర్యం, రసాయన ఎరువులు, పురుగుమందులు మొదలగు వాటి కలయికతో మాత్రమే అధిక దిగుబడి సాధ్యమైంది.

పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని రైతులు ఈ ఆధునిక వ్యవసాయ పద్ధతిని భారతదేశంలో మొదటిగా ప్రయత్నించారు. ఈ ప్రాంతంలోని రైతులు నీటిపారుదల కోసం గొట్టపు బావులు ఏర్పాటు చేసుకున్నారు. వ్యవసాయంలో HYV విత్తనాలు, రసాయన ఎరువులు మరియు పురుగు మందులు ఉపయోగించారు. వారిలో కొందరు దున్నడం, పంట కోతకోయడాన్ని వేగవంతం చేసే యంత్రాలైన ట్రాక్టర్లు, నూర్పిడి యంత్రాలను కొనుగోలు చేశారు. దీని వలన గోధుమలో అధిక దిగుబడిని వీరు పొందారు.

పాలంపూర్‌లో సంప్రదాయ విత్తనాల ద్వారా హెక్టారుకి 1300 కిలోల గోధుమ దిగుబడి వచ్చేది. అదే అధిక దిగుబడి (HYV) విత్తనాల వాడకంతో హెక్టార్‌కి 3200 కిలోలకి దిగుబడి పెరిగింది. గోధుమ ఉత్పత్తిలో అధిక పెరుగుదల నమోదైంది. దీని వలన రైతుల వద్ద ఇప్పుడు మార్కెట్లో విక్రయించడానికి పెద్ద మొత్తంలో మిగులు గోధుమలు ఉన్నాయి.

### మనం చర్చిద్దాం

- బహుళ పంటల సాగుకు, ఆధునిక వ్యవసాయ పద్ధతికి మధ్య గల తేడా ఏమిటి?
- భారతదేశంలో హరిత విప్లవం తర్వాత గోధుమలు మరియు పప్పు ధాన్యాల ఉత్పత్తిని కింది పట్టిక మిలియన్ టన్నులలో చూపిస్తుంది. దీన్ని గ్రాఫ్‌లో చూపించండి. ఈ రెండు పంటలలోను హరిత విప్లవం సమానంగా విజయవంతం అయిందా? చర్చించండి.
- ఆధునిక వ్యవసాయ పద్ధతులు ఉపయోగిస్తున్న రైతులకు అవసరమైన నిర్వహణ పెట్టుబడి ఏమిటి?

**పట్టిక 1.2 :** పప్పు ధాన్యాలు మరియు గోధుమల ఉత్పత్తి (మిలియన్ టన్నులలో)

| | పప్పు ధాన్యాలు ఉత్పత్తి | గోధుమ ఉత్పత్తి |
|---|---|---|
| 1965 - 66 | 10 | 10 |
| 1970 - 71 | 12 | 24 |
| 1980 - 81 | 11 | 36 |
| 1990 - 91 | 14 | 55 |
| 2000 - 01 | 11 | 70 |
| 2010 - 11 | 18 | 87 |
| 2012 - 13 | 18 | 94 |
| 2013 - 14 | 19 | 96 |
| 2014 - 15 | 17 | 87 |
| 2015 - 16 | 17 | 94 |
| 2016 - 17 | 23 | 99 |
| 2017 - 18 | 25 | 100 |
| 2018 - 19 | 23 | 104 |
| 2019 - 20 | 23 | 108 |

***Source:*** Pocket book of agricultural Statistics 2020, Directorate of Economics and Statistics, Department of Agriculture, Cooperation and Farmers Welfare.

- ఆధునిక వ్యవసాయ పద్ధతుల కోసం రైతుకి మునుపటి కంటే అధిక డబ్బు అవసరం. ఎందుకు?

### సూచించిన కృత్యం

- మీ క్షేత్ర సందర్శన సమయంలో మీ ప్రాంతంలోని కొంతమంది రైతులతో మాట్లాడండి. కింది వాటిని గుర్తించండి.

1. రైతులు ఎలాంటి వ్యవసాయ పద్ధతులను వాడుతున్నారు— ఆధునిక లేదా సంప్రదాయ లేదా మిశ్రమ పద్ధతులను ఉపయోగిస్తున్నారా? ఒక వ్యాఖ్య రాయండి.
2. నీటిపారుదల వనరులు ఏమిటి?
3. ఎంత సాగు భూమికి సాగునీరు అందుతుంది? (చాలా తక్కువ/సగానికి దగ్గరగా/అధికం/మొత్తానికి)
4. రైతులు తమకి అవసరమైన ఉత్పాదకాలను ఎక్కడ నుండి పొందుతున్నారు?

## 3. భూమి సుస్థిరంగా ఉంటుందా?

భూమి ఒక సహజ వనరు. దీనిని ఉపయోగించడంలో చాలా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉంది. ఆధునిక వ్యవసాయ పద్ధతుల్లో సహజ వనరుల మూలాన్ని అవసరానికిమించి ఉపయోగించుకున్నాయని శాస్త్రీయ నివేదికలు సూచిస్తున్నాయి.

చాలా ప్రాంతాలలో రసాయన ఎరువులు ఎక్కువగా వాడడం వల్ల నేల సారం కోల్పోవడం అనేది జరిగింది. ఇది హరిత విప్లవంతో ముడిపడి ఉంది. అదే విధంగా బోరుబావుల ద్వారా నిరంతరంగా భూగర్భ జలాన్ని ఉపయోగించడం వలన భూగర్భ నీటి మట్టం తగ్గిపోవడానికి దారి తీసింది. నేల సారం, భూగర్భ జలం వంటి పర్యావరణ వనరులు ఏర్పడటానికి ఎన్నో సంవత్సరాలు పడుతుంది. ఒకసారి నాశనంచేస్తే వాటిని తిరిగి పునరుద్ధరించడం చాలా కష్టం. భవిష్యత్తులో వ్యవసాయం అభివృద్ధి చెందాలంటే మనం పర్యావరణాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి.

### సూచించిన కృత్యం

- వార్తాపత్రికలు, మేగజైన్ల ద్వారా కింది నివేదికలను చదివిన తర్వాత రసాయన ఎరువుల వాడకం ఎంత హానికరంగా ఉంటుందో మీ సొంత మాటలలో వ్యవసాయ శాఖా మంత్రికి ఒక లేఖ రాయండి.

...రసాయన ఎరువులు ఖనిజాలను అందిస్తాయి. ఇవి నీటిలో కరిగిన వెంటనే మొక్కలకు అందిస్తాయి. కానీ ఇవి నేలలో ఎక్కువ కాలం అందుబాటులో ఉండవు.





**Picture 1.5** *Palampur village: Distribution of cultivated land*

soil for long. They may escape from the soil and pollute groundwater, rivers and lakes. Chemical fertilizers can also kill bacteria and other micro-organisms in the soil. This means some time after their use, the soil will be less fertile than ever before....*(Source:* Down to Earth, New Delhi)

.....The consumption of chemical fertilizers in Punjab is highest in the country. The continuous use of chemical fertilizers has led to degradation of soil health. Punjab farmers are now forced to use more and more chemical fertilizers and other inputs to achieve the same production level. This means cost of cultivation is rising very fast.....*(Source:* The Tribune, Chandigarh)

### 4. How is land distributed between the farmers of Palampur?

You must have realised how important land is for farming. Unfortunately, not all the people engaged in agriculture have sufficient land for cultivation. In Palampur, about one third of the 450 families are landless, i.e. 150 families, most of them dalits, have no land for cultivation.

Of the remaining families who own land, 240 families cultivate small plots of land less than 2 hectares in size. Cultivation of such plots doesn't bring adequate income to the farmer family.

In 1960, Gobind was a farmer with 2.25 hectares of largely unirrigated land. With the help of his three sons Gobind cultivated the land. Though they didn't live very comfortably, the family managed to feed itself with a little bit of extra income from one buffalo that the family possessed. Some years after Gobind's death, this land was divided among his three sons. Each one now has a plot of land that is only 0.75 hectare in size. Even with improved irrigation and modern farming method, Gobind's sons are not able to make a living from their land. They have to look for additional work during part of the year.

You can see the large number of small plots scattered around the village in the picture. These are cultivated by the small farmers. On the other hand, more than half the area of the village is covered by plots that are quite large in size. In Palampur, there are 60 families of medium and large farmers who cultivate more than 2 hectares of land. A few of the large farmers have land extending over 10 hectares or more.



చిత్రం 1.5: *పాలంపూర్ గ్రామం: వ్యవసాయ భూమి పంపిణీ.*

ఇవి మట్టి నుండి తప్పించుకొని భూగర్భ జలాలను, నదులను, చెరువులను కలుషితం చేయవచ్చు. రసాయన ఎరువులు నేలలోని బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మజీవులను చంపగలవు. అంటే వీటి వాడటం మొదలుపెట్టిన కొంతకాలానికి నేల ముందు కంటే తక్కువ సారాన్ని కలిగి ఉంటుంది. (మూలం: Down to Earth, New Delhi)

.....దేశంలో రసాయన ఎరువుల వినియోగం పంజాబ్‌లో అత్యధికంగా ఉంది. రసాయన ఎరువులను నిరంతరం వాడటం వలన నేల తన యొక్క సారాన్ని కోల్పోవడానికి దారి తీసింది. అదే ఉత్పత్తి స్థాయిని పొందడానికి ఇప్పుడు పంజాబ్‌లో రైతులు మరింత ఎక్కువగా రసాయనిక ఎరువులు, ఇతర ఉత్పాదకాలు వాడడం తప్పనిసరి అవుతుంది. దీని వలన సాగు ఖర్చు కూడా చాలా వేగంగా పెరుగుతున్నది. (మూలం: The Tribune, Chandigarh)

## 4. పాలంపూర్‌లోని రైతుల మధ్య భూమి ఏ విధంగా పంపిణీ జరిగింది?

వ్యవసాయానికి భూమి ఎంత ముఖ్యమైనదో మీరు గ్రహించి ఉంటారు. దురదృష్టవశాత్తు వ్యవసాయంలో నిమగ్నమైన ప్రజలందరికి సాగు చేయడానికి సరిపడా భూమి లేదు. పాలంపూర్‌లో గల మొత్తం 450 కుటుంబాలలో మూడో వంతు అంటే 150 కుటుంబాలకు భూమి లేదు. వారిలో ఎక్కువ మంది దళితులు ఉన్నారు. వారికి సాగు చేసుకోవడానికి భూమి లేదు.

మిగిలిన భూమి కలిగిన కుటుంబాలలో 240 కుటుంబాలు 2 హెక్టార్ల కంటే తక్కువ విస్తీర్ణం కలిగిన చిన్న వ్యవసాయ కమతాలను సాగు చేస్తున్నారు. అంత చిన్న వ్యవసాయ కమతాలు రైతు కుటుంబానికి తగినంత ఆదాయాన్ని ఇవ్వవు.

1960లో గోవింద్ అనే రైతుకు సాగునీటి వసతి అంతగా లేని 2.25 హెక్టార్ల భూమి ఉండేది. తన ముగ్గురు కొడుకుల సాయంతో గోవిందు ఆ భూమిని సాగు చేసేవాడు. వారు సౌకర్యవంతంగా జీవించనప్పటికీ కుటుంబానికి ఉన్న ఒక గేదె ద్వారా వచ్చే కొంచెం అదనపు ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకొనేవారు. గోవిందు చనిపోయిన కొన్ని సంవత్సరాల తరువాత ముగ్గురు కొడుకులు భూమిని పంచుకున్నారు. ఇప్పుడు ప్రతి ఒక్కరికి 0.75 హెక్టార్ల విస్తీర్ణం గల భూమి మాత్రమే ఉంది. మెరుగైన సాగునీటి వసతి, ఆధునిక వ్యవసాయ పద్ధతులతో కూడా గోవిందు కొడుకులు వారి భూమి నుంచి జీవనానికి తగినంత ఆదాయం పొందలేక పోతున్నారు. సంవత్సరంలో కొన్ని నెలల పాటు వాళ్లు అదనపు పని కోసం వెతకాల్సి వస్తోంది.

పై చిత్రంలో ఊరి చుట్టూ విస్తరించి ఉన్న అనేక చిన్న భూకమతాలను మీరు చూడవచ్చు. వీటిని చిన్న రైతులు సాగు చేస్తారు. ఇంకోవైపున గ్రామ విస్తీర్ణంలో సగానికిపైగా ఆక్రమించి ఉన్న పెద్ద కమతాలను చూడవచ్చు. పాలంపూర్‌లో 2 హెక్టార్లకు మించి భూమి ఉన్న పెద్ద, మధ్య తరగతి కుటుంబాలు 60 దాకా ఉన్నాయి. పెద్ద రైతులలో కొంతమందికి 10 హెక్టార్లు లేదా అంతకంటే ఎక్కువగా సాగు భూమి ఉంది.



Picture 1.6 *Work on the fields: Wheat crop—ploughing by bullocks, sowing, spraying of insecticides, cultivation by traditional method, cultivation by modern method, and cutting of crops.*

### Let's Discuss

- In the Picture 1.5, can you shade the land cultivated by the small farmers?
- Why do so many families of farmers cultivate such small plots of land?
- The distribution of farmers in India and the amount of land they cultivate is given in the following Graph 1.1. Discuss in the classroom.

**Graph 1.1:** *Distribution of Cultivated Area and Farmers*




***Source:*** Pocket Book of Agriculture Statistics 2020 and State of Indian Agriculture 2020, Department of Agriculture, Cooperation and Farmers Welfare.

### Let's Discuss

- Would you agree that the distribution of cultivated land is unequal in Palampur? Do you find a similar situation for India? Explain.

## 5. Who will provide the labour?

After land, labour is the next necessary factor for production. Farming requires a great deal of hard work. Small farmers along with their families cultivate their own fields. Thus, they provide the labour required for farming themselves. Medium and large farmers hire farm labourers to work on their fields.

### Let's Discuss

- Identify the work being done on the field in the Pictures 1.6 and arrange them in a proper sequence.

Farm labourers come either from landless families or families cultivating small plots of land. Unlike farmers, farm labourers do not have a right over the



**చిత్రం 1.6** పొలాల్లో పని : గోధుమ పంట – ఎద్దులతో దున్నడం, విత్తనాలు చల్లడం, పురుగు మందు పిచికారి చేయడం, సంప్రదాయ పద్ధతిలో వ్యవసాయం చేయడం, ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేయడం మరియు పంట కోయడం.

### మనం చర్చిద్దాం

- పటం 1.5 లో చిన్న రైతులు సాగు చేసే భూమిని గుర్తించి రంగులు నింపగలరా?
- అనేకమంది రైతు కుటుంబాలు ఇంత చిన్న కమతాలను ఎందుకు సాగు చేస్తున్నాయి?
- భారతదేశంలో రైతులు, వారు సాగు చేసే భూముల పంపిణీ వివరాలు కింద ఇచ్చిన 1.1 పైచార్ట్ లో ఉన్నాయి. వీటిని తరగతి గదిలో చర్చించండి.

**పైచార్ట్ 1.1:** వ్యవసాయ భూమి పంపిణీ మరియు రైతులు




*Source:* Pocket Book of Agriculture Statistics 2020 and State of Indian Agriculture 2020, Department of Agriculture, Cooperation and Farmers Welfare.

### మనం చర్చిద్దాం

- పాలంపూర్‌లో సాగుభూమి పంపిణీ అసమానంగా ఉందని మీరు అంగీకరిస్తారా? భారతదేశంలో ఇలాంటి పరిస్థితి ఉందని మీరు గుర్తించారా? చర్చించండి.

## 5. శ్రమను ఎవరు అందిస్తారు?

భూమి తరువాత ఉత్పత్తికి అవసరమైన కారకం ఏదంటే – శ్రమ. వ్యవసాయానికి ఎక్కువ శారీరక శ్రమ అవసరం అవుతుంది. చిన్న రైతులు తమ కుటుంబాలతో కలిసి వారి సొంత పొలాలను సాగు చేస్తారు. ఈ విధంగా వ్యవసాయానికి అవసరమైన శ్రమను వారే అందించుకుంటారు. మధ్యతరగతి, పెద్ద రైతులు తమ పొలాల్లో పనిచేయడానికి వ్యవసాయ కూలీలను నియమించుకుంటారు.

### మనం చర్చిద్దాం

- చిత్రం 1.6 లో పొలంలో జరుగుతున్న వివిధ పనులను గుర్తించండి. వాటిని సరైన క్రమంలో అమర్చండి.

వ్యవసాయ కూలీలు భూమిలేని కుటుంబాల నుంచి గానీ లేదా చిన్న కమతాలు కలిగిన కుటుంబాల నుంచి గానీ వస్తారు. రైతుల (తమ సొంత పొలాల్లో పనిచేసే) మాదిరి కాకుండా వ్యవసాయ కూలీలకు భూమిలో పండించే పంటలపై ఎటువంటి హక్కు ఉండదు.






**Picture 1.7** *The conversation between Dala and Ramkali*

crops grown on the land. Instead they are paid wages by the farmer for whom they work. Wages can be in cash or in kind e.g. crop. Sometimes labourers get meals also. Wages vary widely from region to region, from crop to crop, from one farm activity to another (like sowing and harvesting). There is also a wide variation in the duration of employment. A farm labourer might be employed on a daily basis, or for one particular farm activity like harvesting, or for the whole year.

Dala is a landless farm labourer who works on daily wages in Palampur. This means he must regularly look for work. The minimum wages for a farm labourer set by the government is Rs 300 per day (March 2019), but Dala gets only Rs 160. There is




**చిత్రం 1.6** *దళ మరియు రామ్‌కాళి మధ్య సంభాషణ*

దాని బదులుగా ఎవరి కోసం వారు పని చేసారో, ఆ రైతు వారికి వేతనాలు చెల్లిస్తాడు. వేతనాలు నగదు రూపంలో కానీ లేదా వస్తు రూపంలో కానీ ఉండవచ్చు. కొన్నిసార్లు కూలీలకు భోజనం కూడా అందుతుంది. ప్రాంతాన్ని బట్టి, పంటను బట్టి, వ్యవసాయ పనిని బట్టి (ఉదాహరణ విత్తడం, కోత కోయడం) కూలి రేట్లలో చాలా తేడాలు ఉంటాయి. పని దొరికే రోజులలో కూడా చాలా తేడా ఉంటుంది. వ్యవసాయ కూలీని రోజు వారీగా లేదా కోత కోయడంలాంటి ఒక ప్రత్యేక వ్యవసాయ పనికి లేదా సంవత్సరానికి పెట్టుకోవచ్చు.

దళ అనే వ్యక్తి పాలంపూర్‌లో రోజువారి కూలీ పనిచేసే భూమిలేని ఒక వ్యవసాయ కూలీ. అంటే అతడు ప్రతిరోజు పని కోసం వెతుక్కోవాలి. ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు నిర్ణయించిన కనీస వేతనం 300 రూపాయలు (2019 మార్చి). కానీ దళ కేవలం 160 రూపాయలు మాత్రమే పొందుతున్నాడు. పాలంపూర్‌లో పని కోసం వ్యవసాయ

heavy competition for work among the farm labourers in Palampur, so people agree to work for lower wages. Dala complains about his situation to Ramkali, who is another farm labourer.

Both Dala and Ramkali are among the poorest people in the village.

### Let's Discuss

- Why are farm labourers like Dala and Ramkali poor?
- Gosaipur and Majauli are two villages in North Bihar. Out of a total of 850 households in the two villages, there are more than 250 men who are employed in rural Punjab and Haryana or in Delhi, Mumbai, Surat, Hyderabad or Nagpur. Such migration is common in most villages across India. Why do people migrate? Can you describe (based on your imagination) the work that the migrants of Gosaipur and Majauli might do at the place of destination?

## 6. The capital needed in farming

You have already seen that the modern farming methods require a great deal of capital, so that the farmer now needs more money than before.

1. Most small farmers have to borrow money to arrange for the capital. They borrow from large farmers or the village moneylenders or the traders who supply various inputs for cultivation. The rate of interest on such loans is very high. They are put to great distress to repay the loan.

> Savita is a small farmer. She plans to cultivate wheat on her 1 hectare of land. Besides seeds, fertilizers and pesticides, she needs cash to buy water and repair her farm instruments. She estimates that the working capital itself would cost a minimum of Rs 3,000. She doesn't have the money, so she decides to borrow from Tejpal Singh, a large farmer. Tejpal Singh agrees to give Savita the loan at an interest rate of 24 per cent for four months, which is a very high interest rate. Savita also has to promise to work on his field as a farm labourer during the harvest season at Rs 100 per day. As you can tell, this wage is quite low. Savita knows that she will have to work very hard to complete harvesting on her own field, and then work as a farm labourer for Tejpal Singh. The harvest time is a very busy time. As a mother of three children she has a lot of household responsibilities. Savita agrees to these tough conditions as she knows getting a loan is difficult for a small farmer.

2. In contrast to the small farmers, the medium and large farmers have their own savings from farming. They are thus able to arrange for the capital needed. How do these farmers have their own savings? You shall find the answer in the next section.

### Let's discuss the story so far....

We have read about the three factors of production—land, labour and capital—and how they are used in farming. Let us fill in the blanks given below.

Among the three factors of production, we found that labour is the most abundant factor of production. There are many people who are willing to work as farm labourers in the villages, whereas the opportunities of work are limited. They belong to either landless families or ______________. They are paid low wages, and lead a difficult life.

In contrast to labour, ______________ is a scarce factor of production. Cultivated land area is ______________. Moreover, even the existing land is distributed ______________ *(equally/unequally)* among the people engaged in farming. There are a large number of small farmers who cultivate small plots of land and live in



కూలీల మధ్య తీవ్ర పోటీ ఉంది. కాబట్టి తక్కువ కూలీకైనా పనిచేయడానికి ప్రజలు సిద్ధపడతారు. దళ తన పరిస్థితిని ఇంకొక వ్యవసాయ కూలీ అయినా రామ్‌కాళికి పై విధంగా వివరించాడు.

గ్రామంలో గల చాలా పేదవారిలో దళ, రామ్‌కాళిలు ఇద్దరూ ఉన్నారు.

### మనం చర్చిద్దాం

- దళ మరియు రామ్‌కాళి లాంటి వ్యవసాయ కూలీలు పేదవారుగా ఎందుకు ఉన్నారు?
- గోసాయి పూర్ మరియు మజౌలిలు ఉత్తర బీహార్‌లో గల రెండు గ్రామాలు. రెండు గ్రామాల్లో గల మొత్తం 850 కుటుంబాలలో 250 కంటే ఎక్కువ మంది పురుషులు పంజాబ్ మరియు హర్యానాలో గల గ్రామాల్లో లేదా ఢిల్లీ, ముంబై, సూరత్, హైదరాబాద్ లేదా నాగపూర్‌లో పని చేస్తున్నారు. భారతదేశంలో గల అనేక గ్రామాల్లో ఈ రకమైన వలస సర్వసాధారణం. ప్రజలు ఎందుకు వలస వెళతారు? గోసాయిపూర్ మరియు మజౌలి నుంచి వెళ్లే వలసదారులు తాము వెళ్లే ప్రాంతాల్లో చేసే పనిని (మీ ఊహ ఆధారంగా) వివరించగలరా?

## 6. వ్యవసాయానికి అవసరమైన మూలధనం

ఆధునిక వ్యవసాయ పద్ధతులకు పెద్ద మొత్తంలో మూలధనం అవసరమని మీరు ఇప్పటికే గమనించారు. కాబట్టి రైతుకు ఇంతకు మునుపు కంటే ఇప్పుడు ఎక్కువ డబ్బు అవసరం.

1. వ్యవసాయ పెట్టుబడి కోసం చాలామంది చిన్న రైతులు అప్పు చేయాల్సి ఉంటుంది. వాళ్లు పెద్ద రైతుల నుంచి కానీ లేదా వడ్డీ వ్యాపారుల నుంచి కానీ లేదా సాగుకు అవసరమయ్యే వివిధ ఉత్పాదకాలను సరఫరా చేసే వ్యాపారస్తుల నుంచి కానీ అప్పు తీసుకుంటారు. ఇటువంటి అప్పుల మీద వడ్డీ చాలా ఎక్కువగా ఉంటుంది. ఈ అప్పులు తిరిగి చెల్లించడానికి చాలా తీవ్ర కష్టానికి గురవుతారు.

సవిత ఒక చిన్న రైతు. తనకున్న ఒక హెక్టార్ భూమిలో ఆమె గోధుమ పండించాలని అనుకున్నది. విత్తనాలు, రసాయన ఎరువులు, పురుగుమందులతో పాటు నీళ్ళు కొనడానికి, తన వ్యవసాయ పరికరాల మరమ్మతుకు అమెకు డబ్బు కావాలి. నిర్వహణ మూలధనానికి కనీసం రూ.3000 అవసరమని ఆమె అంచనా వేసింది. ఆమె దగ్గర డబ్బు లేకపోవడంతో తేజ్‌పాల్ సింగ్ అనే పెద్ద రైతు దగ్గర అప్పు తీసుకోవాలనుకుంది. నాలుగు నెలలకుగాను, 24% వడ్డీతో ఆమెకు అప్పు ఇవ్వడానికి తేజ్‌పాల్ సింగ్ అంగీకరించాడు. ఇది చాలా అధిక వడ్డీతో కూడినది. కోత సమయంలో రోజుకి 100 రూపాయలు కూలీ లెక్కన తేజ్‌పాల్ సింగ్ పొలంలో వ్యవసాయ కూలీగా పనిచేస్తానని కూడా సవిత హామీ ఇవ్వాల్సి వచ్చింది. ఇది చాలా తక్కువ కూలీ అని మీరు కూడా చెప్పవచ్చు. తన పొలంలో కోత పూర్తి చేసి, తేజ్‌పాల్ పొలంలో వ్యవసాయ కూలీగా పనిచేయడానికి చాలా కష్టపడాల్సి ఉంటుందని సవితకు తెలుసు. కోత సమయంలో చాలా తీరిక లేకుండా ఉంటుంది. ముగ్గురు పిల్లల తల్లిగా ఆమెకు చాలా ఇంటి బాధ్యతలు ఉన్నాయి. చిన్న రైతుకు అప్పు దొరకడం కష్టమని తెలుసు కాబట్టి ఆ షరతులన్నింటికీ సవిత ఒప్పుకుంది.

2. చిన్న రైతుల మాదిరి కాకుండా మధ్యతరగతి, పెద్ద రైతులకు వ్యవసాయం నుంచి వచ్చిన పొదుపు అందుబాటులో ఉంటుంది. ఆ విధంగా వారికి అవసరమైన పెట్టుబడిని సమకూర్చుకోగలుగుతున్నారు. ఈ రైతులు వారి సొంత పొదుపును ఎలా కలిగి ఉన్నారు? దీనికి సమాధానం తరువాత భాగంలో తెలుస్తుంది.

### ఇప్పటి దాకా చదివిన కథను గురించి మనం చర్చిద్దాం...

మనం మూడు రకాల ఉత్పత్తి కారకాలు–భూమి, శ్రమ, మూలధనం – మరియు వాటిని వ్యవసాయంలో ఎలా వాడతారనే దాని గురించి చదివాము. కింద ఇవ్వబడిన ఖాళీలను పూరిద్దాం.

మూడు రకాల ఉత్పత్తి కారకాలలో, శ్రమ చాలా విరివిగా లభించే ఉత్పత్తి కారకంగా గుర్తించాము. గ్రామీణ ప్రాంతాలలో చాలామంది వ్యవసాయ కూలీలుగా పని చేయడానికి సిద్ధంగా ఉన్నారు. కానీ ఉపాధి అవకాశాలు తక్కువగా ఉన్నాయి. వీరు భూమిలేని కుటుంబాలకు చెందినవారు లేదా ______________. వీరికి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారు. వీరు కష్టమైన జీవితాన్ని గడుపుతున్నారు.

శ్రమకు భిన్నంగా ______________ అనేది కొరతగా ఉండే ఉత్పత్తి కారకం. వ్యవసాయ సాగు భూమి ______________గా ఉంటుంది. అంతేకాకుండా ఉన్నటువంటి సాగు భూమి కూడా వ్యవసాయదారుల మధ్య ______________(సమానం/అసమానం)గా పంపిణీ జరిగింది. చిన్న కమతాలను సాగు చేస్తున్న చిన్న రైతులలో చాలామంది భూమి లేని వ్యవసాయ కూలీల కంటే మెరుగ్గా లేని జీవన పరిస్థితులలో ఉన్నారు.



conditions not much better than the landless farm labourer. To make the maximum use of the existing land, farmers use __________ and __________. Both these have led to increase in production of crops.

Modern farming methods require a great deal of __________. Small farmers usually need to borrow money to arrange for the capital, and are put to great distress to repay the loan. Therefore, capital too is a scarce factor of production, particularly for the small farmers.

Though both land and capital are scarce, there is a basic difference between the two factors of production. __________ is a natural resource, whereas __________ is man-made. It is possible to increase capital, whereas land is fixed. Therefore, it is very important that we take good care of land and other natural resources used in farming.

### 7. Sale of Surplus Farm Products

Let us suppose that the farmers have produced wheat on their lands using the three factors of production. The wheat is harvested and production is complete. What do the farmers do with the wheat? They retain a part of the wheat for the family's consumption and sell the surplus wheat. Small farmers like Savita and Gobind's sons have little surplus wheat because their total production is small and from this a substantial share is kept for their own family needs. So it is the medium and large farmers who supply wheat to the market. In the Picture 1.1, you can see the bullock cart streaming into the market each carrying loads of wheat. The traders at the market buy the wheat and sell it further to shopkeepers in the towns and cities.

Tejpal Singh, the large farmer, has a surplus of 350 quintals of wheat from all his lands! He sells the surplus wheat at the Raiganj market and has good earnings.

What does Tejpal Singh do with his earnings? Last year, Tejpal Singh had put most of the money in his bank account. Later he used the savings for lending to farmers like Savita who were in need of a loan. He also used the savings to arrange for the working capital for farming in the next season. This year Tejpal Singh plans to use his earnings to buy another tractor. Another tractor would increase his fixed capital.

Like Tejpal Singh, other large and medium farmers sell the surplus farm products. A part of the earnings is saved and kept for buying capital for the next season. Thus, they are able to arrange for the capital for farming from their own savings. Some farmers might also use the savings to buy cattle, trucks, or to set up shops. As we shall see, these constitute the capital for non-farm activities.

## Non-Farm Activities in Palampur

We have learnt about farming as the main production activity in Palampur. We shall now take a look at some of the non-farm production activities. Only 25 per cent of the people working in Palampur are engaged in activities other than agriculture.

### 1. Dairy — the other common activity

Dairy is a common activity in many families of Palampur. People feed their buffalos on various kinds of grass and the *jowar* and *bajra* that grows during the rainy season. The milk is sold in Raiganj, the nearby large village. Two traders from Shahpur town have set up collection cum chilling centres at Raiganj from where the milk is transported to far away towns and cities.



ఉన్న భూమిని గరిష్టంగా వాడుకోవడం కోసం రైతులు ________ మరియు ________ లను ఉపయోగిస్తారు. ఈ రెండూ పంటల ఉత్పత్తి పెరుగుదలకు దారితీశాయి.

ఆధునిక వ్యవసాయ పద్ధతులకు పెద్ద మొత్తంలో ________ అవసరం. వ్యవసాయ పెట్టుబడి కోసం సాధారణంగా చిన్న రైతులు అప్పు చేయాల్సి ఉంటుంది. ఈ అప్పును తిరిగి చెల్లించడానికి వారు చాలా కష్టపడుతున్నారు. అందువలన ప్రత్యేకించి చిన్న రైతులకు పెట్టుబడి అనేది ఒక కొరతగా ఉన్న ఉత్పత్తి కారకం.

భూమి, మూలధనం (పెట్టుబడి) రెండూ కొరతగా ఉన్నప్పటికీ, ఈ రెండు ఉత్పత్తి కారకాల మధ్య ప్రాథమిక వ్యత్యాసం ఉంది. ________ ఒక సహజ వనరు కాగా ________ ఒక మానవ నిర్మిత వనరు. మూలధనాన్ని పెంచడానికి అవకాశం ఉంది. కానీ భూమి స్థిరమైనది. అందువలన వ్యవసాయంలో ఉపయోగించే భూమి మరియు ఇతర సహజ వనరులను పట్ల మనం శ్రద్ధ వహించాలి.

### 7. మిగులుగా ఉన్న వ్యవసాయ ఉత్పత్తులను అమ్మడం

మూడు ఉత్పత్తి కారకాలను ఉపయోగించుకుని రైతులు తమ పొలంలో గోధుమలు పండించారని అనుకుందాం. గోధుమ కోత మరియు ఉత్పత్తి పూర్తయింది. ఈ గోధుమతో రైతులు ఏం చేస్తారు? కొంత తమ కుటుంబ వినియోగానికి ఉంచుకొని మిగిలిన గోధుమను అమ్ముతారు. సవిత, గోవిందు కొడుకులు లాంటి చిన్న రైతులకు మిగులు గోధుమ తక్కువ. ఎందుకంటే వారి మొత్తం ఉత్పత్తి తక్కువ. అందులో చాలా భాగం కుటుంబ అవసరాలకు ఉంచుకుంటారు. కాబట్టి మార్కెట్‌కు గోధుమలు సరఫరా చేసేది మధ్య, పెద్ద తరహా రైతులే. చిత్రం 1.1లో మార్కెట్‌కు గోధుమ మూటలను తీసుకెళ్ళుతున్న ఎద్దుల బండిని మీరు చూడవచ్చు. మార్కెట్‌లోని వ్యాపారస్తులు ఈ గోధుమలను కొని వాటిని తిరిగి పట్టణాలు, నగరాల్లోని దుకాణాదారులకు అమ్ముతారు.

పెద్ద రైతు అయిన తేజ్‌పాల్ సింగ్ వద్ద అతని భూములన్నిటిలోంచి వచ్చిన 350 క్వింటాళ్ల గోధుమ మిగులుగా ఉంది. ఈ మిగులు గోధుమను రాయ్‌గంజ్ మార్కెట్‌లో అమ్మి మంచి ఆదాయం పొందాడు.

ఈ సంపాదనతో తేజ్‌పాల్ సింగ్ ఏమి చేస్తాడు? గత సంవత్సరం తేజ్‌పాల్ సింగ్ డబ్బును చాలా వరకు అతని బ్యాంకు ఖాతాల్లో జమ చేశాడు. ఆ తరువాత అప్పు చాలా అవసరమైన సవితలాంటి రైతులకు అతని పొదుపును అప్పు ఇవ్వడానికి వాడుకొనేవాడు. వచ్చే పంట కాలంలో అవసరమైన నిర్వహణ పెట్టుబడిని సమకూర్చుకోవడానికి కూడా ఈ పొదుపును వాడుకున్నాడు. ఈ సంవత్సరం తేజ్‌పాల్ సింగ్ తన సంపాదనతో మరొక ట్రాక్టర్‌ను కొనాలనుకుంటున్నాడు. ఇంకొక ట్రాక్టర్‌తో అతడికి స్థిర మూలధనం పెరుగుతుంది.

తేజ్ పాల్ సింగ్ లాగానే ఇతర మధ్య తరగతి, పెద్ద రైతులు తమ మిగులు వ్యవసాయ ఉత్పత్తులను అమ్ముతారు. ఈ సంపాదనలో కొంత మొత్తాన్ని పొదుపు చేసి ఆ తర్వాత పంట కాలానికి అవసరమైన మూలధనాన్ని కొనేదానికి వాడుకుంటారు. ఈ విధంగా వారు సాగుకు అవసరమైన పెట్టుబడిని వారి సొంత పొదుపు నుండి ఏర్పాటు చేసుకోగలుగుతున్నారు. కొంతమంది రైతులు ఈ పొదుపును పశువులు, ట్రాక్టర్లు కొనడానికి లేదా దుకాణాలు నెలకొల్పడానికి వాడుకొవచ్చు. ఇది మనం చూస్తున్నట్లు వ్యవసాయేతర పనులకు మూలధనంగా మారుతుంది.

## పాలంపూర్‌లో వ్యవసాయేతర కార్యకలాపాలు

పాలంపూర్‌లో వ్యవసాయం ప్రధానమైన ఉత్పత్తి కార్యకలాపం అని తెలుసుకున్నాము. ఇప్పుడు కొన్ని వ్యవసాయేతర కార్యకలాపాలు గురించి మనం చూద్దాం. పాలంపూర్‌లో పనిచేసే జనాభాలో కేవలం 25% మంది మాత్రమే వ్యవసాయేతర పనుల్లో నిమగ్నమై ఉన్నారు.

### 1. పాడి పరిశ్రమ – ఇంకొక సాధారణ కార్యకలాపం

పాలంపూర్‌లోని అనేక కుటుంబాలలో పాడి పరిశ్రమ సాధారణ కార్యకలాపంగా ఉంది. ప్రజలు వారి గేదెలకు ఆహారంగా వివిధ రకాల గడ్డిని, వానాకాలంలో సాగు చేసే జొన్న, సజ్జ మేతను అందిస్తారు. పాలను సమీపంలోని పెద్ద గ్రామమైన రాయ్‌గంజ్‌లో అమ్ముతారు. షాపూర్‌కు చెందిన ఇద్దరు వ్యాపారస్తులు రాయ్‌గంజ్‌లో పాల సేకరణ, శీతలీకరణ కేంద్రాలను ఏర్పాటు చేసి, అక్కడ నుంచి పాలను దూరంగా ఉన్న పట్టణాలకు, నగరాలకు రవాణా చేస్తారు.



## Let's Discuss

- Let us take three farmers. Each has grown wheat on his field though the production is different (see Column 2). The consumption of wheat by each farmer family is the same (Column 3). The whole of surplus wheat this year is used as capital for next year's production. Also suppose, production is twice the capital used in production. Complete the tables.

**Farmer 1**

| | Production | Consumption | Surplus = Production – Consumption | Capital for the next year |
|---|---|---|---|---|
| Year 1 | 100 | 40 | 60 | 60 |
| Year 2 | 120 | 40 | | |
| Year 3 | | 40 | | |

**Farmer 2**

| | Production | Consumption | Surplus | Capital for the next year |
|---|---|---|---|---|
| Year 1 | 80 | 40 | | |
| Year 2 | | 40 | | |
| Year 3 | | 40 | | |

**Farmer 3**

| | Production | Consumption | Surplus | Capital for the next year |
|---|---|---|---|---|
| Year 1 | 60 | 40 | | |
| Year 2 | | 40 | | |
| Year 3 | | 40 | | |

## Let's Discuss

- Compare the production of wheat by the three farmers over the years.
- What happens to Farmer 3 in Year 3? Can he continue production? What will he have to do to continue production?

### 2. An example of small-scale manufacturing in Palampur

At present, less than fifty people are engaged in manufacturing in Palampur. Unlike the manufacturing that takes place in the big factories in the towns and cities, manufacturing in Palampur involves very simple production methods



## మనం చర్చిద్దాం

- మనం ఇప్పుడు ముగ్గురు రైతులను తీసుకుందాం. ప్రతి ఒక్కరూ వారి పొలంలో గోధుమలు పండించారు. కానీ వాళ్లు ఉత్పత్తి చేసిన దానిలో తేడా (రెండవ నిలువు వరుసను చూడండి) ఉంది. ప్రతి రైతు కుటుంబం గోధుమ యొక్క వినియోగం సమానంగా (మూడవ నిలువు వరుసను చూడండి) ఉంది. ఈ సంవత్సరంలో మిగులు గోధుమనంతా వచ్చే సంవత్సరానికి పెట్టుబడిగా ఉపయోగించుకుంటారు. ఉత్పత్తిలో వాడిన పెట్టుబడి కంటే రెట్టింపు ఉత్పత్తి వస్తుందని అనుకుందాం. పట్టికలను పూరించండి.

**రైతు 1**

| | ఉత్పత్తి | వినియోగం | మిగులు= ఉత్పత్తి – వినియోగం | వచ్చే సంవత్సరానికి పెట్టుబడి |
|---|---|---|---|---|
| 1వ సంవత్సరం | 100 | 40 | 60 | 60 |
| 2వ సంవత్సరం | 120 | 40 | | |
| 3వ సంవత్సరం | | 40 | | |

**రైతు 2**

| | ఉత్పత్తి | వినియోగం | మిగులు | వచ్చే సంవత్సరానికి పెట్టుబడి |
|---|---|---|---|---|
| 1వ సంవత్సరం | 80 | 40 | | |
| 2వ సంవత్సరం | | 40 | | |
| 3వ సంవత్సరం | | 40 | | |

**రైతు 3**

| | ఉత్పత్తి | వినియోగం | మిగులు | వచ్చే సంవత్సరానకి పెట్టుబడి |
|---|---|---|---|---|
| 1వ సంవత్సరం | 60 | 40 | | |
| 2వ సంవత్సరం | | 40 | | |
| 3వ సంవత్సరం | | 40 | | |

## మనం చర్చిద్దాం

- మూడు సంవత్సరాలలో ముగ్గురు రైతుల గోధుమ ఉత్పత్తిని పోల్చండి.
- మూడవ సంవత్సరంలో మూడవ రైతుకు ఏమవుతుంది? అతను ఉత్పత్తిని కొనసాగించగలడా? ఉత్పత్తిని కొనసాగించడానికి అతను ఏం చేయాలి?

**2. పాలంపూర్‌లో చిన్న తరహా వస్తువుల తయారీకి ఒక ఉదాహరణ:**

ప్రస్తుతం పాలంపూర్‌లో తయారీ రంగంలో 50 కంటే తక్కువమంది నిమగ్నమై ఉన్నారు. పెద్ద నగరాలు, పట్టణాలలోని కర్మాగారాలలో జరిగే వస్తువుల తయారీ లాగా కాకుండా పాలంపూర్‌లోని వస్తువుల తయారీలో సాధారణ ఉత్పత్తి పద్ధతులు పాటిస్తారు. వస్తువుల తయారీ చిన్న తరహాలో జరుగుతుంది. వీటి ని



and are done on a small scale. They are carried out mostly at home or in the fields with the help of family labour. Rarely are labourers hired.

Mishrilal has purchased a mechanical sugarcane crushing machine run on electricity and has set it up on his field. Sugarcane crushing was earlier done with the help of bullocks, but people prefer to do it by machines these days. Mishrilal also buys sugarcane from other farmers and processes it into jaggery. The jaggery is then sold to traders at Shahpur. In the process, Mishrilal makes a small profit.

### Let's Discuss

- What capital did Mishrilal need to set up his jaggery manufacturing unit?
- Who provides the labour in this case?
- Can you guess why Mishrilal is unable to increase his profit?
- Could you think of any reasons when he might face a loss?
- Why does Mishrilal sell his jaggery to traders in Shahpur and not in his village?

## 3. The shopkeepers of Palampur

People involved in trade (exchange of goods) are not many in Palampur. The traders of Palampur are shopkeepers who buy various goods from wholesale markets in the cities and sell them in the village. You will see small general stores in the village selling a wide range of items like rice, wheat, sugar, tea, oil, biscuits, soap, toothpaste, batteries, candles, notebooks, pen, pencil, even some cloth. A few of the families whose houses are close to the bus stand have used a part of the space to open small shops. They sell eatables.



Kareem has opened a computer class centre in the village. In recent years a large number of students have been attending college in Shahpur town. Kareem found that a number of students from the village are also attending computer classes in the town. There were two women in the village who had a degree in computer applications. He decided to employ them. He bought computers and set up the classes in the front room of their house overlooking the market. High school students have started attending them in good numbers.

### Let's Discuss

- In what ways is Kareem's capital and labour different from Mishrilal's?
- Why didn't someone start a computer centre earlier? Discuss the possible reasons.

## 4. Transport: a fast developing sector

There are variety of vehicles on the road connecting Palampur to Raiganj. *Rickshawallahs*, *tongawallahs,* jeep, tractor, truck drivers and people driving the traditional bullock cart and bogey are people in the transport services. They ferry people and goods from one place to another, and in return get paid for it. The number of people involved in transport has grown over the last several years.

Kishora is a farm labourer. Like other such labourers, Kishora found it difficult to meet his family's needs from the wages that he received. A few years back Kishora took a loan from the bank. This was under a government programme which was giving cheap loans to poor landless households. Kishora bought a buffalo with this money. He now sells the buffalo's milk.

కుటుంబ సభ్యుల (శ్రమ) సహాయంతో వాటిని చాలా వరకు ఇంటి దగ్గర కానీ, పొలం దగ్గర కానీ తయారు చేస్తారు. అరుదుగా మాత్రమే కూలీలను నియమించుకుంటారు.

మిశ్రీలాల్ విద్యుత్ శక్తితో పనిచేసే స్వయం చాలకంగా చెరుకు రసం తీసే యంత్రం కొని, తన పొలంలో ఏర్పాటుచేశాడు. అంతకుముందు చెరుకు రసం తీయడానికి ఎడ్లను ఉపయోగించే వాళ్ళు. కానీ ఈ రోజుల్లో ప్రజలు ఈ పనికి యంత్రాలను ఉపయోగించడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. తాను పండించిన చెరుకును ఉపయోగించడమే కాకుండా మిశ్రీ లాల్ ఇతర రైతుల నుంచి కూడా చెరుకును కొని, బెల్లం తయారు చేస్తాడు. బెల్లాన్ని షాపూర్ లోని వ్యాపారులకు అమ్ముతాడు. ఈ క్రమంలో మిశ్రీలాల్ కొంత లాభాన్ని సంపాదిస్తాడు.

### మనం చర్చిద్దాం

- బెల్లం తయారీ యూనిట్‌ను ఏర్పాటుచేయడానికి మిశ్రీలాల్‌కి ఏ మూలధనం అవసరం అయ్యాయి?
- దీనికి శ్రమ ఎవరు అందిస్తారు?
- మిశ్రీలాల్ తన లాభాన్ని ఎందుకు పెంచుకోలేకపోతున్నాడో ఊహించగలరా?
- ఏ కారణాల వలన అతడు నష్టం ఎదుర్కొనే అవకాశం ఉందో ఆలోచించగలరా?
- బెల్లాన్ని మిశ్రీలాల్ తన గ్రామంలో కాకుండా షాపూర్ లోని వ్యాపారస్తులకు ఎందుకు అమ్ముతాడు?

## 3. పాలంపూర్‌లోని దుకాణదారులు

వ్యాపారంలో (వస్తువుల మార్పిడి) ఉన్నవాళ్లు పాలంపూర్‌లో ఎక్కువగా లేరు. పాలంపూర్‌లోని దుకాణాదారులు వ్యాపారస్థులుగా వ్యవహరిస్తారు. వీరు నగరాలలోని టోకు మార్కెట్ల నుండి సరుకులు కొనుక్కొచ్చి వాటిని గ్రామంలో అమ్ముతారు. బియ్యం, గోధుమ, పంచదార, టీ, నూనె, బిస్కెట్లు, సబ్బులు, టూత్ పేస్టులు, బ్యాటరీలు, కొవ్వొత్తులు, నోటు పుస్తకాలు, పెన్ను, పెన్సిళ్ళు, కొన్నిసార్లు బట్టలు లాంటి వివిధ రకాల వస్తువులను కూడా అమ్మే చిన్న కిరాణ దుకాణాలను మీరు ఈ గ్రామంలో చూడవచ్చు. బస్టాండుకు దగ్గరగా ఉన్న ఇళ్లలో కొన్ని కుటుంబాల వాళ్ళు తమకున్న స్థలంలో కొంత భాగాన్ని చిన్న దుకాణాలు తెరవడానికి ఉపయోగించారు. వీరు తినే వస్తువులను అమ్ముతారు.

కరీం గ్రామంలో ఒక కంప్యూటర్ క్లాస్ సెంటర్‌ను ప్రారంభించాడు. ఇటీవల కాలంలో గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు షాపూర్‌లోని కాలేజీలకు వెళ్తున్నారు. గ్రామంలోని అనేకమంది పట్టణంలో గల కంప్యూటర్ తరగతులకు కూడా వెళుతున్నట్లు కరీం గుర్తించాడు. ఆ గ్రామంలో కంప్యూటర్ అప్లికేషన్‌లో డిగ్రీ చేసిన ఇద్దరు మహిళలు ఉండేవారు. అతను వారిని నియమించుకోవాలని నిర్ణయించుకున్నాడు. అతను కంప్యూటర్లను కొని, మార్కెట్‌ని పట్టించుకోకుండా తన ఇంటి ముందు గదిలో తరగతులను ఏర్పాటు చేశాడు. హైస్కూల్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో వీటికి హాజరవడం ప్రారంభించారు.

### మనం చర్చిద్దాం

- మిశ్రీలాల్‌తో పోల్చుకుంటే కరీం యొక్క మూలధనం మరియు శ్రమ ఏ విధంగా భిన్నమైనవి?
- అంతకు ముందు గ్రామంలో కంప్యూటర్ కేంద్రాన్ని ఎవరూ ఎందుకు ప్రారంభించలేదు? సరి అయిన కారణాలను చర్చించండి.

## 4. రవాణా: వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగం

పాలంపూర్‌ను రాయ్‌గంజ్‌తో కలిపే రోడ్డు మార్గంలో అనేక రకాల వాహనాలు ఉన్నాయి. రిక్షాలాగే వారు, టోంగా తోలేవారు, జీపు, ట్రాక్టరు, ట్రక్‌లు నడిపేవారు, సంప్రదాయ ఎడ్లబండి, బోగీలను నడిపే వారు రవాణా సేవలలో ఉన్నారు. వారు మనుషులను, వస్తువులను ఒక చోట నుండి మరొక చోటకు చేర్చి దానికి బదులుగా డబ్బులు తీసుకుంటారు. గత కొద్ది సంవత్సరాలుగా రవాణా రంగంలో ఉన్న వాళ్ల సంఖ్య పెరిగింది.

కిషోర ఒక వ్యవసాయ కూలీ. ఇతర కూలీల మాదిరిగానే అతను పొందుతున్న వేతనాల నుండి అతని కుటుంబ అవసరాలను తీర్చుకోవడం కష్టం అని తెలుసుకున్నాడు. కొన్ని సంవత్సరాల క్రితం కిషోర బ్యాంకు నుండి అప్పు తీసుకున్నాడు. భూమిలేని పేద కుటుంబాలకు తక్కువ వడ్డీపై రుణాలు ఇచ్చే ప్రభుత్వ కార్యక్రమం కింద అతడు రుణం తీసుకున్నాడు. ఈ డబ్బుతో కిషోర ఒక గేదెను కొన్నాడు. ఇప్పుడు అతడు గేదె పాలు అమ్ముతున్నాడు.



Further, he has attached a wooden cart to his buffalo and uses it to transport various items. Once a week, he goes to the river Ganga to bring back clay for the potter. Or sometimes he goes to Shahpur with a load of jaggery or other commodities. Every month he gets some work in transport. As a result, Kishora is able to earn more than what he used to do some years back.

### Let's Discuss

- What is Kishora's fixed capital?
- What do you think would be his working capital?
- In how many production activities is Kishora involved?
- Would you say that Kishora has benefitted from better roads in Palampur?

## Summary

Farming is the main production activity in the village. Over the years there have been many important changes in the way farming is practiced. These have allowed the farmers to produce more crops from the same amount of land. This is an important achievement, since land is fixed and scarce. But in raising production a great deal of pressure has been put on land and other natural resources.

The new ways of farming need less land, but much more of capital. The medium and large farmers are able to use their own savings from production to arrange for capital during the next season. On the other hand, the small farmers who constitute about 80 per cent of total farmers in India, find it difficult to obtain capital. Because of the small size of their plots, their production is not enough. The lack of surplus means that they are unable to obtain capital from their own savings, and have to borrow. Besides the debt, many of the small farmers have to do additional work as farm labourers to feed themselves and their families.

Labour being the most abundant factor of production, it would be ideal if new ways of farming used much more labour. Unfortunately, such a thing has not happened. The use of labour on farms is limited. The labour, looking for opportunities is thus migrating to neighbouring villages, towns and cities. Some labour has entered the non-farm sector in the village.

At present, the non-farm sector in the village is not very large. Out of every 100 workers in the rural areas in India, only 24 are engaged in non-farm activities. Though there is a variety of non-farm activities in the villages (we have only seen a few examples), the number of people employed in each is quite small.

In the future, one would like to see more non-farm production activities in the village. Unlike farming, non-farm activities require little land. People with some amount of capital can set up non-farm activities. How does one obtain this capital? One can either use his own savings, but more often has to take a loan. It is important that loan be available at low rate of interest so that even people without savings can start some non-farm activity. Another thing which is essential for expansion of non-farm activities is to have markets where the goods and services produced can be sold. In Palampur, we saw the neighbouring villages, towns and cities provide the markets for milk, jaggery, wheat, etc. As more villages get connected to towns and cities through good roads, transport and telephone, it is possible that the opportunities for non-farm activities in the village would increase in the coming years.



అంతేకాదు అతడు తన గేదెకు చెక్క బండిని కట్టి వివిధ సరుకులను రవాణా చేయడానికి దీనిని ఉపయోగిస్తాడు. కుమ్మరిల కోసం బంక మట్టిని తీసుకురావడానికి వారానికి ఒకసారి గంగా నదికి వెళతాడు. బెల్లం లేదా ఇతర సరుకులను తీసుకుని కొన్నిసార్లు షాపూర్‌కు వెళతాడు. ప్రతినెలా అతడికి రవాణాలో కొంతపని దొరుకుతుంది. దీని ఫలితంగా కొన్ని సంవత్సరాల క్రితం సంపాదించేదానికంటే కిషోర ఎక్కువ ఆదాయం సంపాదించగలుగుతున్నాడు.

### మనం చర్చిద్దాం

- కిషోర స్థిర మూలధనం ఏమిటి?
- కిషోర నిర్వహణ పెట్టుబడి ఏమై ఉంటుంది?
- కిషోర ఎన్ని ఉత్పత్తి కార్యకలాపాలలో నిమగ్నమై ఉన్నాడు ?
- పాలంపూర్‌లోని మెరుగైన రోడ్ల వలన కిషోర లాభపడినాడని మీరు చెప్పగలరా?

### సారాంశం

గ్రామాలలో వ్యవసాయం ప్రధానమైన ఉత్పత్తి కార్యకాలాపం. కాలక్రమంలో వ్యవసాయం చేసే పద్ధతుల్లో అనేక ముఖ్యమైన మార్పులు వచ్చాయి. ఇవన్నీ అంతే విస్తీర్ణం గల భూమి నుంచి రైతులు మరింత ఎక్కువ పంటలు పండించడానికి అవకాశం కల్పించాయి. భూమి తక్కువగాను, స్థిరంగాను ఉండడం వలన దీనిని ఒక ముఖ్యమైన విజయంగా చెప్పవచ్చు. కానీ ఉత్పత్తిని పెంచడంలో భూమి మీద, సహజ వనరుల పైన ఒత్తిడి ఎక్కువగా ఉంది.

ఆధునిక వ్యవసాయ పద్ధతులకు తక్కువ భూమి, ఎక్కువ పెట్టుబడి అవసరం. ఉత్పత్తిలో మిగుల్చుకున్న పొదుపును మధ్యతరగతి, పెద్ద రైతులు తరువాతి పంటకు పెట్టుబడిగా వాడుకోగలుగుతున్నారు. ఇంకొక వైపున మొత్తం భారతదేశ రైతులలో 80 శాతంగా ఉన్న చిన్న రైతులకు పెట్టుబడి దొరకటం కష్టంగా ఉంది. వాళ్ళ సాగు కమతాలు చిన్నవిగా ఉండటం వల్ల వాళ్ళ ఉత్పత్తి తగినంత ఉండదు. మిగులు లేనందువల్ల వారి పొదుపు నుంచి పెట్టుబడిని పొందలేక అప్పు చేయాల్సి వస్తుంది. చిన్న రైతులలో చాలా మంది వారిని, వారి కుటుంబాన్ని పోషించుకోవడానికి అప్పుచేయడంతో పాటు వ్యవసాయ కూలీలుగా అదనపు పని చేయాల్సి ఉంటుంది.

ఉత్పత్తి కారకాలలో శ్రమ ప్రధాన కారకమైనందున, ఆధునిక వ్యవసాయ పద్ధతులు ఎక్కువ శ్రమను ఉపయోగించుకో గలిగితే బాగుంటుంది. దురదృష్టవశాత్తు ఇటువంటిది జరగ లేదు. వ్యవసాయంలో శ్రమను మితంగా ఉపయోగించుకుంటున్నారు. దాంతో శ్రామికులు అవకాశాలను వెతుక్కుంటూ పక్క గ్రామాలకు, పట్టణాలకు, నగరాలకు వలస వెళుతున్నారు. కొంతమంది కార్మికులు గ్రామంలో వ్యవసాయేతర పనులు చేపడుతున్నారు.

ప్రస్తుతం గ్రామాలలో వ్యవసాయేతర పనులు అంత ఎక్కువగా లేవు. భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలలో గల 100 మంది కార్మికులలో కేవలం 24 మంది మాత్రమే వ్యవసాయేతర పనుల్లో నిమగ్నమై ఉన్నారు. గ్రామాల్లో వివిధ రకాల వ్యవసాయేతర పనులు ఉన్నప్పటికీ (మనం కొన్ని ఉదాహరణలు మాత్రమే చూశాం) ఒక్కొక్క దానిలో ఉపాధి పొందేవారు చాలా తక్కువ.

భవిష్యత్తులో గ్రామాలలో ఎక్కువ వ్యవసాయేతర ఉత్పత్తి కార్యకలాపాలు ఉండాలని ఎవరైనా కోరుకుంటారు. వ్యవసాయంలాగా కాకుండా వ్యవసాయేతర పనులకు చాలా తక్కువ భూమి కావాలి. కొంత పెట్టుబడి ఉన్నవాళ్లు వ్యవసాయేతర పనులు చేపట్టవచ్చు. ఎవరికైనా ఈ పెట్టుబడి (మూలధనం) ఎలా లభిస్తుంది? ఇందుకు తమ పొదుపు మొత్తాలను ఉపయోగించవచ్చు. అయితే తరచుగా దానికోసం అప్పు తీసుకోవలసి వస్తుంది. తక్కువ వడ్డీకి అప్పులు అందుబాటులో ఉండటం ముఖ్యం. అప్పుడు పొదుపు మొత్తాలు లేని వాళ్లు కూడా అప్పు తీసుకుని ఏదో ఒక వ్యవసాయేతర పనిని మొదలు పెట్టగలుగుతారు. వ్యవసాయేతర పనులు విస్తరించడానికి అత్యవసరమైన మరొక ముఖ్య విషయం ఏమిటంటే–ఉత్పత్తి చేసిన వస్తువులు మరియు సేవలకి మార్కెట్(విపణి) కలిగి ఉండటం. పాలు, బెల్లం, గోధుమలు వంటి వాటికి చుట్టుపక్కల గ్రామాలు, పట్టణాలు, నగరాలు మార్కెట్‌లను కల్పించడం పాలంపూర్‌లో మనం చూశాం. మంచి రోడ్లు, రవాణా, టెలిఫోన్ సౌకర్యం లాంటివి మెరుగుపడటం ద్వారా ఎక్కువ గ్రామాలకు పట్టణాలు, నగరాలతో మంచి అనుసంధానం ఏర్పడి రానున్న సంవత్సరాలలో గ్రామాలలో వ్యవసాయేతర ఉత్పత్తి కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉంది.



## Exercises

1. Every village in India is surveyed once in ten years during the Census and some of details are presented in the following format. Fill up the following based on information on Palampur.
   a. LOCATION:
   b. TOTAL AREA OF THE VILLAGE:
   c. LAND USE (in hectares):

| Cultivated Land | | Land not available for cultivation (Area covering dwellings, roads, ponds, grazing ground) |
|---|---|---|
| Irrigated | Unirrigated | |
| | | 26 hectares |

   d. FACILITIES:

| | |
|---|---|
| Educational | |
| Medical | |
| Market | |
| Electricity Supply | |
| Communication | |
| Nearest Town | |

2. Modern farming methods require more inputs which are manufactured in industry. Do you agree?
3. How did the spread of electricity help farmers in Palampur?
4. Is it important to increase the area under irrigation? Why?
5. Construct a table on the distribution of land among the 450 families of Palampur.
6. Why are the wages for farm labourers in Palampur less than minimum wages?
7. In your region, talk to two labourers. Choose either farm labourers or labourers working at construction sites. What wages do they get? Are they paid in cash or kind? Do they get work regularly? Are they in debt?
8. What are the different ways of increasing production on the same piece of land? Use examples to explain.
9. Describe the work of a farmer with 1 hectare of land.
10. How do the medium and large farmers obtain capital for farming? How is it different from the small farmers?
11. On what terms did Savita get a loan from Tajpal Singh? Would Savita's condition be different if she could get a loan from the bank at a low rate of interest?
12. Talk to some old residents in your region and write a short report on the changes in irrigation and changes in production methods during the last 30 years. (Optional)

## అభ్యాసాలు

1. భారతదేశంలోని ప్రతి గ్రామాన్ని ప్రతి పదేళ్లకు ఒకసారి జన గణనలో సర్వే చేస్తారు. కింద సూచించిన విధంగా కొన్ని వివరాలను పొందుపరుస్తారు. పాలంపూర్‌కి సంబంధించి సమాచారం ఆధారంగా కింది వివరాలను నింపండి.
   a. ఉనికి :
   b. గ్రామం మొత్తం విస్తీర్ణం :
   c. భూమి వినియోగం (హెక్టార్లలో) :

| సాగులో ఉన్న భూమి | | సాగుకు అందుబాటులో లేని భూమి (ఇళ్లు, రోడ్లు, కుంటలు, పశువుల మేత భూమి) |
|---|---|---|
| సాగునీటి కింద | సాగునీరు లేకుండా | |
| | | 26 హెక్టార్లు |

d. సౌకర్యాలు

| | |
|---|---|
| విద్య | |
| వైద్యం | |
| మార్కెట్(విపణి) | |
| విద్యుత్ సరఫరా | |
| ప్రసార సాధనాలు | |
| సమీప పట్టణం | |

2. ఆధునిక వ్యవసాయ పద్ధతులకు పరిశ్రమలలో తయారైన ఎక్కువ ఉత్పాదకాలు అవసరం. దీనిని మీరు అంగీకరిస్తారా?
3. విద్యుత్ సౌకర్యాల విస్తరణ పాలంపూర్ రైతులకు ఎలా ఉపయోగపడింది?
4. నీటిపారుదల సౌకర్యం క్రింద గల భూమి విస్తీర్ణం పెంచడం ముఖ్యమా? ఎందుకు?
5. పాలంపూర్‌లో 450 కుటుంబాల మధ్య గల భూ పంపిణీని పట్టిక రూపంలో తెలియజేయండి?
6. పాలంపూర్‌లోని వ్యవసాయ కూలీలకు కనీస వేతనాల కంటే తక్కువ వేతనం ఎందుకు లభిస్తోంది?
7. మీ ప్రాంతంలోని ఇద్దరు శ్రామికులతో మాట్లాడండి. ఇందుకు వ్యవసాయ శ్రామికులను కానీ, భవన నిర్మాణంలో పనిచేసేవాళ్లను కానీ ఎంచుకోండి. వారు ఎంత వేతనం పొందుతున్నారు? వారు వేతనం నగదు రూపంలో పొందుతున్నారా లేదా వస్తు రూపంలోనా? వారికి క్రమ తప్పకుండా పని దొరుకుతుందా? వారు అప్పుల్లో ఉన్నారా?
8. ఒకే విస్తీర్ణం కలిగిన భూమి నుంచి ఉత్పత్తిని పెంచడానికి ఉన్న వివిధ పద్ధతులు ఏమిటి? కొన్ని ఉదాహరణలు ఉపయోగించి వివరించండి?
9. ఒక హెక్టారు భూమిని కలిగి ఉన్న రైతు యొక్క పనిని వివరించండి.
10. మధ్యతరగతి, పెద్ద రైతులు వ్యవసాయానికి అవసరమైన పెట్టుబడిని ఎలా పొందుతారు? చిన్న రైతులలో పోలిస్తే ఇది ఎలా భిన్నంగా ఉంది?
11. ఏ షరతుల మీద తేజ్‌పాల్ సింగ్ నుంచి సవిత అప్పు పొందింది? తక్కువ వడ్డీకి బ్యాంకుల నుంచి రుణం పొందగలిగితే సవిత పరిస్థితి భిన్నంగా ఉండేదా?
12. మీ ప్రాంతంలోని పెద్ద వాళ్లతో మాట్లాడి గత 30 సంవత్సరాలలో సాగునీటి విధానాలలోనూ, వ్యవసాయ ఉత్పత్తి పద్ధతులలోను వచ్చిన మార్పుల గురించి ఒక నివేదిక రాయండి.



13. What are the non-farm production activities taking place in your region? Make a short list.
14. What can be done so that more non-farm production activities can be started in villages?

## References


Etienne, Gilbert. 1985. *Rural Development in Asia*: *Meetings with Peasants*, Sage Publications, New Delhi.

Etienne, Gilbert. 1988. *Food and Poverty: India's Half Won Battle*, Sage Publications, New Delhi.

Raj, K.N. 1991. 'Village India and its Political Economy' in C.T. Kurien (Edited) *Economy, Society and Development*, Sage Publications, New Delhi

Thorner, Daniel and Alice Thorner. 1962. *Land and Labour in India*, Asia Publishing House, Bombay.

http://economictimes.indiatimes.com/news/policy/government-hikes-minimumwage-for-agriculture-labourer/articleshow/57408252.cms

13. మీ ప్రాంతంలో జరుగుతున్న వ్యవసాయేతర ఉత్పత్తి కార్యకలాపాలు ఏమిటి? ఏదైనా ఒక కార్యక్రమాన్ని ఎంచుకుని ఒక చిన్న నివేదిక తయారు చేయండి.

14. గ్రామాల్లో వ్యవసాయేతర కార్యకలాపాలను మరింత ఎక్కువగా ప్రారంభించేందుకు ఏమి చేయాలి?

## References


Etienne, Gilbert. 1985. *Rural Development in Asia: Meetings with Peasants*, Sage Publications, New Delhi.

Etienne, Gilbert. 1988. *Food and Poverty: India's Half Won Battle*, Sage Publications, New Delhi.

Raj, K.N. 1991. 'Village India and its Political Economy' in C.T. Kurien (Edited) *Economy, Society and Development*, Sage Publications, New Delhi

Thorner, Daniel and Alice Thorner. 1962. *Land and Labour in India*, Asia Publishing House, Bombay.

http://economictimes.indiatimes.com/news/policy/government-hikes-minimumwage-for-agriculture-labourer/articleshow/57408252.cms




2
Chapter

# People as Resource

## Overview

The chapter 'People as Resource' is an effort to explain population as an asset for the economy rather than a liability. Population becomes human capital when there is investment made in the form of education, training and medical care. In fact, human capital is the stock of skill and productive knowledge embodied in them.

'People as Resource' is a way of referring to a country's working people in terms of their existing productive skills and abilities. Looking at the population from this productive aspect emphasises its ability to contribute to the creation of the Gross National Product. Like other resources population also is a resource — a 'human resource'. This is the positive side of a large population that is often overlooked when we look only at the negative side, considering only the problems of providing the population with food, education and access to health facilities. When the existing 'human resource' is further developed by becoming more educated and healthy, we call it 'human capital formation' that adds to the productive power of the country just like 'physical capital formation'.

Investment in human capital (through education, training, medical care) yields a return just like investment in physical capital. This can be seen directly in the form of higher incomes earned because of higher productivity of the more educated or the better trained persons, as well as the higher productivity of healthier people.

India's Green Revolution is a dramatic example of how the input of greater knowledge in the form of improved production technologies can rapidly increase the productivity of scarce land resources. India's IT revolution is a striking instance of how the importance of human capital has come to acquire a higher position than that of material, plant and machinery.

***Source***: Planning Commission, Govt. of India.






2
అధ్యాయం

# ఒక వనరుగా ప్రజలు

## పర్యావలోకనం

'ఒక వనరుగా ప్రజలు' అనే ఈ అధ్యాయం జనాభాను భారంగా కాక ఆర్థిక వ్యవస్థకు ఒక విలువైన వనరుగా వివరించే ప్రయత్నం చేస్తుంది. విద్య, శిక్షణ, వైద్య సంరక్షణ రూపంలో పెట్టుబడి పెట్టినపుడు జనాభా 'మానవ మూలధనం'గా మారుతుంది. వాస్తవానికి మానవ మూలధనమనేది వారిలో నిబిడీకృతమై ఉన్న నైపుణ్యము, ఉత్పాదక జ్ఞానముల నిక్షేపం.

'ఒక వనరుగా ప్రజలు' అని అనడం ఒక దేశంలోని శ్రామిక ప్రజలను వారిలో గల ఉత్పాదక సామర్థ్యాలు, నైపుణ్యాల పరంగా సూచించే ఒక విధానం. ఈ ఉత్పాదక అంశం వైపు నుండి జనాభాను పరిశీలించడమనేది స్థూల జాతీయోత్పత్తికి దోహదపడగల జనాభా యొక్క సామర్థ్యాన్ని నొక్కి చెబుతుంది. ఇతర వనరుల మాదిరిగానే జనాభా కూడా ఒక వనరు – 'మానవ వనరు'. ఆహారం, విద్య, ఆరోగ్య సౌకర్యాలను అందించడంలో సమస్యలు ఎదురవుతాయనే ప్రతికూల పార్శ్వాన్ని మాత్రమే మనం పరిగణనలోకి తీసుకున్నప్పుడు అధిక జనాభా యొక్క సానుకూల పార్శ్వాన్ని తరచుగా విస్మరిస్తాము. ఉన్న మానవ వనరులు విద్య, ఆరోగ్యం ద్వారా మరింతగా అభివృద్ధి చెందితే, దానిని మనం 'మానవ మూలధన నిర్మాణం' గా పిలుస్తాము. ఇది 'భౌతిక మూలధన నిర్మాణం' వలే దేశ ఉత్పాదక శక్తికి దోహదపడుతుంది.

మానవ మూలధనంలో పెట్టుబడి (విద్య, శిక్షణ, వైద్య సంరక్షణ ద్వారా) భౌతిక మూలధనంలో పెట్టుబడి వలెనే ఫలితాన్ని ఇస్తుంది. ఉన్నత విద్యావంతులైన లేదా మెరుగైన శిక్షణ పొందిన వ్యక్తులు, అదే విధంగా ఆరోగ్యవంతమైన వ్యక్తుల యొక్క అధిక ఉత్పాదకత వలన వచ్చే అధిక ఆదాయాల రూపంలో దీనిని ప్రత్యక్షంగా చూడవచ్చు.

అభివృద్ధి చెందిన ఉత్పత్తి సాధనాల (సాంకేతిక) రూపంలో ఉన్నతమైన జ్ఞానాన్ని ఉత్పాదకంగా వాడటం ద్వారా కొరతగా ఉన్న భూవనరుల ఉత్పాదకతను త్వరితగతిన ఎలా పెంచవచ్చు అనేదానికి భారతదేశ హరిత విప్లవం ఒక నాటకీయ ఉదాహరణ. వస్తువులు, పరిశ్రమలు మరియు యంత్రాల కంటే మానవ మూలధనం యొక్క ప్రాముఖ్యత ఒక ఉన్నత స్థానాన్ని ఎలా సంతరించుకొన్నదనే దానికి భారతదేశ సమాచార సాంకేతిక విప్లవం ఒక అద్భుతమైన ఉదాహరణ.

***మూలం:*** ప్రణాళికా సంఘం, భారత ప్రభుత్వం.












Picture 2.1

**Let's Discuss**

- Looking at the photograph can you explain how a doctor, teacher, engineer and a tailor are an asset to the economy?

Not only do the more educated and the healthier people gain through higher incomes, society also gains in other indirect ways because the advantages of a more educated or a healthier population spreads to those also who themselves were not directly educated or given health care. In fact, human capital is in one way superior to other resources like land and physical capital: human resource can make use of land and capital. Land and capital cannot become useful on its own!

For many decades in India, a large population has been considered a liability rather than an asset. But a large population need not be a burden for the economy. It can be turned into a productive asset by investment in human capital (for example, by spending resources on education and health for all, training of industrial and agricultural workers in the use of modern technology, useful scientific researches and so on).

The two following cases illustrate how people can try to become a more productive resource:

### Story of Sakal

There were two friends Vilas and Sakal living in the same village Semapur. Sakal was a twelve-year-old boy. His mother Sheela looked after domestic chores. His father Buta Chaudhary worked in an agricultural field. Sakal helped his mother in domestic chores. He also looked after his younger brother Jeetu and sister Seetu. His uncle Shyam had passed the matriculation examination, but, was sitting idle in the house as he had no job. Buta and Sheela were eager to teach Sakal. They forced him to join the village school which he soon joined. He started studying and completed his higher secondary examination. His father persuaded him to continue his studies. He raised a loan for Sakal to study a vocational course in computers. Sakal was meritorious and interested in studies from the beginning. With great vigour and enthusiasm he completed his course. After some time he got a job in a private firm. He even designed a new kind of software. This software helped him increase the sale of the firm. His boss acknowledged his services and rewarded him with a promotion.




చిత్రం 2.1

### మనం చర్చిద్దాం:

- పై చిత్రాన్ని గమనించడం ద్వారా ఒక వైద్యుడు, ఉపాధ్యాయుడు, ఇంజనీరు మరియు దర్జీ ఆర్థిక వ్యవస్థకు ఏ విధంగా 'ఆస్తి' అవుతారో మీరు వివరించగలరా?

అధిక ఆదాయాల ద్వారా ఉన్నత విద్యావంతులు, ఆరోగ్యవంతులు లాభపడటమే గాదు, ఇతర పరోక్ష మార్గాల్లో సమాజం కూడా లాభపడుతుంది. ఎందుకంటే ఉన్నత విద్యావంతులు లేదా ఆరోగ్యవంతులైన జనాభా వలన కలిగే ప్రయోజనాలు ప్రత్యక్షంగా విద్యను పొందని వారికి లేదా ఆరోగ్య సంరక్షణ పొందని వారికి కూడా వ్యాపిస్తాయి. వాస్తవానికి, భూమి, భౌతిక మూలధనం వంటి ఇతర వనరుల కంటే మానవ మూలధనం ఒక విధంగా ఉన్నతమైనది: మానవులు భూమిని, మూలధనాన్ని ఉపయోగించుకోగలరు. కానీ భూమి, మూలధనం తమంతట తాముగా ఉపయోగపడలేవు!

భారతదేశంలో అనేక దశాబ్దాలుగా, అధిక జనాభాను 'ఆస్తి'గా కాకుండా భారంగా పరిగణిస్తున్నారు. అయితే అధిక జనాభా ఆర్థిక వ్యవస్థకు భారం కానవసరం లేదు. మానవ మూలధనంలో పెట్టుబడి పెట్టడం ద్వారా దీనిని ఉత్పాదక వనరుగా మార్చవచ్చు (ఉదాహరణకు వనరులను అందరికీ విద్య, ఆరోగ్యం అందించడం మీద, పారిశ్రామిక, వ్యవసాయ కార్మికులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంలో శిక్షణనివ్వడం మీద, ఉపయోగకరమైన శాస్త్రీయ పరిశోధనలు మొదలైన వాటి మీద వెచ్చించడం).

ఈ కింది రెండు వృత్తాంతాలు ప్రజలు మరింత ఉత్పాదక వనరుగా మారడానికి ఎలా ప్రయత్నించవచ్చో వివరిస్తాయి:

### సకల్ కథ

సేమాపూర్ అనే ఊరిలో విలాస్, సకల్ అనే ఇద్దరు స్నేహితులు నివసించేవారు. సకల్‌కి పన్నెండేళ్ళు. అతని తల్లి షీలా ఇంటి పనులు చూసుకునేది. అతని తండ్రి బూటా చౌదరి పొలంలో పనిచేసేవాడు. సకల్ తన తల్లికి ఇంటి పనుల్లో సహాయం చేయడంతో పాటు తన తమ్ముడు జీతు, చెల్లెలు సీతులను కూడా చూసుకునేవాడు. అతని మేనమామ శ్యామ్ మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు, కాని అతనికి ఉద్యోగం లేకపోవడంతో ఇంట్లో పనిలేకుండా కూర్చున్నాడు. బూటా, షీలాలు సకల్‌కి చదువు చెప్పించాలని ఆతృతగా ఉన్నారు. ఊళ్ళోని పాఠశాలలో చేరమని అతనిని బలవంతం చేయగా అతను వెంటనే దానిలో చేరాడు. అతను చదవడం ప్రారంభించి మాధ్యమికోన్నత పరీక్ష పూర్తి చేశాడు. అతను చదువు కొనసాగించేలా అతని తండ్రి ఒప్పించాడు. కంప్యూటర్ కోర్సులో వృత్తి విద్యను అభ్యసించడానికి సకల్ కోసం అతను కొంత అప్పు చేశాడు. సకల్‌కు మొదటి నుంచీ చదువుపై ఆసక్తి, ప్రతిభ ఉంది. గొప్ప శక్తితో, ఉత్సాహంతో అతను తన కోర్సును పూర్తి చేశాడు. కొంతకాలం తర్వాత ఓ ప్రైవేట్ కంపెనీలో అతను ఉద్యోగం పొందాడు. అతను ఓ కొత్త రకమైన సాఫ్ట్‌వేర్‌ను కూడా రూపొందించాడు. ఈ సాఫ్ట్‌వేర్ సంస్థ యొక్క అమ్మకాలను పెంచడానికి అతనికి సహాయపడింది. అతని సేవలను అతని యాజమాని గుర్తించి అతనికి పదోన్నతిని బహుమతిగా ఇచ్చాడు.



**Picture 2.2** *Stories of Vilas and Sakal*

### Story of Vilas

Vilas was an eleven-year old boy residing in the same village as Sakal. Vilas's father Mahesh was a fisherman. His father passed away when he was only two years old. His mother Geeta sold fish to earn money to feed the family. She bought fish from the landowner's pond and sold it in the nearby *mandi*. She could earn only Rs 150 a day by selling fish. Vilas became a patient of arthritis. His mother could not afford to take him to the doctor. He could not go to school either. He was not interested in studies. He helped his mother in cooking and also looked after his younger brother Mohan. After some time his mother fell sick and there was no one to look after her. There was no one in the family to support them. Vilas, too, was forced to sell fish in the same village. He like his mother earned only a meagre income.

### Let's Discuss

- Do you notice any difference between the two friends? What are those?

### Activity

Visit a nearby village or a slum area and write down a case study of a boy or girl of your age facing the same condition as Vilas or Sakal.

In the two case studies we saw Sakal went to school and Vilas did not go. Sakal was physically strong and healthy. There was no need for him to visit the doctor frequently. Vilas was a patient of arthritis. He lacked the means to visit the doctor. Sakal acquired a degree in computer programming. Sakal found a job in a private firm while Vilas continued with the same work as his mother. He earned a meagre income like his mother to support a family.

In the case of Sakal, several years of education added to the quality of labour. This enhanced his total productivity. Total productivity adds to the growth of the economy. This in turn pays an



*చిత్రం 2.2 విలాస్, సకల్‌ల కథలు*

### విలాస్ కథ

సకల్ లాగానే పదకొండేళ్ల విలాస్ అనే బాలుడు కూడా అదే ఊరిలో నివసిస్తున్నాడు. విలాస్ తండ్రి మహేష్ ఒక మత్స్యకారుడు. అతనికి రెండేళ్ళ వయస్సు ఉన్నపుడు అతని తండ్రి చనిపోయాడు. కుటుంబాన్ని పోషించడానికి కావలసిన డబ్బు సంపాదించడానికి అతని తల్లి గీత చేపలు అమ్మేది. యజమాని చెరువు దగ్గర చేపలు కొని దగ్గరలోని మండీలో అమ్మేది. చేపలు అమ్మడం ద్వారా రోజుకు రూ. 150 మాత్రమే సంపాదించగలిగేది. విలాస్ కీళ్లనొప్పుల వ్యాధి బారిన పడ్డాడు. అతడిని వైద్యుడి దగ్గరకు తీసుకెళ్ళే స్థోమత అతని తల్లికి లేదు. అతను పాఠశాలకు కూడా వెళ్ళలేకపోయాడు. అతను చదువు పట్ల ఆసక్తి చూపలేదు. వంట చేయడంలో అతని తల్లికి సహాయం చేసేవాడు. అతని తమ్ముడు మోహన్‌ని చూసుకోనేవాడు. కొన్నాళ్ళకు అతని తల్లి అనారోగ్యం పాలయింది. ఆమెను చూసుకోడానికి ఎవరూ లేరు. వారికి సహాయాన్ని అందించడానికి (ఆ కుటుంబం)లో ఇంకెవరూ లేరు. చివరకు విలాస్ కూడా అదే ఊరిలో చేపలు అమ్ముకోవలసివచ్చింది. అతను కూడా తల్లి లాగే అతి తక్కువ ఆదాయం సంపాదించేవాడు.

### మనం చర్చిద్దాం

- ఇద్దరు స్నేహితుల మధ్య మీరేవైనా తేడాలు గమనించారా? అవి ఏవి?

### కృత్యం

మీ సమీపంలో ఒక గ్రామం లేదా ఒక మురికివాడ ప్రాంతాన్ని సందర్శించండి. విలాస్ లేదా సకల్ వంటి పరిస్థితిని ఎదుర్కొంటున్న మీ వయస్సు అబ్బాయి లేదా అమ్మాయి యొక్క 'కేస్–స్టడీ'ని రాయండి.

ఈ రెండు కేస్ స్టడీలలో సకల్ బడికి వెళ్లడం, విలాస్ వెళ్లకపోవడం మనం చూశాం. సకల్ శారీరకంగా బలంగా, ఆరోగ్యంగా ఉండేవాడు. అతనికి తరచుగా వైద్యుడిని కలవాల్సిన అవసరం ఉండేది కాదు. విలాస్ కీళ్లనొప్పుల రోగి. కానీ వైద్యుని వద్దకు వెళ్లే స్తోమత తనకు లేకపోయింది. సకల్ కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌లో పట్టా పొందాడు. సకల్ ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం సంపాదించగా, విలాస్ తన తల్లి చేసిన పనినే కొనసాగించాడు. అతని తల్లి లాగానే కుటుంబ పోషణ కోసం కొద్దిపాటి ఆదాయమే అతను సంపాదించాడు.

సకల్ విషయానికొస్తే, అనేక సంవత్సరాలు విద్య అతని శ్రమ యొక్క నాణ్యతని పెంచింది. ఇది అతని మొత్తం ఉత్పాదకతను పెంచింది. మొత్తం ఉత్పాదకత ఆర్థిక వ్యవస్థ వృద్ధికి తోడ్పడుతుంది. ఇది తిరిగి

individual through salary or in some other form of his choice. In case of Vilas, there could not be any education or health care in the early part of his life. He spends his life selling fish like his mother. Henceforth, he draws the same salary of unskilled labourer as his mother.

Investment in human resource (via education and medical care) can give high rates of return in future. This investment on people is the same as investment in land and capital.

A child, too, with investments made on her education and health, can yield a high return in future in the form of higher earnings and greater contribution to the society. Educated parents are found to invest more heavily on the education of their child. This is because they have realised the importance of education for themselves. They are also conscious of proper nutrition and hygiene. They accordingly look after their children's needs for education at school and good health. A virtuous cycle is, thus, created in this case. In contrast, a vicious cycle may be created by disadvantaged parents, who themselves uneducated and lacking in hygiene, keep their children in a similarly disadvantaged state.

Countries, like Japan, have invested in human resource. They did not have any natural resource. These countries are developed/rich. They import the natural resource needed in their country. How did they become rich/developed? They have invested on people, especially in the field of education and health. These people have made efficient use of other resources, like land and capital. Efficiency and the technology evolved by people have made these countries rich/developed.

## Economic Activities by Men and Women

Like Vilas and Sakal, people have been engaged in various activities. We saw that Vilas sold fish and Sakal got a job in the firm. The various activities have been classified into three main sectors i.e., primary, secondary and tertiary. Primary sector includes agriculture, forestry, animal husbandry, fishing, poultry farming, mining and quarrying. Manufacturing is included in the secondary sector. Trade, transport, communication, banking, education, health, tourism, services, insurance, etc. are included in the tertiary sector. The activities in this sector result in the production of goods and services. These activities add value to the national income. These activities are called economic activities. Economic activities have two parts — market activities and non-market activities. Market activities involve remuneration to anyone who performs i.e., activity performed for pay or profit. These include production of goods or services, including government service. Non-market activities are the production for self-consumption. These can be



**Picture 2.3** *Based on the picture can you classify these activities into three sectors?*

వేతనం రూపంలో గానీ, లేక ఎంచుకున్న ఇతర మార్గాలలో గానీ ఒక వ్యక్తికి తోడ్పడుతుంది. విలాస్ విషయానికొస్తే, అతని జీవిత తొలి భాగంలో ఎలాంటి విద్య లేదా ఆరోగ్య సంరక్షణ లేదు. తన తల్లిలాగే చేపలు అమ్ముతూ జీవితాన్ని గడిపాడు. అతని తల్లి లాగే నైపుణ్యం లేని కార్మికుడికి వచ్చే వేతనమే తీసుకోసాగాడు.

మానవ వనరులపై పెట్టుబడి (విద్య మరియు వైద్య సంరక్షణ ద్వారా) భవిష్యత్తులో అధిక రాబడిని ఇస్తుంది. జనాభాపై పెట్టే ఈ పెట్టుబడి భూమి మీద, మూలధనం మీద పెట్టేదానితో సమానం.

ఒక బిడ్డ కూడా తన విద్య, ఆరోగ్యంపై పెట్టిన పెట్టుబడులతో భవిష్యత్తులో అధిక ఆదాయాలు మరియు సమాజానికి ఎక్కువ తోడ్పాటునందించే రూపంలో ఎక్కువ ఫలితాలను అందించగలదు. విద్యావంతులైన తల్లిదండ్రులు తమ పిల్లల చదువులపై ఎక్కువ పెట్టుబడి పెడుతున్నారు. ఇందుకు కారణం విద్య యొక్క ప్రాముఖ్యతను వారు స్వయంగా గ్రహించడమే. వారికి సరైన పోషకాహారం, పరిశుభ్రత గురించిన అవగాహన కూడా ఉంటోంది. తదనుగుణంగా తమ పిల్లల పాఠశాల విద్యావసరాల పట్ల, ఆరోగ్యావసరాల పట్ల వారు శ్రద్ధ వహిస్తున్నారు. ఈ విధంగా వీరి విషయంలో ఒక 'లాభదాయక వలయం'(virtuous cycle)ను ఏర్పరుస్తున్నారు. దీనికి విరుద్ధంగా, విద్యావంతులు కాని, పరిశుభ్రత పట్ల అవగాహన లేని ప్రతికూల వర్గాల తల్లిదండ్రులు ఒక 'నష్టదాయక వలయం' (vicious cycle)ను ఏర్పరచవచ్చు. తద్వారా వారి పిల్లలను వారి లాగే 'ప్రతికూల స్థితి' లోనే మిగల్చవచ్చు.

జపాన్ వంటి దేశాలు మానవ వనరులపై పెట్టుబడులు పెట్టాయి. ఆ దేశాలకు సహజ వనరులేవీ లేవు. అయినా అవి అభివృద్ధి చెందిన / సంపన్న దేశాలు. తమకు అవసరమైన సహజ వనరులను ఆ దేశాలు దిగుమతి చేసుకుంటాయి. అవి ఎలా ధనిక / అభివృద్ధి చెందిన దేశాలుగా మారాయి? ప్రజలపై, ముఖ్యంగా విద్య, ఆరోగ్య రంగాలలో అవి పెట్టుబడులు పెట్టాయి. ఈ ప్రజలు భూమి, మూలధనం వంటి ఇతర వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకున్నారు. ప్రజల యొక్క ఈ సమర్థత మరియు సాంకేతికత వలన ఈ దేశాలు ధనిక/అభివృద్ధి చెందిన దేశాలుగా మారాయి.

## పురుషులు, మహిళల ఆర్థిక కార్యకలాపాలు

విలాస్, సకల్‌ల మాదిరిగానే ప్రజలు వివిధ కార్యకలాపాలలో నిమగ్నమై ఉంటారు. విలాస్ చేపలు అమ్మడం, సకల్ ఒక సంస్థలో ఉద్యోగం పొందడం మనం చూశాం. వివిధ రకాల కార్యకలాపాలను మూడు ప్రధాన రంగాలుగా వర్గీకరించారు. అవి ప్రాథమిక, ద్వితీయ మరియు తృతీయ రంగాలు. ప్రాథమిక రంగంలో వ్యవసాయం, అడవులు, పశుపోషణ, చేపలు పట్టడం, కోళ్ల పెంపకం, గనుల తవ్వకం వంటి కార్యకలాపాలు ఉన్నాయి. ద్వితీయ రంగంలో నిర్మాణ/తయారీ కార్యకలాపాలు ఉన్నాయి. తృతీయ రంగంలో వాణిజ్యం, రవాణా, ప్రసారం, బ్యాంకింగ్, విద్య, ఆరోగ్యం, పర్యాటకం, సేవలు, భీమా మొదలైన అంశాలు ఉన్నాయి. ఈ రంగంలోని కార్యకలాపాలు వస్తువులు మరియు సేవలను ఉత్పత్తి చేస్తాయి. ఈ కార్యకలాపాలు జాతీయ ఆదాయానికి విలువను జోడిస్తాయి. ఈ కార్యకలాపాలను ఆర్థిక కార్యకలాపాలు అంటారు. ఆర్థిక కార్యకలాపాలు రెండు భాగాలను కలిగి ఉంటాయి. అవి – మార్కెట్ కార్యకలాపాలు, మార్కెటేతర కార్యకలాపాలు. మార్కెట్ కార్యకలాపాలను నిర్వహించే ఎవరికైనా పారితోషికం ఉంటుంది. అంటే ఇవి వేతనం కోసం లేదా లాభం కోసం చేసే పనులు. వీటిలో ప్రభుత్వ సేవలతో సహా వస్తువులు లేదా సేవల ఉత్పత్తి ఉంటుంది. మార్కెటేతర కార్యకలాపాలు స్వీయ వినియోగం కోసం చేసే ఉత్పత్తికి సంబంధించినవి.



**చిత్రం 2.3** *చిత్రం ఆధారంగా ఈ కార్యకలాపాలను మూడు రంగాలుగా వర్గీకరించగలరా?*

consumption and processing of primary product and own account production of fixed assets.

> **Activity**
>
> Visit a village or colony located near to your residential area and note down the various activities undertaken by the people of that village or colony.
>
> If this is not possible, ask your neighbour what is their profession? In which of the three sectors will you categorise their work?
>
> Say whether these activities are economic or non-economic activities:
>
> Vilas sells fish in the village market.
> Vilas cooks food for his family.
> Sakal works in the private firm.
> Sakal looks after his younger brother and sister.

Due to historical and cultural reasons there is a division of labour between men and women in the family. Women generally look after domestic chores and men work in the fields. Sakal's mother Sheela cooks food, cleans utensils, washes clothes, cleans the house and looks after her children. Sakal's father Buta cultivates the field, sells the produce in the market and earns money for the family.

Sheela is not paid for the services delivered for upbringing of the family. Buta earns money, which he spends on rearing his family. Women are not paid for their service delivered in the family. The household work done by women is not recognised in the National Income.

Geeta, mother of Vilas, earned an income by selling fish. Thus women are paid for their work when they enter the labour market. Their earning like that of their male counterpart is determined on the basis of education and skill. Education helps individual to make better use of the economic opportunities available before him. Education and skill are the major determinants of the earning of any individual in the market. A majority of women have meagre education and low skill formation. Women are paid low compared to men. Most women work where job security is not there. Various activities relating to legal protection is meagre. Employment in this sector is characterised by irregular and low income. In this sector there is an absence of basic facilities like maternity leave, childcare and other social security systems. However, women with high education and skill formation are paid at par with the men. Among the organised sector, teaching and medicine attract them the most. Some women have entered administrative and other services including job, that need high levels of scientific and technological competence. Ask your sister or your classmate what she would like to take up as a career?

## Quality of Population

The quality of population depends upon the literacy rate, health of a person indicated by life expectancy and skill formation acquired by the people of the country. The quality of the poulation ultimately decides the growth rate of the country. Literate and healthy population are an asset.

### Education

Sakal's education in the initial years of his life bore him the fruits in the later years in terms of a good job and salary. We saw education was an important input for the growth of Sakal. It opened new horizon for him, provided new aspiration and developed values of life. Not only for Sakal, education contributes towards the growth of society also. It enhances the



ఇవి ప్రాథమిక ఉత్పత్తుల వినియోగం, ప్రాసెస్ చేయడం మరియు ప్రభుత్వం తన సొంత వినియోగం కోసం నిర్మించుకున్న స్థిరాస్తుల ఉత్పత్తి కావచ్చు.

**కృత్యం**

మీ నివాస ప్రాంతానికి సమీపంలో ఉన్న గ్రామం లేదా కాలనీని సందర్శించండి. అక్కడి ప్రజలు చేపట్టిన వివిధ కార్యకలాపాలను నమోదు చేయండి.

ఇది సాధ్యం కాకపోతే, మీ పొరుగువారి వృత్తి ఏమిటో అడగండి. వారు చేసే పనిని ఈ మూడు రంగాలలో దేని కిందకి మీరు వర్గీకరిస్తారు?

ఈ కింది కార్యకలాపాలు ఆర్థిక కార్యకలాపాలా లేక ఆర్థికేతర కార్యకలాపాలా?

విలాస్ గ్రామ మార్కెట్‌లో చేపలను విక్రయిస్తాడు.

విలాస్ తన కుటుంబం కోసం ఆహారం వండుతాడు.

సకల్ ప్రైవేట్ సంస్థలో పనిచేస్తాడు.

సకల్ తన తమ్ముడిని, చెల్లిని చూసుకుంటాడు.

చారిత్రక, సాంస్కృతిక కారణాల వల్ల కుటుంబాలలో స్త్రీ పురుషుల మధ్య శ్రమ విభజన ఉంది. మహిళలు సాధారణంగా ఇంటి పనులను చూసుకుంటారు, పురుషులు పొలాల్లో పని చేస్తారు. సకల్ తల్లి షీలా వంట చేస్తుంది, అంట్లు కడుగుతుంది, బట్టలు ఉతుకుతుంది, ఇల్లు శుభ్రం చేస్తుంది మరియు పిల్లలను చూసుకుంటుంది. సకల్ తండ్రి బూటా వ్యవసాయం చేస్తాడు. పండించిన ఉత్పత్తులను మార్కెట్లో అమ్మి కుటుంబం కోసం డబ్బు సంపాదిస్తాడు.

కుటుంబ పోషణ కోసం అందించిన సేవలకు షీలాకు వేతనమేమీ ఉండదు. బూటా డబ్బు సంపాదిస్తాడు. దానిని అతను కుటుంబం మీద ఖర్చు చేస్తాడు. కుటుంబంలో తామందించే సేవలకు మహిళలకు చెల్లింపులేమీ ఉండవు. మహిళలు చేసే ఇంటి పనికి జాతీయాదాయంలో గుర్తింపు లేదు.

విలాస్ తల్లి గీత చేపలు అమ్మి ఆదాయం పొందేది. ఈ విధంగా మహిళలు శ్రామిక మార్కెట్ లోనికి ప్రవేశించినప్పుడు వారు చేసిన పనికి చెల్లింపులు ఉంటాయి. వారితో పాటు పని చేసే పురుషుల మాదిరిగానే వారి సంపాదనను కూడా విద్య, నైపుణ్యాల ఆధారంగా నిర్ణయిస్తారు.

విద్య అనేది వ్యక్తి తన ముందు అందుబాటులో ఉన్న ఆర్థిక అవకాశాలను బాగా ఉపయోగించుకోవడానికి సహాయపడుతుంది. విద్య, నైపుణ్యం అనేవి మార్కెట్‌లోని ఏ వ్యక్తి యొక్క సంపాదననైనా నిర్ణయించే ప్రధాన కారకాలు. అధికశాతం స్త్రీలు స్వల్ప విద్యను, తక్కువ నైపుణ్య నిర్మాణాలను కలిగి ఉన్నారు. పురుషులతో పోలిస్తే మహిళలకు తక్కువ వేతనం చెల్లిస్తున్నారు. చాలా మంది మహిళలు ఉద్యోగ భద్రత లేని చోట పనిచేస్తున్నారు. చట్టపరమైన రక్షణకు సంబంధించిన వివిధ కార్యకలాపాలు అంతంత మాత్రమే. ఈ రంగంలో ఉపాధి క్రమ రహితం, తక్కువ ఆదాయ లక్షణాలను కలిగి ఉంటుంది. ప్రసూతి సెలవులు, పిల్లల సంరక్షణ, ఇతర సామాజిక భద్రతా వ్యవస్థల వంటి ప్రాథమిక సౌకర్యాలు ఈ రంగంలో ఉండవు. అయితే, ఉన్నత విద్య, నైపుణ్యం కలిగిన స్త్రీలు పురుషులతో సమానంగా వేతనాలను పొందుతున్నారు. సంఘటిత రంగంలోని బోధన, వైద్య వృత్తులు వారిని ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి. కొంతమంది మహిళలు పరిపాలన లోకి, ఉన్నత స్థాయి శాస్త్రీయ, సాంకేతిక నైపుణ్యాలు అవసరమయ్యే ఉద్యోగాలతో సహా ఇతర సేవలలోకి ప్రవేశించారు.

మీ సోదరిని లేదా క్లాస్‌మేట్‌ని తను దేనిని వృత్తిగా చేపట్టదలుచుకుంటున్నదో అడగండి.

## *జనాభా నాణ్యత*

జనాభా నాణ్యత అనేది అక్షరాస్యతారేటు మీద, ఆయుః ప్రమాణం చేత వ్యక్తమయ్యే వ్యక్తి ఆరోగ్యం మీద, దేశ ప్రజలు గడించిన నైపుణ్యాల మీద ఆధారపడి ఉంటుంది. జనాభా నాణ్యత అంతిమంగా దేశ వృద్ధి రేటును నిర్ణయిస్తుంది. అక్షరాస్యులైన, ఆరోగ్యకరమైన జనాభాను ఒక 'ఆస్తి'గా చెప్పవచ్చు.

### విద్య

సకల్ తన జీవిత ప్రారంభ సంవత్సరాల్లో పొందిన విద్య తర్వాతి సంవత్సరాల్లో అతనికి మంచి ఉద్యోగం, వేతనం రూపంలో ఫలాలను అందించింది. సకల్ వృద్ధికి విద్య ఒక ముఖ్యమైన ఉత్పాదకంగా పనిచేయడం మనం చూశాము. ఇది అతనికి కొత్త ప్రపంచాన్ని పరిచయం చేసింది. కొత్త ఆకాంక్షలను కల్పించింది. జీవిత విలువలను మెరుగు పరిచింది. ఒక్క సకల్‌కే కాదు, మొత్తం సమాజాభివృద్ధికీ విద్య తోడ్పడుతుంది. ఇది





Picture 2.4 *School children*

national income, cultural richness and increases the efficiency of governance. There is a provision made for providing universal access, retention and quality in

...human being is a positive asset and a precious national resource which needs to be cherished, nurtured and developed with tenderness and care, coupled with dynamism. Each individual's growth presents a different range of problems and requirements. ... The catalytic action of education in this complex and dynamic growth process needs to be planned meticulously and executed with great sensitivity.

***Source***: National Education Policy, 1986.

**Graph 2.1:** Trends in Literacy Rates In Post-Independent India




***Source***: Census of India, Office of Registrar General, India, 2021 (censusofindia2021.com/literacy-rate-of-India)

elementary education with a special emphasis on girls. There is also an establishment of pace setting of schools like Navodaya Vidyalaya in each district. Vocational streams have been developed to equip large number of high school students with occupations related to knowledge and skills. The plan outlay on education has increased from Rs 151 crore in the first plan to Rs 99,300 crore in 2020–21. The expenditure on education as a percentage of GDP rose from 0.64% in 1951–52 to 3.1% in 2019–20 (B.E.) and has remained stagnant around 3% from past few years. The Budgetary Estimate

### Let's Discuss

Study the graph and answer the following questions:

1. Has the literacy rates of the population increased since 1951?
2. In which year India has the highest literacy rates?
3. Why literacy rate is high among the males of India?
4. Why are women less educated than men?
5. How would you calculate literacy rate in India?
6. What is your projection about India's literacy rate in 2025?



**చిత్రం 2.4** పాఠశాల పిల్లలు

జాతీయ ఆదాయాన్ని, సాంస్కృతిక సంపదను, పాలనా సామర్థ్యాన్ని పెంపొందిస్తుంది.

...మానవుడొక సానుకూల సంపద. అమూల్యమైన జాతీయ వనరు. ఇతనిని ఆదరించడం, పెంపొందించడం అవసరం. ఇతనిని చైతన్యంతో నింపి మృదువుగా, జాగ్రత్తగా అభివృద్ధి చేయాలి. ప్రతి వ్యక్తి యొక్క ఎదుగుదల వివిధ స్థాయిల సమస్యలతో, అవసరాలతో కూడి ఉంటుంది. ...ఈ సంక్లిష్టమైన, గతిశీలకమైన వృద్ధి ప్రక్రియలో విద్య యొక్క ప్రోత్సాహకర పాత్రను చాలా జాగ్రత్తగా రచించి, అత్యంత సున్నితంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది.

***ఆధారం:*** జాతీయ విద్యావిధానం, 1986.

**గ్రాఫ్ 2.1:** స్వాతంత్ర్యానంతర భారతదేశంలో అక్షరాస్యతా శాతాల ధోరణులు




***మూలం:*** Census of India, Office of Registrar General, India, 2021 (censusofindia2021.com/literacy-rate-of-India)

బాలికలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ ప్రాథమిక విద్యలో సార్వత్రిక అందుబాటు, నిలుపుదల, నాణ్యతలను అందించే ఏర్పాటు ఉంది. ప్రతి జిల్లాలో నవోదయ విద్యాలయ వంటి పాఠశాలలను వేగవంతంగా స్థాపించే ఏర్పాటు కూడా ఉంది. ఎక్కువ మంది ఉన్నత పాఠశాల విద్యార్థులకు వృత్తి పరమైన జ్ఞానం, నైపుణ్యాలు అందించడానికి వృత్తి విద్యా కోర్సులను అభివృద్ధి చేశారు. విద్యపై ప్రణాళికా వ్యయం మొదటి ప్రణాళికలో రూ. 151 కోట్లు ఉండగా 2020–21 నాటికి రూ.99,300 కోట్లకు పెరిగింది. స్థూల జాతీయోత్పత్తిలో విద్యపై వ్యయ శాతం 1951–52లో 0.64% ఉండగా అది 2019–20 (B.E.)లో 3.1%కి పెరిగింది. గత కొన్ని సంవత్సరాలుగా ఇది దాదాపు 3%తో స్థిరంగా ఉంది.

## మనం చర్చిద్దాం

గ్రాఫ్‌ను అధ్యయనం చేసి, ఈ క్రింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి:

1. 1951 నుండి జనాభా యొక్క అక్షరాస్యత శాతాలు పెరిగాయా?
2. భారతదేశంలో అత్యధిక అక్షరాస్యత రేటు ఏ సంవత్సరంలో ఉంది?
3. భారతదేశంలో అక్షరాస్యత రేటు పురుషులలో ఎందుకు ఎక్కువగా ఉంది?
4. పురుషుల కంటే స్త్రీలు తక్కువ విద్యావంతులుగా ఎందుకు ఉన్నారు?
5. భారతదేశంలో అక్షరాస్యత రేటును మీరెలా లెక్కిస్తారు?
6. 2025లో భారతదేశ అక్షరాస్యత రేటు గురించి మీ అంచనా ఏమిటి?



### Activity

Count the number of boys and girls studying in your school or in your neighbouring co-ed school.

Ask the school administrator to provide you with the data of boys and girls studying in the classroom. Study the difference if any and explain for reasons in the classroom.

as stated in the Budget Documents of Union State Governments, Reserve Bank of India, the expenditure on education as a percentage of GDP has declined to 2.8% in 2020–21 (B.E.) The literacy rates have increased from 18% in 1951 to 85% in 2018. Literacy is not only a right, it is also needed if the citizens are to perform their duties and enjoy their rights properly. However, a vast difference is noticed across different sections of the population. Literacy among males is nearly 16.1% higher than females and it is about 14.2% higher in urban areas as compared to rural areas. As per 2011 census, literacy rates varied from 94% in Kerala to 62% in Bihar. The primary school system (I–V) has expanded to over 7,78,842 lakh in 2019–20. Unfortunately, this huge expansion of schools has been diluted by the poor quality of schooling and high dropout rates. "*Sarva Siksha Abhiyan* is a significant step towards providing elementary education to all children in the age group of 6–14 years by 2010... It is a time-bound initiative of the Central government, in partnership with the States, the local government and the community for achieving the goal of universalisation of elementary education." Along with it, bridge courses and back-to-school camps have been initiated to increase the enrolment in elementary education. Mid-day meal scheme has been implemented to encourage attendance and retention of children and improve their nutritional status. These policies could add to the literate population of India.

The Gross Enrolment Ratio (GER) in higher education in the age group of 18 to 23 years is 27% in 2019–20, which would be broadly in line with world average. The strategy focuses on increasing access, quality, adoption of state-specific curriculum modification, vocationalisation and networking on the use of information technology. There is also focuse on distance education, convergence of formal, non-formal, distance and IT education institutions.

**Table 2.1:** Number of Institutions of Higher Education, Enrolment and Faculty

| Year | Number of Colleges | Number of Universities | Students | Teachers in Universities & Colleges |
|---|---|---|---|---|
| 1950 – 51 | 750 | 30 | 2,63,000 | 24,000 |
| 1990 – 91 | 7,346 | 177 | 49,25,000 | 2,72,000 |
| 1998 – 99 | 11,089 | 238 | 74,17,000 | 3,42,000 |
| 2010 – 11 | 33,023 | 523 | 186,70,050 | 8,16,966 |
| 2012 – 13 | 37,204 | 628 | 223,02,938 | 9,25,396 |
| 2014 – 15 | 40,760 | 711 | 265,85,437 | 12,61,350 |
| 2015 – 16 | 41,435 | 753 | 284,84,741 | 14,38,000 |
| 2016 – 17 | 42,338 | 795 | 294,27,158* | 14,70,190* |
| 2017–18 | 41,012 | 851 | 366,42,378 | 12,84,957 |
| 2018–19 | 39,931 | 993 | 37,399,388 | 14,16,299 |
| 2019–20 | 44,374 | 1,236 | 38,275,207 | 12,07,204 |

***Source***: UGC Annual Report 2019–20 and Selected Educational Statistics, Ministry of HRD. www.ugc.ac.in_Annual Report.2019–20.pdf

* *Provisional Data from All India Survey on Higher Education, 2017–18, 2018–19.*



**కృత్యం**

మీ పాఠశాలలో లేదా మీ పొరుగున ఉన్న కో-ఎడ్ పాఠశాలలో చదువుతున్న బాలురు, బాలికల సంఖ్యను లెక్కించండి.

తరగతి గదిలో చదువుతున్న బాలురు, బాలికల సమాచార వివరాలను ఇవ్వమని పాఠశాల నిర్వాహకుని కోరండి. తేడా ఏదైనా ఉంటే అధ్యయనం చేయండి. అందుకు గల కారణాలను తరగతి గదిలో వివరించండి.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క బడ్జెట్ పత్రాలలో పేర్కొన్న బడ్జెట్ అంచనా ప్రకారం, స్థూల జాతీయోత్పత్తిలో విద్యపై వ్యయ శాతం 2020-21 నాటికి 2.8%కి తగ్గింది (B.E.) అక్షరాస్యత శాతాలు 1951నాటి 18% నుండి 2018లో 85%కి పెరిగాయి. అక్షరాస్యత అనేది కేవలం ఒక హక్కు మాత్రమే కాదు. పౌరులు సక్రమంగా తమ విధులను నిర్వర్తించాలన్నా, తమ హక్కులను అనుభవించాలన్నా కూడా అది అవసరం. అయినప్పటికీ, జనాభాలోని వివిధ వర్గాల మధ్య దీనిలో భారీ వ్యత్యాసం కనపడుతుంది. స్త్రీల కంటే పురుషులలో అక్షరాస్యత దాదాపు 16.1% ఎక్కువగా ఉంది. గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లో 14.2% ఎక్కువగా ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం అక్షరాస్యత శాతాలు కేరళలో 94% నుండి బీహార్‌లో 62% వరకు వేరువేరుగా ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలలు (I-V) 2019-20 నాటికి 7,78,842 లక్షలకు విస్తరించాయి.

దురదృష్టవశాత్తూ పాఠశాలల యొక్క ఈ భారీ విస్తరణ పాఠశాల విద్యలోని నాణ్యతా లేమి, అధిక డ్రాపౌట్ రేట్ల కారణంగా నీరుగారిపోతున్నది. "2010 నాటికి 6-14 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలందరికీ ప్రాథమిక విద్యను అందించే వైపుగా సర్వ శిక్షా అభియాన్‌ను ప్రారంభించడం ఒక ముఖ్యమైన అడుగు. ...ఇది రాష్ట్రాలు, స్థానిక ప్రభుత్వాలతో పాటు సామాజిక భాగస్వామ్యంతో ప్రాథమిక విద్య యొక్క సార్వత్రికీకరణ లక్ష్యాన్ని సాధించడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ఒక కాలపరిమితితో కూడిన కార్యక్రమం." దీనితో పాటు, ప్రాథమిక విద్యలో నమోదును పెంచడానికి అనుసంధాన (బ్రిడ్జ్) కోర్సులు, 'తిరిగి బడికి' (బ్యాక్‌టు స్కూల్) క్యాంపులను ప్రారంభించారు. పిల్లల హాజరును, నిలుపుదలను ప్రోత్సహించడానికి, వారి పోషకాహార స్థితిని మెరుగుపరచడానికి మధ్యాహ్న భోజన పథకంను అమలు చేస్తున్నారు. ఈ విధానాలు భారతదేశంలోని అక్షరాస్యులైన జనాభాను పెంచగలుగుతాయి.

18 నుండి 23 సంవత్సరాల వయస్సులోని వారి యొక్క ఉన్నత విద్యలోని స్థూల నమోదు నిష్పత్తి 2019-20లో (GER) 27%గా ఉంది. ఇది దాదాపుగా ప్రపంచ సగటుకు సమానం. ఈ వ్యూహం ఉన్నత విద్యను ఎక్కువ మందికి అందుబాటులోకి తీసుకురావడంపైన, గుణాత్మకంగా తీర్చిదిద్దడంపైన దృష్టి పెడుతుంది. అలాగే ఉన్నత విద్యను రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా మార్చుకొని అమలుచేయడానికి వృత్తిపరం చేయడానికి, సమాచార-సాంకేతిక విజ్ఞానాన్ని ఉన్నత విద్యలో విస్తృతంగా వాడుకోవడం పైన కూడా దృష్టి కేంద్రీకరిస్తుంది. దీనితో పాటు దూర విద్య పైన, నియత, అనియత విద్యలను, దూర మరియు సమాచార-సాంకేతిక విద్యా సంస్థలను సమన్వయం చేయడం పైన దృష్టి సారిస్తుంది.

**పట్టిక 2.1:** ఉన్నత విద్యా సంస్థల సంఖ్య, నమోదు మరియు బోధనా సిబ్బంది

| సంవత్సరం | కళాశాలల సంఖ్య | విశ్వవిద్యాలయాల సంఖ్య | విద్యార్థులు | కళాశాలలు, విశ్వవిద్యాలయాలలోని ఉపాధ్యాయులు |
|---|---|---|---|---|
| 1950–51 | 750 | 30 | 2,63,000 | 24,000 |
| 1990–91 | 7,346 | 177 | 49,25,000 | 2,72,000 |
| 1998–99 | 11,089 | 238 | 74,17,000 | 3,42,000 |
| 2010–11 | 33,023 | 523 | 186,70,050 | 8,16,966 |
| 2012–13 | 37,204 | 628 | 223,02,938 | 9,25,396 |
| 2014–15 | 40,760 | 711 | 265,85,437 | 12,61,350 |
| 2015–16 | 41,435 | 753 | 284,84,741 | 14,38,000 |
| 2016–17 | 42,338 | 795 | 294,27,158* | 14,70,190* |
| 2017–18 | 41,012 | 851 | 366,42,378 | 12,84,957 |
| 2018–19 | 39,931 | 993 | 37,399,388 | 14,16,299 |
| 2019–20 | 44,374 | 1,236 | 38,275,207 | 12,07,204 |

*మూలం:* UGC Annual Report 2019–20 and Selected Educational Statistics, Ministry of HRD. www.ugc.ac.in_Annual Report.2019–20.pdf

* *Provisional Data from All India Survey on Higher Education, 2017–18, 2018–19.*

Over the past 60 years, there has been a significant growth in the number of university and institutions of higher learning in specialised areas. Let us read the table to see the increase in the number of college, universities, enrolment of students and recruitment of teachers from 1951 to 2019–20.

**Let's Discuss**

Discuss this table in the classroom and answer the following questions.

1. Is the increase in the number of colleges adequate to admit the increasing number of students?
2. Do you think we should have more number of universities?
3. What is the increase noticed among the teachers in the year 2015–16.
4. What is your idea about future colleges and universities?

## Health

Firm maximise profit: Do you think any firm would be induced to employ people who might not work efficiently as healthy workers because of ill health?

The health of a person helps him to realise his/her potential and the ability to fight illness. He/She will not be able to maximise his/her output to the overall growth of the organisation. Indeed; health is an indispensable basis for realising one's well-being. Henceforth, improvement in the health status of the population has been the priority of the country. Our national policy, too, aims at improving the accessibility of healthcare, family welfare and nutritional service with a special focus on the underprivileged segment of the population. Over the last five decades, India has built a vast healt infrastructure and has also developed the manpower required at primary, secondary and tertiary sector in government, as well as, in the private sector.




**Picture 2.5** *Children standing in queue for health check-up*

These measures, which have been adopted, have increased the life expectancy to over 69.4 years in 2016. *Infant mortality rate (IMR) has come down from 147 in 1951 to 36 in 2020. **Crude birth rates have dropped to 20.0 (2018) and ***death rates to 6.2 (2018) within the same duration of time. Increase in life expectancy and improvement in childcare are useful in assessing the future progress of the country. Increase in longevity of life is an indicator of good quality of life marked by self-confidence. Reduction in infant mortality involves the protection of children from infection, ensuring the nutrition of both the mother and the child, and childcare.

***Source***: National Health Profile, 2021 mohfw.gov.in (office of Registrar General & Census Commission, India MoHA (accessed on 29.09.2021)

**Let's Discuss**

Study Table 2.2 and answer the following questions.

1. What is the percentage increase in dispensaries from 1951 to 2020?
2. What is the percentage increase in doctors and nursing personnel from 1951 to 2020?

* *Infant mortality rate is the death of a child below one year of age.*

** *Birth rates is the number of babies born for every 1,000 people during a particular period of time.*

*** *Death rate is the number of people per 1,000 who die during a particular period of time.*

కొన్ని ప్రత్యేక విభాగాలలో విశేషంగా కృషి చేసే ఉన్నత విద్యా సంస్థల, విశ్వవిద్యాలయాల సంఖ్య గత 60 సంవత్సరాలలో విశేషంగా పెరుగుతూ ఉంది. 1951 నుండి 2019-20 వరకు కళాశాలలు, విశ్వవిద్యాలయాల సంఖ్యలోను, విద్యార్థుల నమోదు, ఉపాధ్యాయుల నియామకాల సంఖ్యలోను వచ్చిన పెరుగుదలను గమనించడానికి పట్టిక 2.1 ను మనం పరిశీలిద్దాం.

### మనం చర్చిద్దాం

తరగతి గదిలో పట్టికను చర్చించి క్రింది ప్రశ్నలకు సమాధానమివ్వండి.

1. కళాశాలల సంఖ్య లోని పెరుగుదల పెరుగుతున్న విద్యార్థుల సంఖ్యకు ప్రవేశం కల్పించడానికి సరిపోతుందా?
2. మనకు మరిన్ని విశ్వవిద్యాలయాలు ఉండాలని మీరు అనుకుంటున్నారా?
3. 2015-16 సంవత్సరంలో ఉపాధ్యాయులలో మీరు గమనించిన పెరుగుదల ఏమిటి?
4. భవిష్యత్తులో కళాశాలలు, విశ్వవిద్యాలయాల గురించి మీ అభిప్రాయం ఏమిటి?

### ఆరోగ్యం

సంస్థలు గరిష్ఠ లాభాల కోసం ప్రయత్నిస్తాయి: ఆరోగ్యవంతమైన కార్మికుల వలె సమర్థవంతంగా పని చేయలేని అనారోగ్యకరమైన వ్యక్తులను నియమించుకోవడానికి ఏదైనా సంస్థ ఇష్టపడుతుందని మీరు భావిస్తున్నారా?

ఒక వ్యక్తి ఆరోగ్యం అనేది అతనికి / ఆమెకు గల స్వాభావిక శక్తిని, అనారోగ్యంతో పోరాడే సామర్థ్యాన్ని తెలుసుకోవడానికి తనకు సహాయపడుతుంది.




**చిత్రం 2.5** *ఆరోగ్య పరీక్షల కోసం వరుసలో నిలబడి ఉన్న పిల్లలు*

అతను/ఆమె (ఆరోగ్యం సరిగా లేకపోతే) సంస్థ యొక్క మొత్తం పెరుగుదలకు తన వంతు పూర్తి ఉత్పాదకతను అందించలేరు. నిజానికి ఒక వ్యక్తి క్షేమంగా ఉన్నాడని గ్రహించేందుకు అతని ఆరోగ్యమనేది కీలకమైన ఆధారం. ఈకారణంగానే, ప్రజల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడం దేశ ప్రాధాన్యతగా మారింది. మన జాతీయ విధానం కూడా వెనుకబడిన వర్గాలకు చెందిన జనాభాపై ప్రత్యేక దృష్టిని సారిస్తూ ఆరోగ్య సంరక్షణ, కుటుంబ సంక్షేమం, పోషకాహార సేవల అందుబాటును మెరుగుపరచడాన్ని తన లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం గత ఐదు దశాబ్దాలుగా, ఆరోగ్య రంగంలో పెద్దఎత్తున మౌలిక సౌకర్యాలను కల్పించింది. ప్రభుత్వ రంగంలోనూ, అదే విధంగా ప్రైవేటు రంగంలోనూ ప్రాథమిక, ద్వితీయ తృతీయ రంగాలకు అవసరమైన మానవ వనరులను కూడా అభివృద్ధి చేసింది.

ఈ చర్యలు, 2016 నాటికి సగటు ఆయుర్దాయాన్ని 69.4 సంవత్సరాలకు పైగా పెంచాయి. 1951లో 147 గా ఉన్న *శిశు మరణాల రేటు (IMR) 2020 నాటికి 36కి తగ్గింది. అదే వ్యవధిలో **స్థూల జనన రేటు(crude birth rate) 20.0 (2018)కి, ***మరణాల రేటు 6.2 (2018)కి తగ్గాయి. ఆయుర్దాయంలో పెరుగుదల, పిల్లల సంరక్షణలో మెరుగుదల భవిష్యత్తులో దేశ పురోగతిని అంచనా వేయడానికి ఉపయోగపడతాయి. ఆయుర్దాయంలో పెరుగుదల ఆత్మవిశ్వాసంతో కూడిన మంచి నాణ్యత కలిగిన జీవితానికి సూచిక. పిల్లలను 'వ్యాధి సంక్రమణ' బారి నుండి రక్షించడం, తల్లీ బిడ్డలకు పోషకాహారాన్ని అందించడం, శిశు సంరక్షణకు హామీ ఇవ్వడం అనేవి 'శిశు మరణాల తగ్గుదల'లో ఇమిడి ఉంటాయి.

*మూలం:* National Health Profile, 2021 mohfw.gov.in (office of Registrar General & Census Commission, India MoHA (accessed on 29.09.2021)

### మనం చర్చిద్దాం

పట్టిక 2.2ని అధ్యయనం చేసి క్రింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

1. 1951 నుండి 2020 వరకు డిస్పెన్సరీలలో పెరుగుదల ఎంత శాతం ఉంది?
2. 1951 నుండి 2020 వరకు వైద్యులు, నర్సింగ్ సిబ్బంది ఎంత శాతం పెరిగారు?

* *శిశు మరణాల రేటు అనగా ఒక సంవత్సరం కంటే తక్కువ వయస్సులో మరణించే పిల్లల శాతం.*
** *జననాల రేటు అనేది ఒక నిర్దిష్ట కాలంలో ప్రతి 1,000 మంది జనాభాకు జన్మించిన శిశువుల సంఖ్య.*
*** *మరణాల రేటు అనేది ఒక నిర్దిష్ట కాలంలో ప్రతి 1,000 మంది వ్యక్తులలో మరణించే వారి సంఖ్య.*

**Table 2.2:** Health infrastructure over the years

| | 2014 | 2015 | 2016 | 2017 | 2018 | 2019 |
|---|---|---|---|---|---|---|
| SC/PHC/CHC | 182,709 | 184,359 | 185,933 | 187,505 | 189,784 | 1,78,548 |
| Dispensaries and Hospitals | 29,715 | 29,957 | 30,044 | 31,641 | 31,733 | 31,986 (under Ayush Management) |
| Beds (Govt.) | 675,779 | 754,724 | 6,34,879 | 710,761 | 713,986 | 818,396 |
| Registered Doctor in Medical Council | 36,355 | 41,711 | 44,934 | 43,581 | 22,567 (registered allopathic doctor at PHCs) | 29,799 (registered allopathic doctor at PHCs) |
| Nursing Personnel (ANM+RN&RM+LHV) | 2,621,981 | 2,639,229 | 2,778,248 | 2,878,182 | 2,966,375 | 12,01,393 (2020) |

**Abbreviation(s):** SC: Sub centre, PHC: Primary Health Centre, CHC: Community Health Centre. ANM: Auxiliary Nurse Hydrides, RN&RM: Registered Nurses & Registered Midwives, LHV: Lady Health Visitors.
**Source:** National Health Policy, 2016, 2017, 2018, 2020, Central Bureau of Health Intelligence, Ministry of Health and Family Welfare.

3. Do you think the increase in the number of doctors and nurses is adequate for India? If not, why?
4. What other facilities would you like to provide in a hospital?
5. Discuss about the hospital you have visited?
6. Can you draw a graph using this table.

There are many places in India which do not have even these basic facilities. There are only 542 medical colleges in the country and 313 dental colleges. Just four states, like Andhra Pradesh, Karnataka, Maharastra and Tamil Nadu have the maximum number of medical colleges.

**Activity**

Visit a nearby hospital, either government or private and note down the following details.

How many beds are there in the hospital you have visited?

How many doctors are there in the hospital?

How many nurses work in that hospital?

Besides, try to gather the following additional information:

How many hospitals are there in your locality?

How many dispensaries are there in your locality?

## Unemployment

Sakal's mother Sheela looked after the domestic chores, children and helped her husband Buta in the field. Sakal's brother, Jeetu, and sister, Seetu, spend their time playing and roaming. Can you call Sheela or Jeetu or Seetu unemployed? If not, why?

Unemployment is said to exist when people who are willing to work at the going wages cannot find jobs. Sheela is not interested in working outside her



**పట్టిక 2.2:** ఆయా సంవత్సరాలలో మౌలిక ఆరోగ్య సదుపాయాలు

| | 2014 | 2015 | 2016 | 2017 | 2018 | 2019 |
|---|---|---|---|---|---|---|
| H SC/PHC/CHC | 182,709 | 184,359 | 185,933 | 187,505 | 189,784 | 1,78,548 |
|  డిస్పెన్సరీలు, ఆసుపత్రులు | 29,715 | 29,957 | 30,044 | 31,641 | 31,733 | 31,986 (ఆయుష్ యాజమాన్యం కింద) |
|  పడకలు (ప్రభుత్వం) | 675,779 | 754,724 | 6,34,879 | 710,761 | 713,986 | 818,396 |
|  నమోదైన అల్లోపతి వైద్యులు | 36,355 | 41,711 | 44,934 | 43,581 | 22,567 (PHCలో నమోదైన అలోపతి డాక్టర్లు) | 29,799 (PHCలో నమోదైన అలోపతి డాక్టర్లు) |
|  నర్సులు (ANM+RN&RM+LHV) | 2,621,981 | 2,639,229 | 2,778,248 | 2,878,182 | 2,966,375 | 12,01,393 (2020) |

**సంక్షిప్తీకరణలు:** SC: సబ్ సెంటర్, PHC: ప్రైమరీ హెల్త్ సెంటర్(ప్రాథమిక ఆరోగ్య కేంద్రం), CHC: కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సామాజిక ఆరోగ్య కేంద్రం), ANM: ఆగ్జిలరీ నర్స్ హైడ్రైడ్స్, RN&RM: రిజిస్టరైన నర్సులు & రిజిస్టరైన మంత్రసానులు, LHV: లేడీ హెల్త్ విజిటర్స్ (మహిళా ఆరోగ్య సందర్శకులు)

***మూలం:*** National Health Policy, 2016, 2017, 2018, 2020, Central Bureau of Health Intelligence, Ministry of Health and Family Welfare.

3. డాక్టర్లు, నర్సుల సంఖ్యలోని పెరుగుదల భారతదేశానికి సరిపోతుందని మీరు భావిస్తున్నారా? లేకుంటే, ఎందుకో తెలపండి.
4. ఆసుపత్రిలో ఏ ఇతర సౌకర్యాలను కల్పించాలని మీరనుకుంటున్నారు?
5. మీరు సందర్శించిన ఆసుపత్రి గురించి చర్చించండి.
6. ఈ పట్టికను ఉపయోగించి మీరు ఒక గ్రాఫ్ గీయగలరా?

భారతదేశంలో ఈ కనీస సౌకర్యాలు కూడా లేని ప్రాంతాలు చాలా ఉన్నాయి. దేశంలో కేవలం 542 వైద్య కళాశాలలు, 313 దంత వైద్య కళాశాలలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు లాంటి నాలుగు రాష్ట్రాలు మాత్రమే అధిక సంఖ్యలో వైద్య కళాశాలలను కలిగి ఉన్నాయి

కృత్యం:

మీ సమీపంలోని ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆసుపత్రిని సందర్శించి క్రింది వివరాలను నమోదు చేయండి.

మీరు సందర్శించిన ఆసుపత్రిలో ఎన్ని పడకలు ఉన్నాయి?

ఆ ఆసుపత్రిలో ఎంత మంది వైద్యులు ఉన్నారు?

ఎంత మంది నర్సులు పనిచేస్తున్నారు?

వీటితోపాటు, కింది అదనపు సమాచారాన్ని కూడా సేకరించడానికి ప్రయత్నించండి:

మీ ప్రాంతంలో ఎన్ని ఆసుపత్రులు ఉన్నాయి?

మీ ప్రాంతంలో ఎన్ని డిస్పెన్సరీలు ఉన్నాయి?

## నిరుద్యోగం

సకల్ తల్లి షీలా ఇంటి పనులు చేసుకునేది, పిల్లలను చూసుకునేది, పొలంలో తన భర్త బూటాకు సహాయం చేసేది. సకల్ సోదరుడు జీతూ, సోదరి సీతూలు తమ సమయాన్ని ఆడుతూ పాడుతూ గడిపేవారు. మీరు షీలాను, లేదా జీతూను, లేదా సీతూను నిరుద్యోగులని అనగలరా? అనలేకపోతే, ఎందుకు?

అప్పుడున్న వేతనాలతో పనిచేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నప్పటికీ ఉద్యోగాలు దొరకపోతే నిరుద్యోగం ఉన్నట్లుగా చెప్పవచ్చు. షీలా తన ఇంటిని దాటి బయట పని చేయడానికి ఆసక్తిని చూపలేదు.



domestic domain. Jeetu and Seetu are too small to be counted in the work force population. Neither Jeetu, Seetu or Sheela can be counted as unemployed. The workforce population includes people from 15 years to 59 years. Sakal's brother and sister do not fall within this age group so they cannot be called unemployed. Sakal's mother Sheela works for the family. She is not willing to work outside her domestic domain for payment. She too cannot be called unemployed. Sakal's grandparents (although not mentioned in the story) cannot be called unemployed.

In case of India we have unemployment in rural and urban areas. However, the nature of unemployment differs in rural and urban areas. In case of rural areas, there is **seasonal** and **disguised unemployment**. Urban areas have mostly educated unemployment.

Seasonal unemployment happens when people are not able to find jobs during some months of the year. People dependant upon agriculture usually face such kind of problem. There are certain busy seasons when sowing, harvesting, weeding and threshing is done. Certain months do not provide much work to the people dependant on agriculture.

In case of disguised unemployment people appear to be employed. They have agricultural plot where they find work. This usually happens among family members engaged in agricultural activity. The work requires the service of five people but engages eight people. Three people are extra. These three people also work in the same plot as the others. The contribution made by the three extra people does not add to the contribution made by the five people. If three people are removed the productivity of the field will not decline. The field requires the service of five people and the three extra people are disguised unemployed.

In case of urban areas educated unemployment has become a common phenomenon. Many youth with matriculation, graduation and post graduation degrees are not able to find job. A study showed that unemployment of graduate and post-graduate has increased faster than among matriculates. A paradoxical manpower situation is witnessed as surplus of manpower in certain categories coexist with shortage of manpower in others. There is unemployment among technically qualified person on one hand, while there is a dearth of technical skills required for economic growth.

Unemployment leads to wastage of manpower resource. People who are an asset for the economy turn into a liability. There is a feeling of hopelessness and despair among the youth. People do not have enough money to support their family. Inability of educated people who are willing to work to find gainful employment implies a great social waste.

Unemployment tends to increase economic overload. The dependence of the unemployed on the working population increases. The quality of life of an individual as well as of society is adversely affected. When a family has to live on a bare subsistence level there is a general decline in its health status and rising withdrawal from the school system.

Hence, unemployment has detrimental impact on the overall growth of an economy. Increase in unemployment is an indicator of a depressed economy. It also wastes the resource, which could have been gainfully employed. If people cannot be used as a resource they naturally appear as a liability to the economy.

In case of India, statistically, the unemployment rate is low. A large number of people represented with low income and productivity are counted as employed. They appear to work throughout the year but in terms of their potential and income, it is not adequate for them. The work that they are pursuing



జీతూ, సీతూలు చాలా చిన్న వాళ్ళు గనుక వారిని 'పని చేసే వయసులో ఉన్న జనాభా' కింద లెక్కించలేము. జీతూ, సీతూ/షీలాలను నిరుద్యోగులుగా లెక్కించలేము. 15 – 59 సంవత్సరాల వయసు గల వారిని 'పని చేసే వయసు గల జనాభా' అంటారు. సకల్ సోదరుడు, సోదరి ఈ వయో సమూహంలో లేరు కాబట్టి వారిని నిరుద్యోగులని అనలేము. సకల్ తల్లి షీలా కుటుంబం కోసం పనిచేస్తోంది. ఆమె వేతనం కోసం ఇంటి బయట పని చేయడానికి ఇష్టపడటంలేదు. ఆమెను కూడా నిరుద్యోగి అని అనలేము. సకల్ తాతలను కూడా (వారిని కథలో పేర్కొనలేకపోయినప్పటికీ) నిరుద్యోగులని పిలవలేము.

భారతదేశంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం ఉంది. అయితే, ఈ నిరుద్యోగ స్వభావం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భిన్నంగా ఉంది. గ్రామీణ ప్రాంతాలలో **కాలానుగుణ, ప్రచ్ఛన్న నిరుద్యోగం** ఉంది. పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా విద్యావంతులలో నిరుద్యోగం ఉంది.

సంవత్సరంలో కొన్ని నెలల సమయంలో ప్రజలు ఉద్యోగాలు/పనులను పొందలేకపోతే కాలానుగుణ నిరుద్యోగం ఏర్పడుతుంది. వ్యవసాయంపై ఆధారపడిన ప్రజలు సాధారణంగా ఇటువంటి సమస్యను ఎదుర్కొంటారు. విత్తడం, కోయడం, కలుపు తీయడం, నూర్పిడి చేయడం వంటి పనులు జరిగే తీరికలేని కాలాలు ఉంటాయి. కొన్ని నెలలు వ్యవసాయంపై ఆధారపడిన ప్రజలకు ఎక్కువ పని కల్పించవు.

ప్రచ్ఛన్న నిరుద్యోగం విషయంలో ప్రజలు ఉపాధి పొందినట్లు కనిపిస్తారు. వారికి పని దొరికే వ్యవసాయ భూములు ఉంటాయి. ఇది సాధారణంగా వ్యవసాయ పనిలో నిమగ్నమైన కుటుంబ సభ్యులలో జరుగుతుంది. ఐదుగురి సేవలు అవసమైన ఒక పనిలో ఎనిమిది మంది నిమగ్నమై ఉంటారు. అంటే ముగ్గురు వ్యక్తులు అదనంగా ఉంటారు. ఈ ముగ్గురు వ్యక్తులు కూడా మిగతా వారి మాదిరిగానే అదే వ్యవసాయ భూమిలో పనిచేస్తుంటారు. ఈ ముగ్గురు అదనపు వ్యక్తుల సహకారం వల్ల ఆ ఐదుగురు ఉత్పత్తి చేసిన దానికి అదనంగా కలిసేది ఏమీ ఉండదు. ఒకవేళ ఆ ముగ్గురు వ్యక్తులను తొలగించినా పొలం ఉత్పాదకత తగ్గదు. ఆ పొలానికి ఐదుగురు వ్యక్తుల సేవలే అవసరం. అదనంగా ఉన్న ముగ్గురు వ్యక్తులను ప్రచ్ఛన్న నిరుద్యోగులుగా చెప్పవచ్చు.

పట్టణ ప్రాంతాల విషయంలో విద్యావంతులలో నిరుద్యోగం ఒక సాధారణ విషయంగా మారింది. మెట్రిక్యులేషన్, గ్రాడ్యుయేషన్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీలు చదివిన చాలా మంది యువతకు ఉద్యోగాలు దొరకడం లేదు. మెట్రిక్యులేట్స్‌లో కంటే గ్రాడ్యుయేట్లు, పోస్ట్–గ్రాడ్యుయేట్లలో నిరుద్యోగం వేగంగా పెరుగిందని ఒక అధ్యయనంలో తేలింది. శ్రామికశక్తి విషయంలో ఒక వైరుధ్యంతో కూడిన సన్నివేశం కనిపిస్తుంది. కొన్ని చోట్ల అదనపు శ్రామికులు ఉండగా, ఇంకొన్ని చోట్ల శ్రామికుల కొరత కనిపిస్తుంది. ఒకవైపు సాంకేతికంగా అర్హత కలిగిన వ్యక్తుల్లో నిరుద్యోగం ఉంది, మరొకవైపు ఆర్థిక వృద్ధికి అవసరమైన సాంకేతిక నైపుణ్యాల కొరత ఉంది.

నిరుద్యోగం శ్రామిక శక్తి వనరుల వృధాకు దారితీస్తుంది. ఆర్థిక వ్యవస్థకు ఆస్తిగా ఉండాల్సిన ప్రజలు భారంగా మారతారు. యువతలో నిస్సహాయత, నైరాశ్యం నెలకొంటాయి. ప్రజల వద్ద కుటుంబ పోషణకు సరిపడే డబ్బు ఉండదు. పని చేయడానికి సిద్ధంగా ఉండి, లాభదాయకమైన ఉపాధిని పొందలేని విద్యావంతుల అసమర్ధత గొప్ప 'సామాజిక వృధా'ను సూచిస్తుంది.

నిరుద్యోగం ఆర్థిక భారాన్ని పెంచుతుంది. శ్రామిక జనాభాపై నిరుద్యోగులు ఆధారపడటం పెరుగుతుంది. వ్యక్తిగత, సామాజిక స్థాయిలలో జీవన నాణ్యత ప్రతికూలంగా ప్రభావితమవుతుంది. ఒక కుటుంబం కనీస జీవనాధార స్థాయిలో జీవించవలసి వచ్చినప్పుడు సాధారణంగా దాని ఆరోగ్య స్థితి క్షీణిస్తుంది, పాఠశాల వ్యవస్థ నుండి ఉపసంహరణ పెరుగుతుంది.

అందువల్ల, ఆర్థిక వ్యవస్థ యొక్క మొత్తం వృద్ధిపై నిరుద్యోగం హానికరమైన ప్రభావాన్ని చూపుతుంది. నిరుద్యోగంలో పెరుగుదల దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థను సూచిస్తుంది. ఇది లాభదాయకంగా ఉపయోగించదగిన వనరులను కూడా వృధా చేస్తుంది. ప్రజలను ఒక వనరుగా ఉపయోగించుకోలేకపోతే, అది సహజంగా ఆర్థిక వ్యవస్థకు భారంగా కనిపిస్తుంది.

భారతదేశం విషయానికొస్తే, గణాంకపరంగా, నిరుద్యోగిత రేటు తక్కువగా ఉంది. తక్కువ ఆదాయం, ఉత్పాదకతలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పెద్ద సంఖ్యలోని ప్రజలను ఉద్యోగులుగానే పరిగణిస్తున్నారు. వారు ఏడాది పొడవునా పనిచేస్తున్నట్లే కనిపిస్తారు. కానీ వారి సామర్థ్యము, ఆదాయాలను బట్టి చూసినప్పుడు అది వారికి తగిన పని కాదు.



seems forced upon them. They may therefore want other work of their choice. Poor people cannot afford to sit idle. They tend to engage in any activity irrespective of its earning potential. Their earning keeps them on a bare subsistence level.



**Picture 2.6** *Can you remember how much did you pay when you asked him to mend your shoes or slippers?*

Moreover, the employment structure is characterised by self-employment in the primary sector. The whole family contributes in the field even though not everybody is really needed. So there is disguised unemployment in the agriculture sector. But the entire family shares what has been produced. This concept of sharing of work in the field and the produce raised reduces the hardship of unemployment in the rural sector. But this does not reduce the poverty of the family, gradually surplus labour from every household tends to migrate from the village in search of jobs.

Let us discuss about the employment scenario in the three sectors mentioned earlier. Agriculture, is the most labour absorbing sector of the economy. In recent years, there has been a decline in the dependence of population on agriculture partly because of disguised unemployment discussed earlier. Some of the surplus labour in agriculture has moved to either the secondary or the tertiary sector. In the secondary sector, small scale manufacturing is the most labour-absorbing. In case of the tertiary sector, various new services are now appearing like biotechnology, information technology and so on.

Let us read a story to know how people could become an asset for the economy of a village.

### Story of a Village

There was a village inhabited by several families. Each family produced enough to feed its members. Each family met its needs by the members making their own clothes and teaching their own children. One of the families decided to send one of its sons to an agriculture college. The boy got his admission in the nearby college of agriculture. After some time he became qualified in agro-engineering and came back to the village. He proved to be so creative that he could design an improved type of plough, which increased the yield of wheat. Thus a new job of agro-engineer was created and filled in the village. The family in the village sold the surplus in a nearby neighbouring village. They earned good profit, which they shared among themselves. Inspired by this success all the families after some time held a meeting in the village. They all wanted to have a better future for their children too. They requested the panchayat to open a school in the village. They assured the panchayat that they would all send their children to school. The panchayat, with the help of government, opened a school. A teacher was recruited from a nearby town. All the children of this village started going to school. After sometime one of the families gave training to his daughter in

మరో గత్యంతరం లేక మాత్రమే వారు ఆ పనిలో కొనసాగుతున్నట్లుగా కనిపిస్తుంది. అందువల్ల వారు తమకు నచ్చిన వేరే పనిని కోరుకోవచ్చు. పేద ప్రజలు ఖాళీగా కూర్చోలేరు. ఆ పనికి గల సంపాదనా సామర్థ్యంతో సంబంధం లేకుండానే వారు ఏదో ఒక పనిలో నిమగ్నమవుతారు. వారి సంపాదన వారిని కనీస జీవనాధార స్థాయిలో ఉంచుతుంది.



**చిత్రం 2.6** *మీ బూట్లు లేదా చెప్పులు సరిచేయించుకున్నప్పుడు మీరతనికి ఎంత చెల్లించారో గుర్తు చేసుకోగలరా?*

అన్నింటికంటే మించి ప్రాథమిక రంగంలోని ఉపాధి కల్పనా స్వరూపం స్వయం ఉపాధి లక్షణంగా ఉంటుంది. కుటుంబంలోని వారందరూ, వాస్తవానికి అందరూ అవసరం లేకపోయినప్పటికీ, పొలం పనుల్లో పాల్గొంటారు. అందుకే వ్యవసాయ రంగంలో ప్రచ్ఛన్న నిరుద్యోగం ఉంది. కానీ ఉత్పత్తి చేసిన దాన్ని మొత్తం కుటుంబమంతా పంచుకుంటుంది. పొలంలో పనినీ, దాని నుండి వచ్చిన ఉత్పత్తిని పంచుకోవడమనే భావన గ్రామీణ రంగంలో నిరుద్యోగ ఇబ్బందులను తగ్గిస్తుంది. కానీ ఇది కుటుంబం యొక్క పేదరికాన్ని తగ్గించదు. క్రమంగా ప్రతి ఇంటి నుండీ మిగులు కార్మికులు ఉద్యోగాల కోసం గ్రామాల నుండి వలస వెళ్ళేలా చేస్తుంది.

ముందు పేర్కొన్న మూడు రంగాలలోని ఉపాధి పరిస్థితుల గురించి మనం ఇప్పుడు చర్చిద్దాం. ఆర్థిక వ్యవస్థలో ఎక్కువ మంది శ్రామికులకు ఉపాధి కల్పించే రంగంగా వ్యవసాయాన్ని చెప్పవచ్చు. ఇటీవలి సంవత్సరాలలో వ్యవసాయంపై ఆధారపడే జనాభా తగ్గింది. దీనికి ఇంతకు ముందు చర్చించిన ప్రచ్ఛన్న నిరుద్యోగం కొంతవరకు కారణం కావచ్చు. వ్యవసాయంలోని మిగులు శ్రామికులలో కొందరు ద్వితీయ లేదా తృతీయ రంగాలకు తరలిపోయారు. ద్వితీయరంగంలో అత్యధికంగా శ్రామికులకు ఉపాధి కల్పించేదిగా చిన్న తరహా ఉత్పత్తిని చెప్పవచ్చు. తృతీయ రంగం విషయానికొస్తే జీవసాంకేతికత, సమాచార సాంకేతికత మొదలైన పలు రకాల నూతన సేవలు ఇప్పుడు కనిపిస్తున్నాయి.

ఒక గ్రామ ఆర్థిక వ్యవస్థకు ప్రజలు 'ఆస్తి'గా ఎలా మారగలరో తెలుసుకోవడానికి ఒక కథను మనం ఇప్పుడు చదువుదాం.

### ఒక ఊరి కథ

అనేక కుటుంబాలు నివసించే ఒక గ్రామం ఉండేది. ప్రతి కుటుంబం తమ పోషణకు అవసరమైనంత ఉత్పత్తి చేస్తుండేది. తమ దుస్తులను తామే తయారు చేసుకోవడం, తమ పిల్లలకు తామే నేర్పించుకోవడం ద్వారా ప్రతి కుటుంబం తన అవసరాలను తీర్చుకుంటుండేది. వాటిలో ఒక కుటుంబం తమ కొడుకుల్లో ఒకరిని వ్యవసాయ కళాశాలకు పంపాలని నిర్ణయించుకుంది. ఆ అబ్బాయి దగ్గర్లోని వ్యవసాయ కళాశాలలో ప్రవేశం పొందాడు. కొంతకాలం తర్వాత అతను వ్యవసాయ ఇంజినీరింగ్‌లో అర్హత సాధించి, గ్రామానికి తిరిగి వచ్చాడు. గోధుమ దిగుబడిని పెంచే ఓ మెరుగైన నాగలిని తయారుచేయడం ద్వారా, తానెంతో సృజనాత్మకత గల వాడినని అతను నిరూపించుకున్నాడు. ఆ విధంగా గ్రామంలో 'వ్యవసాయ ఇంజినీర్' అనే ఒక కొత్త ఉద్యోగం ఏర్పడి భర్తీ అయింది. గ్రామంలోని ఆ కుటుంబం తన మిగులును సమీపంలోని పొరుగు గ్రామంలో విక్రయించేవారు. వారు మంచి లాభం పొంది, దానిని వారందరూ పంచుకొన్నారు, ఈ విజయంతో స్ఫూర్తి పొందిన అన్ని కుటుంబాల వారూ కొంతకాలం తర్వాత గ్రామంలో ఒక సమావేశం నిర్వహించుకున్నారు. తమ పిల్లలకు కూడా మంచి భవిష్యత్తు ఉండాలని వారందరూ కోరుకున్నారు. గ్రామంలో ఒక పాఠశాల ప్రారంభించమని పంచాయతీని అర్థించారు. తమ పిల్లలను తప్పకుండా బడికి పంపిస్తామని అందరూ పంచాయతీకి హామీ ఇచ్చారు. ప్రభుత్వ సహకారంతో పంచాయతీ వారు పాఠశాలను ప్రారంభించారు. సమీపంలోని పట్టణం నుండి ఒక ఉపాధ్యాయుడిని నియమించారు. ఊరి పిల్లలంతా బడికి వెళ్లడం మొదలుపెట్టారు. కొంతకాలం తర్వాత ఆ కుటుంబాల్లో ఒకరు తమ కుమార్తెకు టైలరింగ్‌లో శిక్షణ ఇప్పించారు.

tailoring. She started stitching clothes for all the families of the village for everyone now wanted to buy and wear well-tailored clothes. Thus another new job, that of a tailor was created. This had another positive effect. The time of the farmers in going far for buying clothes was saved. As the farmers spent more time in the field, the yield of the farms went up. This was the beginning of prosperity. The farmers had more than what they could consume. Now they could sell what they produced to others who came to their village markets. Over time, this village, which formally had no job opportunities in the beginning, had many like teacher, tailor, agro–engineer and many more. This was the story of a simple village where the rising level of human capital enabled it to evolve into a place rich with complex and modern economic activities.

## Summary

You have seen how inputs like education and health helped in making people an asset for the economy. The chapter also discusses about the economic activities undertaken in the three sectors of the economy. We also study about the problem associated with unemployment. Finally the chapter ends with the story of a village which formally had no job but later had plenty.

## Exercises

1. What do you understand by 'people as a resource'?
2. How is human resource different from other resources like land and physical capital?
3. What is the role of education in human capital formation?
4. What is the role of health in human capital formation?
5. What part does health play in the individual's working life?
6. What are the various activities undertaken in the primary sector, secondary sector and tertiary sector?
7. What is the difference between economic activities and non-economic activities?
8. Why are women employed in low paid work?
9. How will you explain the term unemployment?
10. What is the difference between disguised unemployment and seasonal unemployment?
11. Why is educated unemployed, a peculiar problem of India?
12. In which field do you think India can build the maximum employment opportunity?
13. Can you suggest some measures in the education system to mitigate the problem of the educated unemployed?
14. Can you imagine some village which initially had no job opportunities but later came up with many?
15. Which capital would you consider the best — land, labour, physical capital and human capital? Why?



ప్రతి ఒక్కరూ ఇప్పుడు బాగా కుట్టిన బట్టలు కొని ధరించాలని కోరుకుంటూ ఉండటంతో, ఆమె గ్రామంలోని అన్ని కుటుంబాలకు బట్టలు కుట్టడం ప్రారంభించింది. ఆ విధంగా ఆ గ్రామంలో 'దర్జీ' అనే మరొక కొత్త ఉద్యోగం ఏర్పడింది. ఇది ఇంకొక సానుకూల ప్రభావాన్ని చూపింది. బట్టలు కొనడానికి చాలా దూరం వెళ్ళాల్సిన పని లేకుండా రైతుల సమయాన్ని ఆదా చేసింది. రైతులు పొలంలో ఎక్కువ సమయం గడపడంతో పొలాల దిగుబడి పెరిగింది. ఇది (గ్రామ) శ్రేయస్సుకు నాంది పలికింది.

రైతుల వద్ద తాము వినియోగించుకునే దానికంటే ఎక్కువ ఉత్పత్తి ఉంది. ఇప్పుడు వారు తమ గ్రామ మార్కెట్‌లకు వచ్చిన ఇతరులకు తాము ఉత్పత్తి చేసిన వాటిని అమ్మవచ్చు. ప్రారంభంలో ఎటువంటి ఉద్యోగావకాశాలు లేని ఈ గ్రామంలో ఇప్పుడు ఉపాధ్యాయుడు, దర్జీ, వ్యవసాయ–ఇంజనీర్, ఇంకా అనేక వృత్తుల వారిని కలిగి ఉంది. అక్కడ పెరుగుతున్న మానవ మూలధన స్థాయి దానిని చాలా విభిన్నమైన మరియు ఆధునిక ఆర్థిక కార్యకలాపాలతో రూపుదిద్దుకున్న ఒక ప్రదేశంగా మారడానికి దానికి అవకాశం ఇచ్చినట్లు తెలిపే ఒక సాధారణ గ్రామ కథ.

## సారాంశం

ప్రజలను ఆర్థికవ్యవస్థకు ఒక సంపదగా తయారుచేయడంలో విద్య, ఆరోగ్యం వంటి ఉత్పాదకాలు ఎలా సహాయ పడతాయో మీరు చూశారు. ఈ అధ్యాయం ఆర్థిక వ్యవస్థ యొక్క మూడు రంగాలలో చేపట్టే ఆర్థిక కార్యకలాపాల గురించి కూడా చర్చిస్తుంది. నిరుద్యోగంతో ముడిపడిన సమస్య గురించి కూడా మనం అధ్యయనం చేశాము. చివరగా మొదట్లో ఏ ఉద్యోగమూ లేకుండా ఆ తరువాత అనేక ఉద్యోగాలు కలిగి ఉన్నదిగా మారిన ఒక గ్రామ కథతో ఈ అధ్యాయం ముగుస్తుంది.

## అభ్యాసాలు

1. 'ఒక వనరుగా ప్రజలు' అంటే మీరు ఏమి అర్థం చేసుకున్నారు?
2. భూమి, భౌతిక మూలధనం వంటి ఇతర వనరుల కంటే మానవ వనరులు ఏ విధంగా భిన్నమైనవి?
3. మానవ మూలధన నిర్మాణంలో విద్య యొక్క పాత్ర ఏమిటి?
4. మానవ మూలధన నిర్మాణంలో ఆరోగ్యం యొక్క పాత్ర ఏమిటి?
5. వ్యక్తి యొక్క ఉద్యోగ జీవితంలో ఆరోగ్యం పోషించే పాత్ర ఏమిటి?
6. ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలలో చేపట్టే వివిధ కార్యకలాపాలు ఏవి?
7. ఆర్థిక కార్యకలాపాలకు, ఆర్థికేతర కార్యకలాపాలకు మధ్య గల తేడా ఏమిటి?
8. తక్కువ వేతనాలు పొందే పనులలో స్త్రీలు ఎందుకు నియమితులవుతున్నారు?
9. నిరుద్యోగం అనే పదాన్ని మీరు ఎలా వివరిస్తారు?
10. ప్రచ్ఛన్న నిరుద్యోగం, కాలానుగుణ నిరుద్యోగముల మధ్య గల భేదమేమిటి?
11. విద్యావంతులలో నిరుద్యోగం భారతదేశానికి ఒక ప్రత్యేక సమస్యగా ఎందుకు ఉంది?
12. భారతదేశం ఏ రంగంలో గరిష్ట ఉపాధి అవకాశాలను కల్పించగలదని మీరు భావిస్తున్నారు?
13. విద్యావంతులలో నిరుద్యోగ సమస్యను తగ్గించడానికి విద్యా వ్యవస్థలో తీసుకోదగిన కొన్ని చర్యలను మీరు సూచించగలరా?
14. మొదట్లో ఉద్యోగ అవకాశాలు లేని, తర్వాత అనేక మంది ఉద్యోగులున్న ఏదైనా గ్రామాన్ని మీరు ఊహించగలరా?
15. భూమి, శ్రమ, భౌతిక మూలధనం, మానవ మూలధనంలలో మీరు ఏ మూలధనాన్ని ఉత్తమంగా పరిగణిస్తారు? ఎందుకు?



## References


Gary, S. Becker. 1966. *Human Capital: A Theoretical and Empirical Analysis with Special Reference to Education*, General Series. Number 80. New York. National Bureau of Economic Research.

Theodore, W. Schultz. 'Investment in Human Capital'. *American Economic Review.* March 1961.

*Economic Survey 2015–2016*. Ministry of Finance, Government of India, New Delhi.

*India Vision 2020*. The Report. Planning Commission. Government of India, New Delhi.

*Mid-Term Appraisal of the Tenth Five Year Plan (2002–2007)*. Planning Commission, Part II. New Delhi.

*Tenth Five Year Plan ( 2002–2007)*. Planning Commission, New Delhi.

*Twelth Five Year Plan ( 2012–2017)*. Planning Commission, New Delhi.

NCERT. 2016. *Trilingual Dictionary of Economics,* p. 62.

## References


GARY, S. BECKER. 1966. *Human Capital: A Theoretical and Empirical Analysis with Special Reference to Education*, General Series. Number 80. New York. National Bureau of Economic Research.

THEODORE, W. SCHULTZ. 'Investment in Human Capital'. *American Economic Review.* March 1961.

*Economic Survey 2015–2016*. Ministry of Finance, Government of India, New Delhi.

*India Vision 2020*. The Report. Planning Commission. Government of India, New Delhi.

*Mid-Term Appraisal of the Tenth Five Year Plan (2002–2007)*. Planning Commission, Part II. New Delhi.

*Tenth Five Year Plan ( 2002–2007)*. Planning Commission, New Delhi.

*Twelth Five Year Plan ( 2012–2017)*. Planning Commission, New Delhi.

NCERT. 2016. *Trilingual Dictionary of Economics,* p. 62.

3

Chapter

0970CH03

# Poverty as a Challenge

## Overview

This chapter deals with one of the most difficult challenges faced by independent India—poverty. After discussing this multi-dimensional problem through examples, the chapter discusses the way poverty is seen in social sciences. Poverty trends in India and the world are illustrated through the concept of the poverty line. Causes of poverty as well as anti-poverty measures taken by the government are also discussed. The chapter ends with broadening the official concept of poverty into human poverty.

### Introduction

In our daily life, we come across many people who we think are poor. They could be landless labourers in villages or people living in overcrowded *jhuggis* in cities. They could be daily wage workers at construction sites or child workers in *dhabas.* They could also be beggars with children in tatters. We see poverty all around us. In fact, every fifth person in India is poor. (This means, roughly 270 million (or 27 crore) people in India live in poverty 2011-12.) This also means that India has the largest single concentration of the poor in the world. This illustrates the seriousness of the challenge.

## Two Typical Cases of Poverty

### Urban Case

Thirty-three year old Ram Saran works as a daily-wage labourer in a wheat flour mill near Ranchi in Jharkhand. He manages to earn around Rs 1,500 a month when he finds employment, which is not often. The money is not enough to sustain his family of six—that includes his wife and four children aged between 12 years to six months.




**Picture 3.1** *Story of Ram Saran*

3

అధ్యాయం

Q1J2Y1

# ఒక సవాలుగా పేదరికం

## పర్యావలోకనం

ఈ అధ్యాయం స్వాతంత్ర భారతదేశం ఎదుర్కొంటున్న అత్యంత క్లిష్టమైన సవాళ్లలో ఒకటైన పేదరికం గురించి చర్చిస్తుంది. వివిధ కోణాలు కలిగిన ఈ సమస్యను ఉదాహరణల ద్వారా చర్చించిన తర్వాత సామాజిక శాస్త్రాలలో పేదరికాన్ని చూపుతున్న విధానం గురించి ఈ అధ్యాయం చర్చిస్తుంది. పేదరిక గీత అనే భావన ద్వారా భారతదేశంలోని, ప్రపంచంలోని పేదరిక ధోరణులను విశదీకరిస్తుంది. పేదరికానికి గల కారణాలు, పేదరిక నివారణకు ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి కూడా చర్చిస్తుంది. అధికారిక పేదరిక భావనను మానవ పేదరికంగా విస్తృతం చేయడంతో ఈ అధ్యాయం ముగుస్తుంది.

## పరిచయం

మన దైనందిన జీవితంలో పేదలుగా భావించే చాలామందిని మనం చూస్తాము. వారు గ్రామాలలోని భూమిలేని కూలీలు కావచ్చు లేదా నగరాలలోని రద్దీగా ఉండే జుగ్గీలలో నివసించే ప్రజలు కావచ్చు. వారు నిర్మాణ స్థలాలలో రోజువారీ వేతన కార్మికులు కావచ్చు లేదా దాబాలలోని బాల కార్మికులు కావచ్చు. చిరిగిన బట్టలతో ఉన్న పిల్లలు కలిగిన భిక్షగాళ్ళు కావచ్చు. మన చుట్టూ పేదరికాన్ని చూస్తున్నాం. నిజానికి భారతదేశంలో ప్రతి ఐదవ వ్యక్తి పేదవాడే అని తెలుస్తున్నది. దీని అర్థం భారతదేశంలో 2011–12 సంవత్సరంలో దాదాపు 270 మిలియన్ల (లేదా 27 కోట్లు) మంది ప్రజలు పేదరికంలో జీవిస్తున్నారు. అంటే ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో ఒకే చోట కేంద్రీకృతమైన పేదలను భారతదేశం కలిగి ఉందని కూడా దీని అర్థం. ఇది ఈ సవాలు యొక్క తీవ్రతను వివరిస్తుంది.

## పేదరికం: రెండు సాధారణ వృత్తాంతాలు

### పట్టణ వృత్తాంతం

33 ఏళ్ల రామ్ శరణ్ జార్ఖండ్ లోని రాంచీ సమీపంలో గల ఒక గోధుమ పిండి మిల్లులో రోజువారీ కూలీగా పని చేస్తాడు. అతనికి పని దొరికినపుడు నెలకు 1500 సంపాదించగలడు. కానీ రోజూ అలా ఉండదు. అతని భార్య, ఆరు నెలల నుండి 12 సంవత్సరాల మధ్య వయసుగల నలుగురు పిల్లలతో సహా ఆరు మంది గల అతని కుటుంబాన్ని పోషించడానికి ఆ డబ్బు సరిపోదు.




*చిత్రం 3.1 రామ్ శరణ్ కథ*

He has to send money home to his old parents who live in a village near Ramgarh. His father a landless labourer, depends on Ram Saran and his brother who lives in Hazaribagh, for sustenance. Ram Saran lives in a one-room rented house in a crowded basti in the outskirts of the city. It's a temporary shack built of bricks and clay tiles. His wife Santa Devi, works as a part time maid in a few houses and manages to earn another Rs 800. They manage a meagre meal of dal and rice twice a day, but there's never enough for all of them. His elder son works as a helper in a tea shop to supplement the family income and earns another Rs 300, while his 10-year-old daughter takes care of the younger siblings. None of the children go to school. They have only two pairs of hand-me-down clothes each. New ones are bought only when the old clothes become unwearable. Shoes are a luxury. The younger kids are undernourished. They have no access to healthcare when they fall ill.

### Rural case

Lakha Singh belongs to a small village near Meerut in Uttar Pradesh. His family doesn't own any land, so they do odd jobs for the big farmers. Work is erratic and so is income. At times they get paid Rs 50 for a hard day's work. But often it's in kind like a few kilograms of wheat or *dal* or even vegetables for toiling in the farm through the day. The family of eight cannot always manage two square meals a day. Lakha lives in a *kuchha* hut on the outskirts of the village. The women of the family spend the day chopping fodder and collecting firewood in the fields. His father a TB patient, passed away two years ago due to lack of medication. His mother now suffers from the same disease and life is slowly ebbing away. Although, the village has a primary school, Lakha never went there. He had to start earning when he was 10 years old. New clothes happen once in a few years. Even soap and oil are a luxury for the family.




**Picture 3.2** *Story of Lakha Singh*

Study the above cases of poverty and discuss the following issues related to poverty:

- Landlessness
- Unemployment
- Size of families
- Illiteracy
- Poor health/malnutrition
- Child labour
- Helplessness

అతను రామ్ ఘడ్ సమీపంలోని ఒక గ్రామంలో నివసించే అతని వృద్ధులైన తల్లిదండ్రులకు డబ్బు పంపాలి. అతని తండ్రి భూమిలేని కార్మికుడు కనుక జీవనోపాధి కోసం, రామ్ శరణ్ మీద, హజారిబాగ్‌లో నివసించే అతని సోదరుడిపై ఆధారపడి ఉన్నాడు. రామ్ శరణ్ నగర శివారులోని రద్దీగా ఉండే బస్తీలో ఒకే గది కల అద్దె ఇంట్లో నివసిస్తున్నాడు. ఇది ఇటుకలు, మట్టి పలకలతో నిర్మించిన తాత్కాలిక గుడిసె. అతని భార్య శాంతాదేవి కొన్ని ఇళ్లలో పార్ట్ టైం పనిమనిషిగా పనిచేస్తుంది. ఆమె 800 రూపాయల వరకు సంపాదిస్తుంది. వీరు రోజుకు రెండుసార్లు కొంచెం పప్పు, అన్నం తింటారు. ఇది వీరందరికి ఎప్పుడూ సరిపోదు. ఇతని పెద్దకొడుకు కుటుంబానికి కావలసిన అదనపు ఆదాయం కోసం టీ దుకాణంలో సహాయకుడిగా పనిచేస్తాడు. అతను మరో 300 రూపాయలు సంపాదిస్తాడు. ఇతని (రామ్ శరణ్) పది సంవత్సరాల కుమార్తె తనకంటే చిన్న వారైన తోబుట్టువులను చూసుకుంటుంది. పిల్లలు ఎవరూ బడికి వెళ్ళరు. వారికి ఒక్కొక్కరికి రెండు జతలు మాత్రమే బట్టలు ఉన్నాయి. పాత బట్టలు ధరించడానికి పనికి రానప్పుడు మాత్రమే కొత్తవి కొంటారు. చెప్పులు వీరికి విలాసవంతమైనవి. చిన్నపిల్లలు పోషకాహార లోపంతో ఉన్నారు. వారు అనారోగ్యం పాలైనప్పుడు వారికి వైద్యం అందుబాటులో లేదు.

### గ్రామీణ వృత్తాంతం

లఖా సింగ్ ఉత్తర ప్రదేశ్‌లోని మీరట్ సమీపంలోని ఒక చిన్న గ్రామానికి చెందినవాడు. అతని కుటుంబానికి ఎలాంటి భూమి లేదు. కాబట్టి వారు పెద్ద రైతుల వద్ద కూలి పనులు చేస్తారు. ఈ పని స్థిరంగా ఉండదు. అలాగే ఆదాయం కూడా స్థిరంగా ఉండదు. ఒక్కొక్కసారి రోజంతా కష్టపడి పని చేసినందుకు రూ. 50 చెల్లిస్తారు. కానీ కొన్నిసార్లు రోజంతా పొలంలో పని చేసినందుకు వీరికి డబ్బుకు బదులు కొన్ని కేజీల గోధుమలు లేదా పప్పులు లేదా కూరగాయలు వంటివి ఇస్తారు. ఎనిమిది మంది ఉన్న ఈ కుటుంబం ఎప్పుడూ రోజుకు రెండుపూట్ల భోజనానికి నోచుకోలేదు. గ్రామ శివారులోని తడికల గుడిసెలో లఖా నివసిస్తున్నాడు. ఈ కుటుంబానికి చెందిన మహిళలు రోజంతా పశుగ్రాసం కోసు కోవడం, పొలాల్లో కట్టెలు ఏరుకోవడం వంటివి చేస్తూ గడుపుతుంటారు. అతని తండ్రి సరైన మందులు లేక క్షయ రోగంతో రెండేళ్ల క్రితం చనిపోయాడు. అతని తల్లి ఇప్పుడు ఇదే వ్యాధితో బాధపడుతోంది. ఈమె జీవితం కూడా నెమ్మదిగా క్షీణిస్తోంది. గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఉన్నప్పటికీ లఖా ఎప్పుడూ అక్కడికి వెళ్లలేదు. అతనికి 10 సంవత్సరాల వయసులోనే సంపాదించడం ప్రారంభించవలసి వచ్చింది. కొత్త బట్టలు కొన్ని సంవత్సరాలకు ఒక్కసారి కొంటాడు. సబ్బు, నూనె కూడా ఈ కుటుంబానికి విలాసవంతమైనవి.




*చిత్రం 3.2 లఖా సింగ్ కథ*

పైన పేర్కొన్న పేదరిక సందర్భాలను అధ్యయనం చేసి, పేదరికానికి సంబంధించిన ఈ క్రింది సమస్యలను చర్చించండి.

- భూమి లేక పోవడం
- నిరుద్యోగిత
- కుటుంబ పరిమాణం
- నిరక్షరాస్యత
- అనారోగ్యం/పోషకాహార లోపం
- బాల కార్మికులు
- నిస్సహాయత

These two typical cases illustrate many dimensions of poverty. They show that poverty means hunger and lack of shelter. It also is a situation in which parents are not able to send their children to school or a situation where sick people cannot afford treatment. Poverty also means lack of clean water and sanitation facilities. It also means lack of a regular job at a minimum decent level. Above all it means living with a sense of helplessness. Poor people are in a situation in which they are ill-treated at almost every place, in farms, factories, government offices, hospitals, railway stations etc. Obviously, nobody would like to live in poverty.

One of the biggest challenges of independent India has been to bring millions of its people out of abject poverty. Mahatama Gandhi always insisted that India would be truly independent only when the poorest of its people become free of human suffering.

## Poverty as seen by social scientists

Since poverty has many facets, social scientists look at it through a variety of indicators. Usually the indicators used relate to the levels of income and consumption. But now poverty is looked through other social indicators like illiteracy level, lack of general resistance due to malnutrition, lack of access to healthcare, lack of job opportunities, lack of access to safe drinking water, sanitation etc. Analysis of poverty based on social exclusion and vulnerability is now becoming very common (see box).

### Social exclusion

According to this concept, poverty must be seen in terms of the poor having to live only in a poor surrounding with other poor people, excluded from enjoying social equality of better-off people in better surroundings. Social exclusion can be both a cause as well as a consequence of poverty in the usual sense. Broadly, it is a process through which individuals or groups are excluded from facilities, benefits and opportunities that others (their "betters") enjoy. A typical example is the working of the caste system in India in which people belonging to certain castes are excluded from equal opportunities. Social exclusion thus may lead to, but can cause more damage than, having a very low income.

### Vulnerability

Vulnerability to poverty is a measure, which describes the greater probability of certain communities (say, members of a backward caste) or individuals (such as a widow or a physically handicapped person) of becoming, or remaining, poor in the coming years. Vulnerability is determined by the options available to different communities for finding an alternative living in terms of assets, education, health and job opportunities. Further, it is analysed on the basis of the greater risks these groups face at the time of natural disasters (earthquakes, tsunami), terrorism etc. Additional analysis is made of their social and economic ability to handle these risks. In fact, vulnerability describes the greater probability of being more adversely affected than other people when bad time comes for everybody, whether a flood or an earthquake or simply a fall in the availability of jobs!

## Poverty Line

At the centre of the discussion on poverty is usually the concept of the "poverty line". A common method used to measure poverty is based on the income or



ఈ రెండు సాధారణ సందర్భాలు పేదరికం యొక్క అనేక కోణాలను వివరిస్తాయి. పేదరికం అంటే ఆకలి, ఆశ్రయం లేకపోవడం అని అవి తెలియజేస్తాయి. ఇది తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపించలేని పరిస్థితి లేదా అనారోగ్యంతో ఉన్నవారు చికిత్స పొందలేని పరిస్థితిని కూడా తెలియజేస్తుంది. పేదరికం అంటే శుభ్రమైన నీరు, పారిశుద్ధ్య సౌకర్యాలు లేకపోవడం అని కూడా అర్థం వస్తుంది. కనీస గౌరవం పొంద గలిగే స్థాయిలో సాధారణ ఉద్యోగం లేకపోవడం అని అర్థం కూడాను. అన్నింటికీ మించి నిస్సహాయ భావనతో జీవించడం. పొలాలు, కర్మాగారాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, రైల్వే స్టేషన్లు, ఇలా ప్రతి చోటా పేదలు గౌరవం పొందలేని పరిస్థితిలో ఉన్నారు. ఖచ్చితంగా పేదరికంలో నివసించడానికి ఎవరూ ఇష్టపడరు.

స్వతంత్ర భారతదేశం యొక్క అతి పెద్ద సవాళ్లలో లక్షలాది మంది ప్రజలను కడు పేదరికం నుండి బయటకు తీసుకురావడం ఒకటి. నిరుపేదలు ఈతి బాధల నుండి ఎప్పుడు విముక్తి పొందుతారో, అప్పుడు మాత్రమే భారతదేశం నిజంగా స్వాతంత్ర దేశం అవుతుందని మహాత్మా గాంధీ గారు ఎప్పుడూ నొక్కి వక్కాణించేవారు .

### సామాజిక శాస్త్రవేత్తల దృష్టిలో పేదరికం

పేదరికానికి అనేక కోణాలు ఉన్నందున, సామాజిక శాస్త్రవేత్తలు దీనిని వివిధ సూచికల ద్వారా చూస్తారు. మామూలుగా వీరు ఉపయోగించిన సూచికలు ఆదాయం, వినియోగం స్థాయిలకు సంబంధించినవి. కానీ ఇప్పుడు పేదరికాన్ని నిరక్షరాస్యత స్థాయి, పోషకాహార లోపం కారణంగా రోగ నిరోధకత లేకపోవడం, ఆరోగ్య సంరక్షణ పొందలేకపోవడం, ఉద్యోగ అవకాశాలు పొందలేకపోవడం, సురక్షితమైన తాగునీరు, పారిశుద్ధ్యం పొందలేకపోవడం వంటి ఇతర సామాజిక సూచికల ద్వారా చూస్తున్నారు. సామాజిక వెలివేత, దుర్బలత్వం ఆధారంగా పేదరికాన్ని విశ్లేషించడం ఇప్పుడు చాలా సాధారణంగా మారుతున్నది (పెట్టెను చూడండి)

#### సామాజిక వెలివేత

ఈ భావన ప్రకారం, పేదలు ఇతర పేద వ్యక్తులతో కలిసి బాగా లేని పరిసరాలలో మాత్రమే జీవించవలసి వస్తూ, మంచి పరిసరాలలో నివసిస్తూ సామాజిక సమానత్వాన్ని అనుభవిస్తున్న బాగా ఉన్నవారి నుంచి వెలివేతకు గురికావడంలో పేదరికం కనపడుతుంది. సాధారణంగా సామాజిక వెలివేత అనేది పేదరికానికి కారణం, అలాగే పేదరికం యొక్క ఫలితం కూడా కావచ్చు. విస్తృత అర్థంలో ఇతరులు (వారికంటే బాగున్నవారు) అనుభవించే సౌకర్యాలు, ప్రయోజనాలు మరియు అవకాశాల నుండి కొందరు వ్యక్తులు లేదా సమూహాలు మినహాయింపుకు లోనయ్యే ప్రక్రియ ఇది. భారతదేశంలో కుల వ్యవస్థ పని తీరు దీనికొక సాధారణ ఉదాహరణ. దీనిలో కొన్ని కులాలకు చెందిన వ్యక్తులను సమాన అవకాశాల నుండి మినహాయించడం జరిగింది. ఈ విధంగా అల్ప ఆదాయాల కంటే కూడా సామాజిక వెలివేత వల్లనే ఎక్కువ నష్టం జరగవచ్చు.

#### దుర్బలత్వం

పేదరికానికి దుర్బలత్వం ఒక కొలమానం. ఇది కొన్ని సమూహాలు (ఉదాహరణకు ఏదైనా వెనుకబడిన కులానికి చెందినవారు) లేదా వ్యక్తులు (వితంతువులు లేదా శారీరక వికలాంగులు) రాబోయే సంవత్సరాల్లో పేదలుగా మారే లేదా పేదలుగా మిగిలిపోయే సంభావ్యతను వివరిస్తుంది. ఆస్తులు, విద్య, ఆరోగ్యం మరియు ఉద్యోగ అవకాశాల పరంగా ప్రత్యామ్నాయ జీవనోపాధిని పొందడానికి వివిధ సమూహాలకు అందుబాటులో ఉన్న అవకాశాల ద్వారా దుర్బలత్వాన్ని నిర్ణయిస్తారు. అలాగే ప్రకృతి వైపరీత్యాలు (భూకంపాలు, సునామీలు), తీవ్రవాదం మొదలైన సమయాలలో ఈ సమూహాలు ఎదుర్కొనే అధిక నష్టాల ఆధారంగా విశ్లేషిస్తారు. ఈ నష్టాలను తట్టుకోగల వారి సామాజిక, ఆర్థిక సామర్థ్యాలపై అదనపు విశ్లేషణ చేయబడుతుంది. నిజానికి దుర్బలత్వం అనేది వరదలు లేదా భూకంపం లేదా ఇంకా సులువుగా చెప్పాలంటే ఉద్యోగాల లభ్యత తగ్గిపోవడం వంటి కష్టాలు అందరికీ వచ్చినప్పుడు ఇతరుల కంటే ఎక్కువ ప్రతికూలంగా ప్రభావితమయ్యే సంభావ్యతను వివరిస్తుంది.

### దారిద్ర్య రేఖ / పేదరిక గీత

పేదరికం మీద చర్చ ప్రధానంగా పేదరిక గీత అనే భావనపైనే జరుగుతుంది. ఆదాయం లేదా వినియోగస్థాయిల ఆధారంగా పేదరికాన్ని కొలవడం అనేది ఒక సాధారణ పద్ధతి.



consumption levels. A person is considered poor if his or her income or consumption level falls below a given "minimum level" necessary to fulfill the basic needs. What is necessary to satisfy the basic needs is different at different times and in different countries. Therefore, poverty line may vary with time and place. Each country uses an imaginary line that is considered appropriate for its existing level of development and its accepted minimum social norms. For example, a person not having a car in the United States may be considered poor. In India, owning of a car is still considered a luxury.

While determining the poverty line in India, a minimum level of food requirement, clothing, footwear, fuel and light, educational and medical requirement, etc., are determined for subsistence. These physical quantities are multiplied by their prices in rupees. The present formula for food requirement while estimating the poverty line is based on the desired calorie requirement. Food items, such as cereals, pulses, vegetable, milk, oil, sugar, etc., together provide these needed calories. The calorie needs vary depending on age, sex and the type of work that a person does. The accepted average calorie requirement in India is 2400 calories per person per day in rural areas and 2100 calories per person per day in urban areas. Since people living in rural areas engage themselves in more physical work, calorie requirements in rural areas are considered to be higher than in urban areas. The monetary expenditure per capita needed for buying these calorie requirements in terms of food grains, etc., is revised periodically taking into consideration the rise in prices.

On the basis of these calculations, for the year 2011–12, the poverty line for a person was fixed at Rs 816 per month for rural areas and Rs 1000 for urban areas. Despite less calorie requirement, the higher amount for urban areas has been fixed because of high prices of many essential products in urban centres. In this way in the year 2011-12, a family of five members living in rural areas and earning less than about Rs 4,080 per month will be below the poverty line. A similar family in the urban areas would need a minimum of Rs 5,000 per month to meet their basic requirements. The poverty line is estimated periodically (normally every five years) by conducting sample surveys. These surveys are carried out by the National Sample Survey Organisation (NSSO). However, for making comparisons between developing countries, many international organisations like the World Bank use a uniform standard for the poverty line: minimum availability of the equivalent of $1.90 per person per day (2011, ppp).

**Let's Discuss**

Discuss the following:

- Why do different countries use different poverty lines?
- What do you think would be the "minimum necessary level" in your locality?

### Poverty Estimates

It is clear from Table 3.1 that there is a substantial decline in poverty ratios in India from about 45 per cent in 1993-94 to 37.2 per cent in 2004–05. The proportion of people below poverty line further came down to about 22 per cent in 2011–12. If the trend continues, people below poverty line may come down to less than 20 per cent in the next few years. Although the percentage of people living under poverty declined in the earlier two decades (1973–1993), the number of poor declined from 407 million in 2004–05 to 270 million in 2011–12 with an average annual decline of 2.2 percentage points during 2004–05 to 2011–12.



అతని లేదా ఆమె ఆదాయ లేదా వినియోగ స్థాయి, ప్రాథమిక అవసరాలను తీర్చడానికి అవసరమైన" కనీస స్థాయి" కంటే తక్కువగా ఉంటే ఆ వ్యక్తిని పేదవానిగా భావిస్తారు. ప్రాథమిక అవసరాలను తీర్చడానికి అవసరమైన స్థాయి వేరువేరు సమయాల్లో, వేరువేరు దేశాలలో భిన్నంగా ఉంటుంది. అందువల్ల పేదరిక గీత సమయాన్ని బట్టి, ప్రదేశాన్ని బట్టి మారవచ్చు. ప్రతి దేశం ఒక ఊహాజనిత రేఖను ఉపయోగిస్తుంది, ఇది దాని ప్రస్తుత అభివృద్ధి స్థాయి, అది ఆమోదించిన కనీస సామాజిక నిబంధనలకు తగినదిగా భావిస్తారు. ఉదాహరణకు యునైటెడ్ స్టేట్స్‌లో కారు లేని వ్యక్తిని పేదవాడిగా భావించవచ్చు. భారతదేశంలో కారును కలిగి ఉండడం ఇప్పటికీ విలాసవంతంగా భావిస్తారు.

భారతదేశంలో పేదరిక గీతను నిర్ణయించేటప్పుడు, జీవించడానికి ఒక కనీస స్థాయిలో అవసరమైన ఆహారం, దుస్తులు, పాదరక్షలు, ఇంధనం మరియు విద్యుత్, విద్య మరియు వైద్య అవసరాలు మొదలైన వాటిని పరిగణిస్తారు. ఈ భౌతిక వస్తువుల పరిమాణాన్ని, వాటి ధరలతో గుణిస్తారు. పేదరిక గీతను అంచనా వేసేటప్పుడు ప్రస్తుతం వాడుతున్న సూత్రం ప్రకారం ఎంత ఆహారం అవసరం అనేది ఎన్ని కేలరీలు అవసరం అన్న దానిపై ఆధారపడి ఉంటుంది. తృణధాన్యాలు, పప్పు దినుసులు, కూరగాయలు, పాలు, నూనె, పంచదార మొదలైన ఆహార పదార్థాలన్నీ కలిసి ఈ అవసరమైన కేలరీలను అందిస్తాయి. వయస్సు, లింగం, చేసే పని మీద ఆధారపడి కేలరీ అవసరాలు వ్యక్తిని బట్టి మారుతూ ఉంటాయి. భారతదేశంలో ఆమోదించిన సగటు కేలరీల అవసరం–గ్రామీణ ప్రాంతాల్లో ఒక వ్యక్తికి రోజుకు 2400 కేలరీలు, పట్టణ ప్రాంతాల్లో ఒక వ్యక్తికి రోజుకు 2100 కేలరీలుగా ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎక్కువ శారీరక శ్రమలో నిమగ్నమై ఉంటారు కాబట్టి, పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ కేలరీలు అవసరమని భావిస్తున్నారు. ఆహార ధాన్యాలు, మొదలైనవాటి పరంగా అవసరమైన కేలరీలను కొనుగోలు చేయడానికి అయ్యే తలసరి ద్రవ్య వ్యయాన్ని ధరల పెరుగుదలను పరిగణనలోకి తీసుకుని, క్రమానుగతంగా సవరిస్తారు.

ఈ లెక్కింపుల ఆధారంగా, 2011- 12 సంవత్సరానికి ఒక వ్యక్తికి పేదరిక గీతను గ్రామీణ ప్రాంతాలకు నెలకు రూ. 816 గాను, పట్టణ ప్రాంతాలకు రూ.1000 గానూ నిర్ణయించారు. తక్కువ కేలరీలు అవసరం అయినప్పటికీ, పట్టణ కేంద్రాలలో అనేక నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా ఉన్నందున, పట్టణ ప్రాంతాలకు అధిక మొత్తాన్ని నిర్ణయించారు. ఈ విధంగా, 2011- 12 సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ఐదుగురు సభ్యులు గల కుటుంబం నెలకు దాదాపు రూ. 4080 కంటే తక్కువ సంపాదిస్తూ ఉంటే, ఆ కుటుంబం పేదరిక గీతకు దిగువన ఉన్నట్టు లెక్క. పట్టణ ప్రాంతాల్లోని అలాంటి కుటుంబానికి వారి ప్రాథమిక అవసరాలను తీర్చుకోవడానికి నెలకు కనీసం రూ. 5000 అవసరం. నమూనా సర్వేలను నిర్వహించడం ద్వారా పేదరిక గీతను క్రమానుగతంగా (సాధారణంగా ప్రతి ఐదు సంవత్సరాలకు) అంచనా వేస్తారు. ఈ సర్వేలను నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ (NSSO) నిర్వహిస్తుంది. అయితే, అభివృద్ధి చెందుతున్న దేశాలను పోల్చడం కోసం ప్రపంచ బ్యాంకు లాంటి అనేక అంతర్జాతీయ సంస్థలు పేదరిక గీతకు ఒక ఏకరీతి ప్రమాణాన్ని ఉపయోగిస్తాయి. అది ఒక వ్యక్తికి ఒక రోజుకు $ 1.90 కి సమానమైన కనీస ఆదాయ లభ్యత ఉండాలి (2011, ppp).

## మనం చర్చిద్దాం

కింది వాటిని చర్చించండి.

- వేరువేరు దేశాలు ఎందుకు వేరువేరు పేదరిక గీతలను ఉపయోగిస్తాయి?
- మీ ప్రాంతంలో "కనీస అవసర స్థాయి" ఎంత ఉండవచ్చు అని మీరు అనుకుంటున్నారు?.

### పేదరిక అంచనాలు

భారతదేశంలో పేదరిక నిష్పత్తులు గణనీయంగా తగ్గాయని పట్టిక 3.1 నుండి స్పష్టం అవుతున్నది. ఇది 1993 –94 లో 45 శాతం నుండి 2004–05 నాటికి 37.2 శాతానికి తగ్గింది. పేదరిక గీతకు దిగువన ఉన్న ప్రజల నిష్పత్తి 2011–2012 నాటికి 22 శాతానికి తగ్గింది. ఇదే ధోరణి కొనసాగితే పేదరిక గీతకు దిగువన ఉన్న ప్రజలు రాబోయే కొన్ని సంవత్సరాలలో 20% కంటే తగ్గుతారు. పేదరికంలో జీవించే వారి శాతం అంతకుముందున్న రెండు దశాబ్దాలలో (1973 నుండి 1993 వరకు) తగ్గినప్పటికీ, 2004 –2005 లో 407 మిలియన్లుగా ఉన్న పేదల సంఖ్య 2011–12 నాటికి 270 మిలియన్లకు, అంటే ఈ కాలంలో 2.2 శాతం పాయింట్ల సగటు వార్షిక క్షీణతతో తగ్గింది.



**Table 3.1:** Estimates of Poverty in India (Tendulkar Methodology)

| | Poverty ratio (%) | | | Number of poor (in millions) | | |
|---|---|---|---|---|---|---|
| Year | Rural | Urban | Total | Rural | Urban | Combined |
| 1993–94 | 50 | 32 | 45 | 329 | 75 | 404 |
| 2004–05 | 42 | 26 | 37 | 326 | 81 | 407 |
| 2009–10 | 34 | 21 | 30 | 278 | 76 | 355 |
| 2011–12 | 26 | 14 | 22 | 217 | 53 | 270 |

***Source:*** India in figures, 2018, Government of India Central Statistics office. niti.gov.in/state-statistics (accessed on Nov. 15, 2021)

Let's Discuss

Study Table 3.1 and answer the following questions:

- Even if poverty ratio declined between 1993–94 and 2004–05, why did the number of poor remain at about 407 million?
- Are the dynamics of poverty reduction the same in rural and urban India?

## Vulnerable Groups

The proportion of people below poverty line is also not same for all social groups and economic categories in India. Social groups, which are most vulnerable to poverty are Scheduled Caste and Scheduled Tribe households. Similarly, among the economic groups, the most vulnerable groups are the rural agricultural labour households and the urban casual labour households. Graph 3.1 shows the percentage of poor people in all these groups. Although the average for people below poverty line for all groups in India is 22, 43 out of 100 people belonging to Scheduled Tribes are not able to meet their basic needs. Similarly, 34 per cent of casual workers in urban areas are below poverty line. About 34 per cent of casual labour farm (in rural areas) and 29 per cent of Scheduled Castes are also poor. The double disadvantage of being a landless casual wage labour household in the socially disadvantaged social groups of the

**Graph 3.1:** Poverty in India 2011–12: Most Vulnerable Groups




***Source:*** www.worldbank.org/2016/India-s-Poverty-Profile (accessed on 29.09.2021)



**పట్టిక 3.1:** భారతదేశంలో పేదరిక అంచనాలు ( టెండూల్కర్ పద్ధతి )

| | **పేదరిక నిష్పత్తి (%)** | | | **పేద ప్రజల సంఖ్య (మిలియన్లలో)** | | |
|---|---|---|---|---|---|---|
| సంవత్సరం | గ్రామీణ | పట్టణ | మొత్తం | గ్రామీణ | పట్టణ | మొత్తం |
| 1993–94 | 50 | 32 | 45 | 329 | 75 | 404 |
| 2004–05 | 42 | 26 | 37 | 326 | 81 | 407 |
| 2009–10 | 34 | 21 | 30 | 278 | 76 | 355 |
| 2011–12 | 26 | 14 | 22 | 217 | 53 | 270 |

***మూలం:*** అంకెలలో భారతదేశం, 2018, భారత ప్రభుత్వ కేంద్ర గణాంక కార్యాలయం. niti.gov.in/statstatistics (నవంబర్15,2021 నాటికి లభ్యమైన సమాచారం)

### మనం చర్చిద్దాం

పట్టిక 3.1 ను చదివి క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

- 1993–94 మరియు 2004–05 మధ్య పేదరిక నిష్పత్తి తగ్గినప్పటికీ, ఎందుకు 407 మిలియన్ల మంది పేదలుగా మిగిలారు?
- భారతదేశంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పేదరికం తగ్గుదల గమనం ఒకే విధంగా ఉన్నదా?

#### ప్రభావితం అయ్యే సమూహాలు

పేదరిక గీతకు దిగువన ఉన్న ప్రజల నిష్పత్తి కూడా భారతదేశంలోని అన్ని సామాజిక, ఆర్థిక వర్గాలకు సమానంగా లేదు. పేదరికానికి ఎక్కువగా గురవుతున్న సామాజిక వర్గాలు– షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్ తెగల కుటుంబాలు. అలాగే, ఆర్థిక వర్గాలలో పేదరికానికి ఎక్కువగా గురయ్యేవారు ఎవరంటే గ్రామీణ వ్యవసాయ శ్రామిక కుటుంబాలు, పట్టణ సాధారణ శ్రామిక కుటుంబాలు. రేఖాచిత్రం 3.1 అన్ని వర్గాలలో గల పేద ప్రజల శాతాన్ని చూపుచున్నది. భారతదేశంలోని అన్ని వర్గాలలో పేదరిక గీతకు దిగువన ఉన్న వ్యక్తులు సగటున 22 అయినప్పటికీ, షెడ్యూల్డ్ తెగలకు చెందిన ప్రతి 100 మందిలో 43 మంది తమ ప్రాథమిక అవసరాలను తీర్చుకోలేక పోతున్నారు. అదేవిధంగా పట్టణ ప్రాంతాలలో 34 శాతం మంది సాధారణ కార్మికులు పేదరిక గీతకు దిగువన ఉన్నారు. దాదాపు 34 శాతం వ్యవసాయ శ్రామికులు (గ్రామీణ ప్రాంతాల్లో), 29% మంది షెడ్యూల్ కులాల వారు కూడా పేదవారుగా ఉన్నారు. సామాజిక వెనుకబాటుతనంకు గురైన సమూహాలైన షెడ్యూల్ కులాలు లేదా షెడ్యూల్ తెగలలోని భూమి లేని సాధారణ శ్రామిక కుటుంబాల జనాభా రెట్టింపు ప్రతికూలతను

**గ్రాఫ్ 3.1** భారతదేశంలో పేదరికం 2011–12 : ఎక్కువగా ప్రభావితం అయ్యే వర్గాలు




***Source:*** www.worldbank.org/2016/India-s-Poverty-Profile (accessed on 29.09.2021)






**Picture 3.3** Story of Sivaraman

scheduled caste or the scheduled tribe population highlights the seriousness of the problem. Some recent studies have shown that except for the scheduled tribe households, all the other three groups (i.e. scheduled castes, rural agricultural labourers and the urban casual labour households) have seen a decline in poverty in the 1990s.

Apart from these social groups, there is also inequality of incomes within a family. In poor families all suffer, but some suffer more than others. In some cases women, elderly people and female infants are denied equal access to resources available to the family.

### Story of Sivaraman

Sivaraman lives in a small village near Karur town in Tamil Nadu. Karur is famous for its handloom and powerloom fabrics. There are a 100 families in the village. Sivaraman an *Aryunthathiyar* (cobbler) by caste now works as an agricultural labourer for Rs 160 per day. But that's only for five to six months in a year. At other times, he does odd jobs in the town. His wife Sasikala too works with him. But she can rarely find work these days, and even if she does, she's paid Rs 100 per day for the same work that Sivaraman does. There are eight members in the family. Sivaraman's 65 year old widowed mother is ill and




**చిత్రం 3.3** శివరామన్ కథ

అనుభవిస్తున్నారు. ఇది ఈ సమస్య తీవ్రతను ఎత్తి చూపుతుంది. ఇటీవలి కాలంలోని కొన్ని అధ్యయనాల ప్రకారం షెడ్యూల్ తెగల కుటుంబాలు మినహా మిగిలిన మూడు సమూహాలలో (షెడ్యూల్డ్ కులాలు, గ్రామీణ వ్యవసాయ శ్రామికులు, పట్టణ సాధారణ శ్రామిక కుటుంబాలు) 1990లలో పేదరికంలో తగ్గుదల కనపడింది.

ఈ సామాజిక సమూహాలతో పాటు, ఒకే కుటుంబంలో కూడా ఆదాయ అసమానతలు ఉంటాయి. పేద కుటుంబాలలో అందరూ బాధపడతారు కానీ కొందరు మిగతా వారి కంటే ఎక్కువ బాధ పడతారు. కొన్ని సందర్భాలలో స్త్రీలు, వృద్ధులు మరియు స్త్రీ శిశువులు కుటుంబానికి అందుబాటులో ఉన్న వనరులను సమానంగా పొందలేక పోతున్నారు.

### శివరామన్ కథ

శివరామన్ తమిళనాడులోని కరూర్ పట్టణానికి సమీపంలోని ఒక చిన్న గ్రామంలో నివసిస్తున్నాడు. కరూర్ చేనేతబట్టలు, మరమగ్గాలకు ప్రసిద్ధి. ఆ గ్రామంలో 100 కుటుంబాలు ఉంటాయి. ఆర్యున్ *తతియార్ (చెప్పులు కుట్టే)* కులానికి చెందిన శివరామన్ ప్రస్తుతం రోజుకు రూ.160కి వ్యవసాయ కూలీగా పనిచేస్తాడు. అయితే అదికూడా ఏడాదికి ఐదు నుంచి ఆరు నెలలు మాత్రమే. మిగిలిన సమయంలో అతను పట్టణంలో విభిన్నమైన పనులు చేస్తాడు. అతని భార్య శశికళ కూడా అతనితో కలిసి పనిచేస్తుంది. కానీ ఈ రోజుల్లో ఆమెకు చాలా అరుదుగా పని దొరుకుతుంది. శివరామన్ చేసే పనినే ఆమె చేసినా ఆమెకు రోజుకు రూ.100 రూపాయలు చెల్లిస్తారు. అతని కుటుంబంలో ఎనిమిది మంది సభ్యులు ఉన్నారు. శివరామన్ యొక్క 65 ఏళ్ల వితంతువైన తల్లి అనారోగ్యంతో ఉంది.

needs to be helped with her daily chores. He has a 25-year-old unmarried sister and four children aged between 1 year to 16 years. Three of them are girls, the youngest is a son. None of the girls go to school. Buying books and other things for school-going girls is a luxury he cannot afford. Also, he has to get them married at some point of time so he doesn't want to spend on their education now. His mother has lost interest in life and is just waiting to die someday. His sister and elder daughter take care of the household. Sivaraman plans to send his son to school when he comes of age. His unmarried sister does not get along with his wife. Sasikala finds her a burden but Sivaraman can't find a suitable groom due to lack of money. Although the family has difficulty in arranging two meals a day, Sivaraman manages to buy milk once in a while, but only for his son.

**Let's Discuss**

Observe some of the poor families around you and try to find the following:

- Which social and economic group do they belong to?
- Who are the earning members in the family?
- What is the condition of the old people in the family?
- Are all the children (boys and girls) attending schools?

## Inter-State Disparities

Poverty in India also has another aspect or dimension. The proportion of poor people is not the same in every state. Although state level poverty has witnessed a secular decline from the levels of early seventies, the success rate of reducing poverty varies from state to state. Recent estimates show while the all India Head Count Ratio (HCR) was 21.9 per cent in 2011-12 states like Madhya Pradesh, Assam, Uttar Pardesh, Bihar and Odisha had above all India poverty level. As the Graph 3.2 shows, Bihar and Odisha continue to be the two poorest states with poverty ratios of 33.7 and 32.6 per cent respectively. Along with rural poverty, urban poverty is also high in Odisha, Madhya Pradesh, Bihar and Uttar Pradesh.

In comparison, there has been a significant decline in poverty in Kerala, Maharashtra, Andhra Pradesh, Tamil Nadu, Gujarat and West Bengal. States like Punjab and Haryana have traditionally succeeded in reducing poverty with the help of high agricultural growth rates. Kerala has focused more on human resource development. In West Bengal, land reform measures have helped in reducing poverty. In Andhra Pradesh and Tamil Nadu public distribution of food grains could have been responsible for the improvement.

## Global Poverty Scenario

The proportion of people in different countries living in extreme economic poverty— defined by the World Bank as living on less than $1.90 per day—has fallen from 36 per cent in 1990 to 10 per cent in 2015. Although there has been a substantial reduction in global poverty, it is marked with great regional differences. Poverty declined substantially in China and Southeast Asian countries as a result of rapid economic growth and massive investments in human resource development. Number of poors in China has come down from 88.3 per cent in 1981 to 14.7 per cent in 2008 to 0.6 per cent in 2019. In the countries of *South Asia* (India, Pakistan, Sri Lanka, Nepal, Bangladesh, Bhutan) the decline has also



ఆమెకు రోజువారీ పనుల్లో సహాయం అవసరం. అతనికి 25 ఏళ్ల అవివాహిత అయిన సోదరి మరియు ఒక సంవత్సరం నుండి 16 సంవత్సరాల మధ్య వయసు గల నలుగురు పిల్లలు ఉన్నారు. వారిలో ముగ్గురు ఆడపిల్లలు. చివరి వాడు కొడుకు. ఆడపిల్లలు ఎవరూ బడికి వెళ్ళరు. పాఠశాలకు వెళ్లే ఆడపిల్లలకు పుస్తకాలు, ఇతర వస్తువులు కొనడం అనేది అతని స్తోమతకి అతను చెల్లించలేని విలాసవంతమైన విషయం. అలాగే అతను వారికి ఏదో ఒక రోజు వివాహం జరిపించాల్సి ఉంటుంది కాబట్టి ఇప్పుడు వారి చదువుకు ఖర్చు చేయడం అతనికి ఇష్టం లేదు. అతని తల్లి జీవితం మీద ఆసక్తిని కోల్పోయి, ఏదో ఒక రోజు చనిపోవడానికి వేచి ఉంది. అతని సోదరి, పెద్దకుమార్తె ఇంటిని చూసుకుంటారు. శివరామన్ తన కొడుకుకు వయసు రాగానే పాఠశాలకు పంపించాలనే ఉద్దేశంతో ఉన్నాడు. అతని అవివాహిత సోదరికి అతని భార్యతో పొసగదు. శశికళ ఆమెను భారంగా చూస్తుంది. కానీ డబ్బులు లేకపోవడంతో శివరామన్ తగిన వరుడిని వెతకలేక పోతున్నాడు. ఆ కుటుంబం రెండు పూటలా భోజనం చేయడానికి ఇబ్బంది పడుతున్నప్పటికీ, శివరామన్ మాత్రం అప్పుడప్పుడూ కొడుకు కోసం పాలు కొంటాడు.

### మనం చర్చిద్దాం

మీ చుట్టూ ఉన్న కొన్ని పేద కుటుంబాలను గమనించి,ఈ క్రింది వాటిని కనుగొనడానికి ప్రయత్నించండి.

- వారు ఏ సామాజిక, ఆర్థిక వర్గానికి చెందినవారు?
- కుటుంబంలో సంపాదించే సభ్యులు ఎవరు?
- కుటుంబంలో వృద్ధుల పరిస్థితి ఏమిటి?
- పిల్లలందరూ (బాలురు, బాలికలు) పాఠశాలలకు హాజరవుతున్నారా?

### అంతర రాష్ట్ర అసమానతలు

భారతదేశంలో పేదరికం మరొక కోణాన్ని లేదా అంశాన్ని కూడా కలిగి ఉంది. పేదల నిష్పత్తి ప్రతి రాష్ట్రంలోనూ ఒకేలా లేదు. దేశ స్థాయిలో పేదరికం 1970ల ప్రారంభంలో ఉన్నంత తీవ్రత నుండి ఒక లౌకిక క్షీణతను చూపినప్పటికీ, పేదరికాన్ని తగ్గించడంలో విజయాల రేటు ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి మారుతూ ఉంది. ఆల్ ఇండియా హెడ్ కౌంట్ రేషియో (హెచ్ సి ఆర్) 2011–12 లో 21.9 శాతం ఉండగా, మధ్యప్రదేశ్, అసోం, ఉత్తర ప్రదేశ్, బీహార్ మరియు ఒడిస్సా వంటి రాష్ట్రాలలో ఇది దేశ స్థాయి HCR కంటే ఎక్కువగా ఉందని ఇటీవలి అంచనాలు తెలుపుతున్నాయి. 3.2వ రేఖా చిత్రంలో చూపినట్లుగా బీహార్, ఒడిస్సా రాష్ట్రాలు దేశంలో అత్యంత పేద రాష్ట్రాలుగా ఉన్నాయి. వీటి పేదరిక నిష్పత్తులు వరుసగా 33.7 మరియు 32.6% గా ఉన్నాయి. గ్రామీణ పేదరికంతో పాటు ఒడిశా, మధ్యప్రదేశ్, బీహార్ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో పట్టణ పేదరికం కూడా ఎక్కువగా ఉంది.

వీటితో పోలిస్తే కేరళ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, గుజరాత్ మరియు పశ్చిమ బెంగాల్‌లలో పేదరికం గణనీయంగా తగ్గింది. పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాలు అధిక వ్యవసాయ వృద్ధి రేట్లు సహాయంతో పేదరికాన్ని తగ్గించడంలో సంప్రదాయకంగా విజయం సాధించాయి. మానవ వనరుల అభివృద్ధిపై కేరళ ఎక్కువ దృష్టి సారించింది. పశ్చిమ బెంగాల్‌లో భూసంస్కరణ చర్యలు పేదరికాన్ని తగ్గించడంలో సహాయపడ్డాయి. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార ధాన్యాలను పంపిణీ చేయడం ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో పురోగతికి కారణం కావచ్చు.

### ప్రపంచ పేదరిక దృష్టాంతం

ప్రపంచ బ్యాంకు నిర్వచించినట్లుగా రోజుకు $ 1.90 ల కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తూ, వివిధ దేశాలలో తీవ్ర ఆర్థిక పేదరికాన్ని అనుభవిస్తున్న ప్రజల శాతం 1990లోని 36% నుండి 2015 నాటికి 10%కి పడిపోయింది. ప్రపంచ పేదరిక స్థాయిలో గణనీయమైన తగ్గుదల ఉన్నప్పటికీ, ఇది ప్రాంతీయ విభేదాలను కనపరుస్తున్నది. వేగవంతమైన ఆర్థిక వృద్ధి, మానవ వనరుల అభివృద్ధిలో భారీ పెట్టుబడుల ఫలితంగా చైనా మరియు ఆగ్నేయ ఆసియా దేశాలలో పేదరికం గణనీయంగా తగ్గింది. చైనాలో పేదల సంఖ్య 1981లో ఉన్న 88.3 శాతం నుంచి 2008 నాటికి 14.7 శాతానికి, 2019 నాటికి 0.6 శాతానికి తగ్గింది. దక్షిణాసియా (భారతదేశం, పాకిస్తాన్, శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్, భూటాన్) దేశాల్లో ఈ తగ్గుదల వేగంగా ఉంటూ



**Graph 3.2:** Poverty Ratio in Selected Indian States, (As per 2011 Census)




***Source***: Economic Survey 2020–21, Government of India, 2021.

### Let's Discuss

Study the Graph 3.2 and do the following:

- Identify the three states where the poverty ratio is the highest.
- Identify the three states where poverty ratio is the lowest.

been rapid 34 per cent in 2005 to 15.2 per cent in 2014. With decline in the percentage of the poor, the number of poor has also declined significantly from 510.4 million in 2005 to 274.5 million in 2013. Because of different poverty line definition, poverty in India is also shown higher than the national estimates.

In Sub-Saharan Africa, poverty in fact declined from 51 per cent in 2005 to 40.2 per cent in 2018 (see graph 3.3). In Latin America, the ratio of poverty has also declined from 10 per cent in 2005 to 4 per cent in 2018 (see graph 3.3). Poverty has also resurfaced in some of the former socialist countries like Russia, where officially it was non-existent earlier. Table 3.2 shows the proportion of people living under poverty in different countries as defined by the international poverty line (means population below $1.90 a day).



The new sustainable development goals of the United Nations (UN) proposes ending poverty of all types by 2030.

### Let's Discuss

Study the Graph 3.4 and do the following:

- Identify the areas of the world, where poverty ratios have declined.
- Identify the area of the globe which has the largest concentration of the poor.

**Table 3.2:** Poverty: Head Count Ratio Comparison among Some Selected Countries

| Country | % of Population below $1.90 a day (2011ppp) |
|---|---|
| 1. Nigeria | 39.1 (2018) |
| 2. Bangladesh | 14.3 (2016) |
| 3. India | 22.5 (2011) |
| 4. Pakistan | 4.4 (2018) |
| 5. China | 0.5 (2016) |
| 6. Brazil | 4.6 (2019) |
| 7. Indonesia | 2.7 (2019) |
| 8. Sri Lanka | 0.9 (2016) |

***Source***: Poverty and Equity Database, World Bank Data; (databank.worldbank.org) accessed on 01.10.2021.

**రేఖాచిత్రం 3.2:** ఎంపిక చేసిన రాష్ట్రాల్లో పేదరిక నిష్పత్తి (2011 జనాభా లెక్కల ప్రకారం)




***మూలం :*** ఆర్థిక సర్వే 2020–21, భారత ప్రభుత్వం, 2021.

### మనం చర్చిద్దాం

3.2 వ రేఖాచిత్రాన్ని అధ్యయనం చేసి క్రింద సూచించిన వాటిని చేయండి :

- పేదరిక నిష్పత్తి అధికంగా ఉన్న మూడు రాష్ట్రాలను గుర్తించండి.
- పేదరిక నిష్పత్తి తక్కువగా ఉన్న మూడు రాష్ట్రాలను గుర్తించండి.

2005లోని 34 శాతం నుండి 2014లో 15.2 శాతానికి తగ్గింది. పేదల శాతం క్షీణించడంతో పేదల సంఖ్య కూడా 2005సం॥లో 510.4 మిలియన్ల నుండి 2013 నాటికి 274.5 మిలియన్లకు గణనీయంగా తగ్గింది. పేదరిక గీతను వివిధ రకాలుగా నిర్వచించడం వలన భారతదేశంలో పేదరికం జాతీయ అంచనాల కంటే కూడా ఎక్కువగా ఉన్నట్లు చూపించారు.

సబ్ – సహారా ఆఫ్రికాలో వాస్తవానికి పేదరికం 2005 లోని 51 శాతం నుండి 2018 నాటికి 40.2 శాతానికి తగ్గింది (3.3 వ రేఖా చిత్రాన్ని చూడండి). లాటిన్ అమెరికాలో కూడా పేదరిక శాతం 2005 లో ఉన్న 10 శాతం నుండి 2018 నాటికి 4 శాతానికి తగ్గింది (3.3 వ రేఖా చిత్రాన్ని చూడండి). రష్యా వంటి కొన్ని పూర్వ సామ్యవాద దేశాలలో కూడా అధికారికంగా అంతకుముందు ఉనికిలో లేని పేదరికం మళ్లీ తెర పైకి వచ్చింది. అంతర్జాతీయ పేదరిక గీత నిర్వచించినట్లు (రోజుకు $ 1.90ల కంటే తక్కువ సంపాదిస్తున్న జనాభా) వివిధ దేశాలలో పేదరికం కింద నివసిస్తున్న ప్రజల నిష్పత్తిని పట్టిక 3.2 చూపిస్తుంది.

ఐక్యరాజ్యసమితి (UNO) యొక్క నూతన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు 2030 నాటికి అన్ని రకాలైన పేదరికాన్ని అంతం చేయాలని ప్రతిపాదించాయి.

### మనం చర్చిద్దాం

3.4 వ రేఖాచిత్రాన్ని అధ్యయనం చేసి క్రింద సూచించిన వాటిని చేయండి :

- ప్రపంచంలో పేదరిక శాతం తగ్గిన ప్రాంతాలను గుర్తించండి.
- ప్రపంచంలో పేదలు ఎక్కువగా కేంద్రీకృతం అయిన ప్రాంతంను గుర్తించండి?

**పట్టిక 3.2** పేదరికం: తలసరి గణన నిష్పత్తి
(కొన్ని ఎంచుకున్న దేశాల మధ్య పోలికలు)

| దేశం | రోజుకు **$1.90** ల కంటే తక్కువగా పొందుతున్న జనాభా శాతం **(2011ppp)** |
|---|---|
| 1. నైజీరియ | 39.1 (2018) |
| 2. బంగ్లాదేశ్ | 14.3 (2016) |
| 3. భారతదేశం | 22.5 (2011) |
| 4. పాకిస్తాన్ | 4.4 (2018) |
| 5. చైనా | 0.5 (2016) |
| 6. బ్రెజిల్ | 4.6 (2019) |
| 7. ఇండోనేషియా | 2.7 (2019) |
| 8. శ్రీలంక | 0.9 (2016) |

***మూలం*** : Poverty and Equity Database, World Bank Data; (databank.worldbank.org) accessed on 01.10.2021.



**Graph 3.3:** Share of people living on $1.90 a day, 2005–2019




***Source***: Poverty and Equity Database; World Bank
(http://databank.worldbank.org/data/reports.aspx?source=poverty-and-equity-database)

**Graph 3.4:** Number of poor by region ($ 1.90 per day) in millions




By 2030, forecasts indicate that nearly 9 in10 of the extreme poor will live in Sub-Saharan Africa.

***Source***: World Bank PovcalNet and Poverty & Equity Data Portal
(http://databank.worldbank.org/data/reports.aspx?source=poverty-and-equity-database)



**రేఖా చిత్రం 3.3** రోజుకు $1.90 ల మీద ఆధారపడి జీవిస్తున్న జనాభా శాతం,2005-2019.




**మూలం :** Poverty and Equity Database; World Bank
(http://databank.worldbank.org/data /reports. aspx?source=poverty -and -equity -database )

**రేఖా చిత్రం 3.4:** ప్రాంతాల వారీగా (రోజుకు $1.90 లు) మిలియన్‌లలో పేదల సంఖ్య




2030 నాటికి 10 మంది నిరుపేదలలో 9 మంది సబ్-సహారా ఆఫ్రికాలో నివసిస్తారని అంచనాలు తెలియజేస్తున్నాయి.

**మూలం :** World Bank PovcalNet and Poverty & Equity Data Portal
(http://databank.worldbank.org/data /reports. aspx?source=poverty -and -equity -database )

## Causes of Poverty

There were a number of causes for the widespread poverty in India. One historical reason is the low level of economic development under the British colonial administration. The policies of the colonial government ruined traditional handicrafts and discouraged development of industries like textiles. The low rate of growth persisted until the nineteen-eighties. This resulted in less job opportunities and low growth rate of incomes. This was accompanied by a high growth rate of population. The two combined to make the growth rate of per capita income very low. The failure at both the fronts: promotion of economic growth and population control perpetuated the cycle of poverty.

With the spread of irrigation and the Green revolution, many job opportunities were created in the agriculture sector. But the effects were limited to some parts of India. The industries, both in the public and the private sector, did provide some jobs. But these were not enough to absorb all the job seekers. Unable to find proper jobs in cities, many people started working as rickshaw pullers, vendors, construction workers, domestic servants etc. With irregular small incomes, these people could not afford expensive housing. They started living in slums on the outskirts of the cities and the problems of poverty, largely a rural phenomenon also became the feature of the urban sector.

Another feature of high poverty rates has been the huge income inequalities. One of the major reasons for this is the unequal distribution of land and other resources. Despite many policies, we have not been able to tackle the issue in a meaningful manner. Major policy initiatives like land reforms which aimed at redistribution of assets in rural areas have not been implemented properly and effectively by most of the state governments. Since lack of land resources has been one of the major causes of poverty in India, proper implementation of policy could have improved the life of millions of rural poor.

Many other socio-cultural and economic factors also are responsible for poverty. In order to fulfil social obligations and observe religious ceremonies, people in India, including the very poor, spend a lot of money. Small farmers need money to buy agricultural inputs like seeds, fertilizer, pesticides etc. Since poor people hardly have any savings, they borrow. Unable to repay because of poverty, they become victims of indebtedness. So the high level of indebtedness is both the cause and effect of poverty.

## Anti-Poverty Measures

Removal of poverty has been one of the major objectives of Indian developmental strategy. The current anti-poverty strategy of the government is based broadly on two planks (1) promotion of economic growth (2) targeted anti-poverty programmes.

Over a period of thirty years lasting up to the early eighties, there were little per capita income growth and not much reduction in poverty. Official poverty estimates which were about 45 per cent in the early 1950s remained the same even in the early eighties. Since the eighties, India's economic growth has been one of the fastest in the world. The growth rate jumped from the average of about 3.5 per cent a year in the 1970s to about 6 per cent during the 1980s and 1990s. The higher growth rates have helped significantly in the reduction of poverty. Therefore, it is becoming clear that there is a strong link between economic growth and poverty reduction. Economic growth widens opportunities and provides the resources needed to invest in human development. This also encourages people



## పేదరికానికి గల కారణాలు

భారతదేశంలో పేదరికం విస్తృతంగా ఉండటానికి అనేక కారణాలు ఉన్నాయి. బ్రిటిష్ వలస పాలనలో జరిగిన తక్కువ స్థాయి ఆర్థికాభివృద్ధి అనేది ఒక చారిత్రక కారణం. వలస ప్రభుత్వ విధానాలు సంప్రదాయక హస్తకళలను నాశనం చేశాయి. వస్త్రాలు వంటి పరిశ్రమల అభివృద్ధిని నిరుత్సాహ పరిచాయి. 1980ల వరకు తక్కువ వృద్ధి రేటు కొనసాగింది. దీని వలన తక్కువ ఉద్యోగ అవకాశాలు, తక్కువ ఆదాయ వృద్ధిరేటు జరిగింది. దీనితోపాటుగా జనాభా వృద్ధిరేటు అధికంగా ఉంది. ఈ రెండూ కలిసి తలసరి ఆదాయ వృద్ధిరేటు చాలా తక్కువగా ఉండేలా చేశాయి. ఈ రెండు రంగాలలో: ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం, జనాభా నియంత్రణలోను వైఫల్యం చెందడం వలన పేదరిక చక్రంను శాశ్వతంగా మారింది.

నీటిపారుదల, హరిత విప్లవం విస్తరించడంతో వ్యవసాయ రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు ఏర్పడ్డాయి. అయితే దీని ప్రభావం భారతదేశంలోని కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలోని పరిశ్రమలు రెండూ కూడా కొన్ని ఉద్యోగాలను కల్పించాయి. కానీ ఇవి ఉద్యోగార్థులందరికీ సరిపోలేదు. నగరాలలో సరైన ఉద్యోగాలు దొరకక చాలామంది రిక్షా కార్మికులుగా, వీధి వ్యాపారులుగా, నిర్మాణ కార్మికులుగా, గృహ సేవకులుగా పనిచేయడం ప్రారంభించారు. ఈ క్రమం లేని తక్కువ ఆదాయాలతో ప్రజలు ఖరీదైన గృహాలలో ఉండలేరు. వీరు నగరాల శివార్లలోని మురికివాడలలో నివసించడం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా కనిపించే ఈ పేదరిక సమస్యలు పట్టణ ప్రాంత లక్షణంగా కూడా మారిపోయాయి.

అధిక పేదరికం యొక్క మరొక లక్షణం భారీ ఆదాయ అసమానతలు కలిగి ఉండడం. భూమి, ఇతర వనరుల అసమాన పంపిణీ అనేది దీనికి గల ప్రధాన కారణాలలో ఒకటి. అనేక విధానాలు ఉన్నప్పటికీ మనం ఈ అంశాన్ని అర్థవంతమైన రీతిలో పరిష్కరించ లేకపోయాము. గ్రామీణ ప్రాంతాలలో ఆస్తుల పునః పంపిణీ లక్ష్యంగా ప్రారంభించిన భూసంస్కరణలు వంటి ప్రధాన విధాన చర్యలను సరియైన రీతి లోను, సమర్థవంతం గాను చాలా రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయలేదు. భూవనరుల కొరత అనేది భారతదేశంలో పేదరికానికి గల ప్రధాన కారణాలలో ఒకటిగా ఉంది కాబట్టి, భూ సంస్కరణల విధానాన్ని సరిగ్గా అమలు చేసి ఉంటే, లక్షలాది గ్రామీణ పేదల జీవితాలు మెరుగుపడి ఉండేవి.

అనేక ఇతర సామాజిక-సాంస్కృతిక మరియు ఆర్థిక కారకాలు కూడా పేదరికానికి కారణం అవుతున్నాయి. సామాజిక బాధ్యతలను నెరవేర్చడానికి, మతపరమైన వేడుకలను చేయడానికి నిరుపేదలతో సహా భారతదేశంలోని ప్రజలు చాలా డబ్బు ఖర్చు చేస్తారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు మొదలైన వ్యవసాయ పరికరాలను కొనుగోలు చేయడానికి చిన్న రైతులకు డబ్బు అవసరం. పేదలకు పొదుపు చేసుకున్న ధనం చాలా తక్కువ కాబట్టి వారు అప్పు తీసుకుంటారు. పేదరికం కారణంగా అప్పులను తిరిగి చెల్లించలేక, ఋణ బాధితులుగా మారుతున్నారు. కాబట్టి పేదరికానికి కారణం, పేదరికం యొక్క ప్రభావం రెండింటికి కూడా ఋణ భారం అధిక స్థాయిలో ఉండటమే.

## పేదరిక నిర్మూలన చర్యలు

భారతీయ అభివృద్ధి వ్యూహం యొక్క ప్రధాన లక్ష్యాలలో పేదరిక నిర్మూలన ఒకటి. ప్రభుత్వం యొక్క ప్రస్తుత పేదరిక నిర్మూలన వ్యూహం ప్రధానంగా రెండు విషయాలపై ఆధారపడి ఉంది. అవి (1) ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం (2) పేదరిక నిర్మూలన లక్ష్యంగా కార్యక్రమాలు చేపట్టడం.

1980 దశకము తొలి భాగం వరకు కొనసాగిన 30 సంవత్సరాల కాలంలో తలసరి ఆదాయ వృద్ధి తక్కువగా ఉంది. పేదరికంలో తగ్గుదల పెద్దగా లేదు. 1950 దశకము తొలి భాగంలో 45శాతంగా ఉన్న అధికారిక పేదరిక అంచనాలు 1980 దశకము తొలి భాగం నాటికి కూడా అలాగే ఉన్నాయి. 1980 దశకం నుండి భారతదేశ ఆర్థిక వృద్ధి ప్రపంచంలో వేగవంతంగా వృద్ధి చెందుతున్న వాటిలో ఒకటిగా ఉంది. 1970 లలో సగటున సంవత్సరానికి 3.5% గా ఉన్న ఈ వృద్ధి రేటు 1980, 1990 దశకాల నాటికి సుమారుగా 6 శాతానికి పెరిగింది. అధిక ఆర్థిక వృద్ధి రేట్లు పేదరికాన్ని తగ్గించడంలో గణనీయంగా సహాయపడ్డాయి. అందువల్ల ఆర్థిక వృద్ధికి, పేదరికంలో తగ్గుదలకు మధ్య బలమైన సంబంధం ఉందని స్పష్టమవుచున్నది. ఆర్థికవృద్ధి అవకాశాలను విస్తృత పరుస్తుంది, మానవ అభివృద్ధిలో పెట్టుబడి పెట్టడానికి అవసరమైన వనరులను సమకూరుస్తుంది.



to send their children, including the girl child, to schools in the hope of getting better economic returns from investing in education. However, the poor may not be able to take direct advantage from the opportunities created by economic growth. Moreover, growth in the agriculture sector is much below expectations. This has a direct bearing on poverty as a large number of poor people live in villages and are dependent on agriculture.

In these circumstances, there is a clear need for targeted anti-poverty programmes. Although there are so many schemes which are formulated to affect poverty directly or indirectly, some of them are worth mentioning. *Mahatma Gandhi National Rural Employment Guarantee Act, 2005* aims to provide 100 days of wage employment to every household to ensure livelihood security in rural areas. It also aimed at sustainable development to address the cause of draught, deforestation and soil erosion. One-third of the proposed jobs have been reserved for women. The scheme provided employment to 220 crores person days of employment to 4.78 crore households. The share of SC, ST, Women person days in the scheme are 23 per cent, 17 per cent and 53 per cent respectively. The average wage has increased from 65 in 2006–07 to 132 in 2013–14. Recently, in March 2018, the wage rate for unskilled manual workers has been revised, state wise, the range of wage rate for different states and union territories lies in between ₹ 281 per day (for the workers in Haryana) to ₹ 168 per day (for the workers of Bihar and Jharkhand).

*Prime Minister Rozgar Yozana* (PMRY) is another scheme which was started in 1993. The aim of the programme is to create self-employment opportunities for educated unemployed youth in rural areas and small towns. They are helped in setting up small business and industries. *Rural Employment Generation Programme* (REGP) was launched in 1995. The aim of the programme is to create self-employment opportunities in rural areas and small towns. A target for creating 25 lakh new jobs has been set for the programme under the Tenth Five Year plan. *Swarnajayanti Gram Swarozgar Yojana* (SGSY) was launched in 1999. The programme aims at bringing the assisted poor families above the poverty line by organising them into self help groups through a mix of bank credit and government subsidy. Under the *Pradhan Mantri Gramodaya Yozana* (PMGY) launched in 2000, additional central assistance is given to states for basic services such as primary health, primary education, rural shelter, rural drinking water and rural electrification. Another important scheme is *Antyodaya Anna Yozana* (AAY) about which you will be reading more in the next chapter.

The results of these programmes have been mixed. One of the major reasons for less effectiveness is the lack of proper implementation and right targeting. Moreover, there has been a lot of overlapping of schemes. Despite good intentions, the benefits of these schemes are not fully reached to the deserving poor. Therefore, the major emphasis in recent years is on proper monitoring of all the poverty alleviation programmes.

## The Challenges Ahead

Poverty has certainly declined in India. But despite the progress, poverty reduction remains India's most compelling challenge. Wide disparities in poverty are visible between rural and urban areas and among different states.

విద్యలో పెట్టుబడి పెట్టడం ద్వారా మంచి ఆర్థిక ఫలాలను పొందవచ్చనే ఆశతో బాలికలతో సహా వారి పిల్లలను పాఠశాలకు పంపడానికి కూడా ఇది ప్రజలను ప్రోత్సహిస్తుంది. అయితే ఆర్థిక వృద్ధి ద్వారా సృష్టించిన అవకాశాలను పేదలు నేరుగా ఉపయోగించుకోలేక పోవచ్చు. పైగా వ్యవసాయ రంగంలోని వృద్ధి ఆశించిన దానికంటే చాలా తక్కువగా ఉంది. అధిక సంఖ్యాక పేదలలో ఎక్కువ మంది గ్రామాల్లో నివసిస్తూ ఉండటం, వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నందున ఇది పేదరికం పై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది.

ఈ పరిస్థితులలో పేదరిక నిర్మూలన లక్ష్యం కాగల కార్యక్రమాల ఆవశ్యకత స్పష్టంగా ఉంది. పేదరికాన్ని ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావితం చేయడానికి అనేక పథకాలు రూపొందించినప్పటికీ, వాటిలో కొన్ని చెప్పుకోదగినవి ఉన్నాయి. *మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, 2005* గ్రామీణ ప్రాంతాల్లో జీవనోపాధికి భద్రత కల్పించే ఉద్దేశంతో ప్రతి ఇంటికి 100 రోజుల వేతన ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కరువు, అటవీ నిర్మూలన, మృత్తికా క్రమక్షయం లాంటి వాటిని పరిష్కరించడానికి, ఈ పథకం సుస్థిరాభివృద్ధిని కూడా లక్ష్యంగా చేసుకుంది. ప్రతిపాదిత ఉద్యోగాల్లో మూడింట ఒక వంతును మహిళలకు కేటాయించారు. ఈ పథకం 4.78 కోట్ల కుటుంబాలకు 220 కోట్ల వ్యక్తి ఉపాధి రోజులను కల్పించింది. ఈ పథకంలో SC, ST, మహిళా వ్యక్తి రోజుల వాటా వరుసగా 23%, 17% మరియు 53% గా ఉంది. 2006-07లో ₹ 65గా ఉన్న సగటు వేతనం, 2013 -14 సం॥ నాటికి ₹ 132 కు పెరిగింది. ఇటీవల మార్చి 2018లో నైపుణ్యం లేని చేతి పని కార్మికుల వేతన రేటును రాష్ట్రాల వారీగా సవరించారు. వివిధ రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల వేతన రేటు పరిధి రోజుకు ₹ 281 (హర్యానా లోని కార్మికులకు) నుండి రోజుకు ₹ 168 (బీహార్, జార్ఖండ్ లోని కార్మికులకు) మధ్యలో ఉంది.

*ప్రధానమంత్రి రోజ్ గారి యోజన (PMRY)* అనేది 1993లో ప్రారంభమైన మరొక పథకం. గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాలలోని అక్షరాస్యులైన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం. చిన్న చిన్న వ్యాపారాలు, పరిశ్రమల స్థాపనలో వారికి సహాయం చేశారు. *గ్రామీణ ఉపాధి కల్పన కార్యక్రమం (REGP)* 1995లో ప్రారంభించారు . గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాలలో స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం. పదో పంచవర్ష ప్రణాళికా కాలంలో ఈ కార్యక్రమం కింద 25 లక్షల కొత్త ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించారు. *స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్ గార్ యోజన (SGSY)*ను 1999లో ప్రారంభించారు. బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం, ప్రభుత్వ రాయితీలు రెండింటి ద్వారా సహాయం పొందిన పేద కుటుంబాలను స్వయం సహాయక గ్రూపులుగా ఏర్పాటు చేయడం ద్వారా వారిని పేదరిక గీతకు ఎగువకు తీసుకురావడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం. 2000 సంవత్సరంలో ప్రారంభించిన *ప్రధాన మంత్రి గ్రామోదయ యోజన (PMGY)* క్రింద ప్రాథమిక ఆరోగ్యం, ప్రాథమిక విద్య, గ్రామీణ వసతి, గ్రామీణ త్రాగునీరు మరియు గ్రామీణ విద్యుదీకరణ వంటి ప్రాథమిక సేవల కోసం రాష్ట్రాలకు అదనంగా కేంద్ర సహాయం అందించారు. మరొక ముఖ్యమైన పథకమైన *అంత్యోదయ అన్న యోజన (AAY)* గురించి మీరు తదుపరి అధ్యాయంలో మరింత చదువుతారు.

ఈ కార్యక్రమాల ఫలితాలు మిశ్రమంగా ఉన్నాయి. సరిగా అమలు చేయకపోవడం, సరైన లక్ష్యం లేకపోవడం అనేది ఈ కార్యక్రమాలు తక్కువ ప్రభావం చూపడానికి గల కారణాలలో ఒకటి. అంతేకాకుండా చాలా పథకాలు ఒకదానికొకటి దగ్గరగా ఉన్నాయి. మంచి ఉద్దేశం ఉన్నప్పటికీ, ఈ పథకాల ప్రయోజనాలు అర్హులైన పేదలకు పూర్తిగా అందలేదు. అందువల్ల ఇటీవల సంవత్సరాలలో అన్ని పేదరిక నిర్మూలన కార్యక్రమాలను సరిగా పర్యవేక్షణ చేయడం మీద ప్రధానంగా దృష్టి పెట్టారు.

## ముందున్న సవాళ్లు

భారతదేశంలో పేదరికం ఖచ్చితంగా తగ్గింది. కానీ పురోగతి ఉన్నప్పటికీ, పేదరికాన్ని తగ్గించడం అనేది భారతదేశానికి అత్యంత బలమైన సవాలుగా మిగిలింది. గ్రామీణ - పట్టణ ప్రాంతాల మధ్య, వివిధ రాష్ట్రాల మధ్య పేదరికంలో తీవ్రమైన అసమానతలు కనిపిస్తున్నాయి.



Certain social and economic groups are more vulnerable to poverty. Poverty reduction is expected to make better progress in the next ten to fifteen years. This would be possible mainly due to higher economic growth, increasing stress on universal free elementary education, declining population growth, increasing empowerment of the women and the economically weaker sections of society.

The official definition of poverty, however, captures only a limited part of what poverty really means to people. It is about a "minimum" subsistence level of living rather than a "reasonable" level of living. Many scholars advocate that we must broaden the concept into *human poverty*. A large number of people may have been able to feed themselves. But do they have education? Or shelter? Or health care? Or job security? Or self-confidence? Are they free from caste and gender discrimination? Is the practice of child labour still common? Worldwide experience shows that with development, the definition of what constitutes poverty also changes. Eradication of poverty is always a moving target. Hopefully we will be able to provide the minimum "necessary" in terms of only income to all people by the end of the next decade. But the target will move on for many of the bigger challenges that still remain: providing health care, education and job security for all, and achieving gender equality and dignity for the poor. These will be even bigger tasks.

## Summary

You have seen in this chapter that poverty has many dimensions. Normally, this is measured through the concept of "poverty line". Through this concept we analysed main global and national trends in poverty. But in recent years, analysis of poverty is becoming rich through a variety of new concepts like social exclusion. Similarly, the challenge is becoming bigger as scholars are broadening the concept into *human poverty.*

## Exercises

1. Describe how the poverty line is estimated in India?
2. Do you think that present methodology of poverty estimation is appropriate?
3. Describe poverty trends in India since 1973?
4. Discuss the major reasons for poverty in India?
5. Identify the social and economic groups which are most vulnerable to poverty in India.
6. Give an account of interstate disparities of poverty in India.
7. Describe global poverty trends.
8. Describe current government strategy of poverty alleviation?
9. Answer the following questions briefly
   (i) What do you understand by human poverty?
   (ii) Who are the poorest of the poor?
   (iii) What are the main features of the National Rural Employment Guarantee Act 2005?



కొన్ని సామాజిక –ఆర్థిక సమూహాలు పేదరికానికి ఎక్కువగా లోనవుతాయి. వచ్చే పది నుంచి 15 ఏళ్లలో పేదరికంలో తగ్గుదల మెరుగైన ప్రగతిని సాధిస్తుందని నమ్ముతున్నారు. ఇది ప్రధానంగా అధిక ఆర్థిక వృద్ధి, సార్వత్రిక ఉచిత ప్రాథమిక విద్య మీద ఒత్తిడి పెంచడం, జనాభా పెరుగుదల తగ్గడం, మహిళలు మరియు సమాజంలోని ఆర్థికంగా బలహీన వర్గాల సాధికారతను పెంచడం వలన సాధ్యం కావచ్చు.

ఏది ఏమైనప్పటికీ, ప్రజలకు నిజంగా పేదరికం అంటే ఏమిటి అనే దానిలో పరిమిత భాగాన్ని మాత్రమే అధికారిక పేదరిక నిర్వచనం సంగ్రహిస్తుంది. ఇది ఒక “సహేతుకమైన” జీవన స్థాయిలో జీవించడం కంటే కూడా ఒక “కనీస జీవనాధార” స్థాయిలో జీవించడానికి సంబంధించినది. చాలామంది పండితులు పేదరిక భావనను *మానవ పేదరికంగా* మనం విస్తృత పరచాలని చెబుతారు. ఎక్కువమంది ప్రజలు తమను తాము పోషించుకోవచ్చు. కానీ వారికి విద్య ఉందా? ఆశ్రయం ఉందా? ఆరోగ్య సంరక్షణ ఉందా? ఉద్యోగ భద్రత ఉందా? ఆత్మవిశ్వాసం ఉందా? వీరు కుల మరియు లింగ వివక్షత నుండి విముక్తి పొందారా? బాల కార్మికుల పద్ధతి ఇప్పటికీ సర్వ సాధారణమా ? అభివృద్ధితో పేదరికానికి ఉన్న నిర్వచనం కూడా మారుతుందని ప్రపంచవ్యాప్త అనుభవం చెబుతోంది. పేదరిక నిర్మూలన అనేది నిరంతరం మారుతున్న లక్ష్యం. రాబోయే దశాబ్దం చివరి నాటికి ప్రజలందరికీ ఆదాయం పరంగా మాత్రమే కనీస “అవసరాలు” మనం అందించగలమని ఆశిద్దాం. కానీ ఇప్పటికీ మిగిలి ఉన్న అనేక పెద్ద సవాళ్ల మీదకు లక్ష్యం మరలుతుంది: అందరికి ఆరోగ్య సంరక్షణ, విద్య మరియు ఉద్యోగ భద్రతను అందించడం, లింగ సమానత్వం సాధించడం మరియు పేద వారికి ఆత్మ గౌరవాన్ని సాధించడం. ఇవన్నీ ఇంకా క్లిష్టమైన సమస్యలు.

## సారాంశం

పేదరికానికి అనేక కోణాలు ఉన్నాయని మీరు ఈ అధ్యాయంలో చూశారు. సాధారణంగా దీనిని “పేదరిక గీత” అనే భావన ద్వారా కొలుస్తారు. ఈ భావన ద్వారా ప్రధానంగా ప్రపంచ, జాతీయ పేదరికంలోని పోకడలను మనం విశ్లేషించాము. కానీ ఇటీవల కాలంలో సామాజిక వెలివేత వంటి వివిధ కొత్త భావనల ద్వారా పేదరికం యొక్క విశ్లేషణ గొప్పగా మారుతోంది. అదేవిధంగా పండితులు ఈ భావనను *మానవ పేదరికంగా* విస్తృతం చేస్తున్నందున ఈ సవాలు పెద్దగా మారుతున్నది.

## అభ్యాసాలు

1. భారతదేశంలో పేదరిక గీతను ఎలా అంచనా వేస్తారో వివరించండి?
2. పేదరికాన్ని అంచనా వేయడానికి అనుసరిస్తున్న ప్రస్తుత విధానం సరైనదని మీరు భావిస్తున్నారా?
3. 1973 నుండి భారతదేశంలోని పేదరిక పోకడలను వివరించండి?
4. భారతదేశంలో పేదరికానికి గల ప్రధాన కారణాలను చర్చించండి?
5. భారతదేశంలో పేదరికానికి ఎక్కువగా గురయ్యే సామాజిక- ఆర్థిక సమూహాలను గుర్తించండి?
6. భారతదేశంలో పేదరికం యొక్క అంతర రాష్ట్ర అసమానతలను తెలియజేయండి?
7. ప్రపంచ పేదరిక పోకడలను వివరించండి?
8. ప్రస్తుత ప్రభుత్వం యొక్క పేదరిక నిర్మూలన వ్యూహాన్ని వివరించండి?
9. ఈ క్రింది ప్రశ్నలకు క్లుప్తంగా సమాధానాలు ఇవ్వండి.
   (!) మానవ పేదరికం అంటే మీరు ఏమి అర్థం చేసుకున్నారు?
   (!!) పేదలలో నిరు పేదలు ఎవరు?
   (!!!) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం, 2005 యొక్క ప్రధాన లక్షణాలు ఏమిటి?



## References


Deaton, Angus and Valerie Kozel (Eds.) 2005. *The Great Indian Poverty Debate*. MacMillan India Limited, New Delhi.

*Economic Survey 2015–2016*. Ministry of Finance, Government of India, New Delhi. (Chapter on social sectors, [Online web] URL: http://indiabudget.nic.in/es_2004-05/social.htm)

*Mid-Term Appraisal of the Tenth Five Year Plan 2002–2007*. Planning Commission, New Delhi. Part II, Chapter 7: Poverty Elimination and Rural Employment, [Online web] URL: http://www.planningcommission.nic.in/midterm/english-pdf/chapter-07.pdf

*National Rural Employment Guarantee Act 2005*. [Online web] URL: http://rural.nic.in/rajaswa.pdf

Panagriya Arvind and Vishal More *'Poverty by social, religious and economic groups in India and its largest state'*, working paper no. 2013-14, Programme on Indian economic policies, Columbia University.

*Tenth Five Year Plan 2002–2007*. Planning Commission, New Delhi. (Chapter 3.2, Poverty Alleviation in Rural India: Strategy and Programmes, [Online web] URL: http://www.planningcommission.nic.in/plans/planrel/fiveyr/10th/volume2/v2_ch3_2.pdf

*World Development Indicators 2016*. Featuring the Suistainable Development Goals, The World Bank.

## References


DEATON, ANGUS AND VALERIE KOZEL (Eds.) 2005. *The Great Indian Poverty Debate*. MacMillan India Limited, New Delhi.

*Economic Survey 2015–2016*. Ministry of Finance, Government of India, New Delhi. (Chapter on social sectors, [Online web] URL: http://indiabudget.nic.in/es_2004-05/social.htm)

*Mid-Term Appraisal of the Tenth Five Year Plan 2002–2007*. Planning Commission, New Delhi. Part II, Chapter 7: Poverty Elimination and Rural Employment, [Online web] URL: http://www.planningcommission.nic.in/midterm/english-pdf/chapter-07.pdf

*National Rural Employment Guarantee Act 2005*. [Online web] URL: http://rural.nic.in/rajaswa.pdf

PANAGRIYA ARVIND AND VISHAL MORE *'Poverty by social, religious and economic groups in India and its largest state'*, working paper no. 2013-14, Programme on Indian economic policies, Columbia University.

*Tenth Five Year Plan 2002–2007*. Planning Commission, New Delhi. (Chapter 3.2, Poverty Alleviation in Rural India: Strategy and Programmes, [Online web] URL: http://www.planningcommission.nic.in/plans/planrel/fiveyr/10th/volume2/v2_ch3_2.pdf

*World Development Indicators 2016*. Featuring the Suistainable Development Goals, The World Bank.

Chapter 4

# Food Security in India

## Overview

- Food security means availability, accessibility and affordability of food to all people at all times. The poor households are more vulnerable to food insecurity whenever there is a problem of production or distribution of food crops. Food security depends on the Public Distribution System (PDS) and government vigilance and action at times, when this security is threatened.

### What is food security?

Food is as essential for living as air is for breathing. But food security means something more than getting two square meals. Food security has following dimensions

(a) *availability of food* means food production within the country, food imports and the previous years stock stored in government granaries.

(b) *accessibility* means food is within reach of every person.

(c) *affordability* implies that an individual has enough money to buy sufficient, safe and nutritious food to meet one's dietary needs.

Thus, food security is ensured in a country only if (1) enough food is available for all the persons (2) all persons have the capacity to buy food of acceptable quality and (3) there is no barrier on access to food.

> In the 1970s, food security was understood as the "availability at all times of adequate supply of basic foodstuffs" (UN, 1975). Amartya Sen added a new dimension to food security and emphasised the "access" to food through what he called 'entitlements' — a combination of what one can produce, exchange in the market alongwith state or other socially provided supplies. Accordingly, there has been a substantial shift in the understanding of food security. The 1995 World Food Summit declared, "Food security at the individual, household, regional, national and global levels exists when all people, at all times, have physical and economic access to sufficient, safe and nutritious food to meet their dietary needs and food preferences for an active and healthy life" (FAO, 1996, p.3). The declaration further recognises that "poverty eradication is essential to improve access to food".

### Why food security?

The poorest section of the society might be food insecure most of the times while persons above the poverty line might also be food insecure when the country faces a national disaster/calamity like earthquake, drought, flood, tsunami, widespread failure of crops causing famine, etc. ***How is food security affected during a calamity?*** Due to a natural calamity, say drought, total production of foodgrains decreases. It creates a shortage of food in the affected areas. Due to shortage of food, the prices goes up. At the high prices, some people cannot afford to buy food. If such calamity happens in a very wide spread area or is stretched over a longer time period, it may cause a situation of starvation. A massive starvation might take a turn of famine.

*A Famine is characterised by wide spread deaths due to starvation and*



# 4

అధ్యాయం

M1L7M4

# భారతదేశంలో ఆహార భద్రత

## పర్యావలోకనం

- ప్రజలందరికీ అన్ని సమయాలలో గల ఆహార లభ్యత, పొందే సౌలభ్యత మరియు స్తోమతను ఆహార భద్రతగా చెప్పవచ్చు. ఆహార పంటల ఉత్పత్తి లేదా పంపిణీలో సమస్య ఎదురైనప్పుడు పేద కుటుంబాలు ఎక్కువగా ఆహార అభద్రతకు గురవుతాయి. ఈ ఆహార భద్రత ప్రజా పంపిణీ వ్యవస్థ మీద, ఆహార భద్రతకు ముప్పు ఏర్పడిన సమయాల్లో పాటించే ప్రభుత్వ నిఘా, చర్యలు మీద ఆధారపడి ఉంటుంది.

**ఆహార భద్రత అంటే ఏమిటి ?**

శ్వాసించడానికి గాలి ఎంత అవసరమో, జీవించడానికి ఆహారం కూడా అంతే అవసరం. కానీ ఆహార భద్రత అంటే రోజుకు రెండు పూటలా భోజనం పొందడం కంటే ఎక్కువ. ఆహార భద్రత ఈ క్రింది కోణాలను కలిగి ఉంటుంది.

(a) *ఆహార లభ్యత* దేశంలోని ఆహార ఉత్పత్తి, ఆహార దిగుమతులు, ప్రభుత్వ ధాన్యాగారాలలో నిల్వ చేసి ఉన్న గత సంవత్సరపు నిల్వలను సూచిస్తుంది.

(b) *సౌలభ్యత* ఆహారం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండటాన్ని సూచిస్తుంది.

(c) *స్తోమత* ఒక వ్యక్తి తనకు సరిపడినంత, రక్షిత పోషకాహారాన్ని కొనుగోలు చేయడానికి అవసరమైన డబ్బును కలిగి ఉండటాన్ని సూచిస్తుంది.

ఈ విధంగా ఒక దేశంలో ఆహార భద్రత ఎప్పుడు ఉంటుందంటే – (1) వ్యక్తులందరికీ తగినంత ఆహారం అందుబాటులో ఉన్నప్పుడు. (2) వ్యక్తులందరూ వారికి సరిపడేంత ఆమోదయోగ్యమైన నాణ్యత కలిగిన ఆహారాన్ని కొనుగోలు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నప్పుడు. (3) ఆహారాన్ని పొందడంలో ఎటువంటి ఆటంకం లేనప్పుడు.

**ఆహార భద్రత ఎందుకు?**

సమాజంలోని పేదవారు చాలాసార్లు ఆహార అభద్రతకు లోనుకాగా, జాతీయ విపత్తులు/వైపరీత్యాలు అనగా భూకంపాలు, కరువులు, వరదలు, సునామి, విపరీత పంటనష్టం కారణంగా

1970 వ దశకంలో ఆహార భద్రత అంటే "ప్రాథమిక ఆహార పదార్థాలు అన్ని సమయాలలో తగినంత లభ్యత" అని అర్థంచేసుకొనేవారు (UN 1975). అమర్త్యసేన్ ఆహారభద్రతకు కొత్త కోణాన్ని జోడించారు, అతను "హక్కులుగా" పిలిచినటువంటి వాటి ద్వారా ఆహారాన్ని పొందే సౌలభ్యతను పునరుద్ఘాటించారు. ఒకరు ఉత్పత్తి చేయకల్గిన, ప్రభుత్వం లేదా ఇతర సామాజిక వ్యవస్థలు ఉత్పత్తి చేసిన వస్తువులతో పాటు మార్చుకోగలిన అవకాశం అనే రెండింటి కలయికగా ఇది ఉంటుంది. తద్వారా ఆహార భద్రతను అర్థం చేసుకోవడంలో గణనీయమైన మార్పు జరిగింది. 1995 నాటి ప్రపంచ ఆహార సదస్సు దైనందిత ఆహార అవసరాలు తీర్చుకోవడానికి, చురుకైన, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి ఆహార ఎంపికను చేసుకోవడానికి వీలుగా ప్రజలందరికీ అన్నిసమయాలలో తగినంత, సురక్షితమైన, పోషకాహారాన్ని పొందే భౌతిక, ఆర్థిక సౌలభ్యతను కలిగినప్పుడు వ్యక్తిగత, గృహ, ప్రాంతీయ, జాతీయ మరియు ప్రపంచ స్థాయిలో ఆహార భద్రత ఉంటుందని ప్రకటించింది (FAO 1996 P.3). ఆహార సౌలభ్యతను మెరుగుపర్చడానికి పేదరికనిర్మూలన అత్యవసరమని కూడా ఈ ప్రకటన గుర్తించింది.

కరువును దేశం ఎదుర్కొన్నప్పుడు పేదరిక గీతకు పైన ఉన్న వారు కూడా ఆహార అభద్రతకు గురికావచ్చు. **విపత్తు సమయంలో ఆహార భద్రత ఎలా ప్రభావితమవుతుంది?** కరువు లాంటి ప్రకృతి విపత్తు కారణంగా మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గుతుంది. ఇది ప్రభావిత ప్రాంతాలలో ఆహార కొరతను సృష్టిస్తుంది. ఆహార కొరత కారణంగా ధరలు పెరుగుతాయి. అధిక ధరల వలన కొంతమంది ప్రజలు ఆహారాన్ని కొనలేరు. అలాంటి విపత్తు చాలా విశాలమైన ప్రాంతంలో సంభవించినా లేదా ఎక్కువ కాలం పాటు కొనసాగినా, అది ఆకలి స్థితిని ఏర్పరచవచ్చు. ఒక తీవ్రమైన ఆకలిస్థితి కరువుగా మారవచ్చు.

*ఆకలి కారణంగాను, కలుషితమైన నీరు విదిలేక వాడటం లేదా కుళ్ళుతున్న ఆహారాన్ని ఉపయోగించడం,*



*epidemics caused by forced use of contaminated water or decaying food and loss of body resistance due to weakening from starvation.*

The most devastating famine that occurred in India was the FAMINE OF BENGAL in 1943. This famine killed thirty lakh people in the province of Bengal.

**Do you know who were affected the most by the famine?** The agricultural labourers, fishermen, transport workers and other casual labourers were affected the most by dramatically increasing price of rice. They were the ones who died in this famine.

**Table 4.1:** Production of Rice in the Province of Bengal

| Year | Production (Lakh tonnes) | Imports (Lakh tonnes) | Exports (Lakh tonnes) | Total Availability (Lakh tonnes) |
|---|---|---|---|---|
| 1938 | 85 | – | – | 85 |
| 1939 | 79 | 04 | – | 83 |
| 1940 | 82 | 03 | – | 85 |
| 1941 | 68 | 02 | – | 70 |
| 1942 | 93 | – | 01 | 92 |
| 1943 | 76 | 03 | – | 79 |

***Source***: Sen, A.K, 1981 Page 61

### Let's Discuss

1. Some people say that the Bengal famine happened because there was a shortage of rice. Study the table and find out whether you agree with the statement?
2. Which year shows a drastic decline in food availability?



**Picture 4.1** *Starvation victims arriving at a relief centre, 1945.*



**Picture 4.2** *During the Bengal Famine of 1943, a family leaves its village in Chittagong district in Bengal.*

*ఆకలితో బలహీనపడటం వల్ల శరీరం నిరోధకతను కోల్పోవడం వలన అంటు వ్యాధులు ప్రబలి, తద్వారా అధికంగా మరణాలు సంభవించడం అనేది కరువు యొక్క లక్షణము.*

భారతదేశంలో సంభవించిన అత్యంత విధ్వంసకరమైన కరువుగా 1943లో వచ్చిన **బెంగాల్ కరువు**ను చెప్పవచ్చు. ఈ కరువు బెంగాల్ ప్రావిన్స్‌లో 30 లక్షల మంది ప్రజలను పొట్టనబెట్టుకుంది.

**ఈ కరువు వల్ల ఎవరు ఎక్కువగా ప్రభావితం అయ్యారో మీకు తెలుసా?** బియ్యం ధర అనూహ్యంగా పెరుగుతుండటంతో వ్యవసాయ కూలీలు, మత్స్యకారులు, రవాణా కార్మికులు, మరియు ఇతర సాధారణ కార్మికులు ఎక్కువగా ప్రభావితం అయ్యారు. ఈ కరువులో మరణించినది వారే.

**పట్టిక 4.1** బెంగాల్ ప్రావిన్స్‌లో వరి ఉత్పత్తి

| సంవత్సరం | ఉత్పత్తి (లక్షల టన్నులు) | దిగుమతులు (లక్షల టన్నులు) | ఎగుమతులు (లక్షల టన్నులు) | మొత్తం లభ్యత (లక్షల టన్నులు) |
|---|---|---|---|---|
| 1938 | 85 | – | – | 85 |
| 1939 | 79 | 04 | – | 83 |
| 1940 | 82 | 03 | – | 85 |
| 1941 | 68 | 02 | – | 70 |
| 1942 | 93 | – | 01 | 92 |
| 1943 | 76 | 03 | – | 79 |

***మూలం :*** Sen, A.K, 1981 Page 61

## మనం చర్చిద్దాం

1. బియ్యం కొరత కారణంగా బెంగాల్‌లో కరువు వచ్చిందని కొందరు అంటారు. పై పట్టికను చదివి మీరు ఆ వాక్యంతో ఏకీభవిస్తున్నారో లేదో తెలుసుకోండి?
2. ఆహార లభ్యతలో తీవ్ర క్షీణత ఏ సంవత్సరంలో కనపడుతున్నది?



**చిత్రం 4.1:** *ఆకలి బాధితులు సహాయ కేంద్రాన్ని చేరుకోవడం, 1945.*



**చిత్రం 4.2 :** *1943 బెంగాల్ కరువు సమయంలో బెంగాల్ లోని చిట్టగాంగ్ జిల్లాలో ఒక కుటుంబం తన గ్రామాన్ని విడిచివెళుతున్నది.*

### Suggested Activity

(a) What do you see in Picture 4.1?

(b) Which age group is seen in the first picture?

(c) Can you say that the family shown in the Picture 4.2 is a poor family? why?

(d) Can you imagine the source of livelihood of the people, (shown in two Pictures) before the occurrence of famine? (In the context of a village)

(e) Find out what type of help is given to the victims of a natural calamity at a relief camp.

(f) Have you ever helped such victims (in the form of money, food, clothes, medicines etc.)

PROJECT WORK: Gather more information about famines in India.

Nothing like Bengal famine has happened in India again. It is, however, disturbing to note that even today, famine like conditions exist in many parts of the country, leading to starvation deaths at times. Natural calamities and pandemics may also lead to food shortage. For example Covid-19 pandemic had an adverse impact upon the food security. Restriction on movement of people and goods and services impacted economic activity. Therefore food security is needed in a country to ensure food at all times, including calamities and pandemics

### Who are food-insecure?

Although a large section of people suffer from food and nutrition insecurity in India, the worst affected groups are landless people with little or no land to depend upon, traditional artisans, providers of traditional services, petty self-employed workers and destitutes including beggars. In the urban areas, the food insecure families are those whose working members are generally employed in ill-paid occupations and casual labour market. These workers are largely engaged in seasonal activities and are paid very low wages that just ensure bare survival.

#### Story of Ramu

Ramu works as a casual labourer in agriculture in Raipur village. His eldest son Somu who is 10 years old also works as a *pali* to look after the cattle of the Sarpanch of the village Satpal Singh. Somu is employed for the whole year by the Sarpanch and is paid a sum of Rs 1,000 for this work. Ramu has three more sons and two daughters but they are too young to work on the field. His wife Sunhari is also (part time) working as house cleaner for the livestock, removing and managing cow dung. She gets ½ litre milk and some cooked food along with vegetables for her daily work. Besides she also works in the field along with her husband in the busy season and supplements his earnings. Agriculture being a seasonal activity employs Ramu only during times of sowing, transplanting and harvesting. He remains unemployed for about 4 months during the period of plant consolidation and maturing in a year. He looks for work in other activities. Some times he gets employment in brick laying or in construction activities in the village. By all his efforts, Ramu is able to earn enough either in cash or kind for him to buy essentials for two square meals for his family. However, during the days when he is unable to get some work, he and his family really face difficulties and sometimes his small kids have to sleep without food. Milk and vegetables are not a regular part of meals in the family. Ramu is food insecure during 4 months when he remains unemployed because of the seasonal nature of agriculture work.



### సూచించిన కృత్యం:

(a) మీరు చిత్రం 4.1 లో ఏమి చూశారు?

(b) మొదటి చిత్రంలో ఏ వయో సమూహంను చూపించారు?

(c) చిత్రం 4.2 లో చూపబడిన కుటుంబం పేద కుటుంబం అని మీరు చెప్పగలరా? ఎందుకు?

(d) కరువు సంభవించడానికి ముందు ప్రజలకు గల జీవనాధారాన్ని (రెండు చిత్రాలలో చూపించిన) మీరు ఊహించగలరా?(ఒక గ్రామం నేపథ్యంలో)

(e) సహాయ శిబిరంలో ప్రకృతి వైపరీత్యాల బాధితులకు ఎలాంటి సహాయం అందుతుందో తెలుసుకోండి?

(f) మీరు ఎప్పుడైనా అలాంటి బాధితులకు సహాయం చేశారా? (డబ్బు, ఆహారం, బట్టలు, మందులు మొదలైన వాటి రూపంలో)

**ప్రాజెక్టు పని** :- భారతదేశంలోని కరువుల గురించి మరింత సమాచారాన్ని సేకరించండి.

భారతదేశంలో బెంగాల్ కరువు లాంటిది మళ్ళీ సంభవించలేదు. అయినప్పటికీ, నేటికీ దేశంలోని అనేక ప్రాంతాలలో కరువు లాంటి పరిస్థితులు ఉన్నాయని, ఇవి కొన్నిసార్లు ఆకలి చావులకు దారితీస్తున్నాయని గమనించడం కలవరపెడుతోంది. ప్రకృతి వైపరీత్యాలు మరియు మహమ్మారి కూడా ఆహార కొరతకు దారి తీయవచ్చు. ఉదాహరణ కోవిడ్-19 మహమ్మారి ఆహార భద్రతపై ప్రతికూల ప్రభావాన్ని చూపింది. ప్రజలు, వస్తువులు మరియు సేవల కదలికలపై ఆంక్షలు విధించడం వలన, ఆర్థిక కార్యకలాపాలను ప్రభావితం చేసింది. కాబట్టి విపత్తులు మరియు మహమ్మారి సమయాలతో సహా అన్ని వేళలా ఆహారాన్ని కల్పించడం కోసం ఒక దేశంలో ఆహార భద్రత అనేది అవసరం.

**ఆహార భద్రత లేనివారు ఎవరు?**

భారతదేశంలో చాలామంది ప్రజలు ఆహారం మరియు పోషకాహార లోపంతో బాధపడుతున్నప్పటికీ, ఎక్కువగా ప్రభావితమయ్యే వర్గాలు ఏవంటే – తక్కువ భూమి లేదా భూమి లేని ప్రజలు, సంప్రదాయ చేతివృత్తుల వారు, సంప్రదాయ సేవలను అందించేవారు, స్వయం ఉపాధి కార్మికులు మరియు బిచ్చగాళ్ళతో సహా అనాధలు. తక్కువ వేతనం పొందే, సాధారణ శ్రామిక మార్కెట్‌లో నియమితులైన శ్రామిక సభ్యులు గల కుటుంబాలు పట్టణ ప్రాంతాలలో ఆహార అభద్రతకు లోనవుతాయి. ఈ కార్మికులు ఎక్కువగా కాలానుగుణ కార్యకలాపాలలో నిమగ్నమై ఉంటారు. చాలా తక్కువ వేతనాలు పొందుతారు. అవి కేవలంవారు బ్రతకడానికి సరిపోతాయి.

**రాము కథ**

రాము రాయ్‌పూర్ గ్రామంలో సాధారణ వ్యవసాయ కూలీగా పని చేస్తాడు. 10 సంవత్సరాలు గల అతని పెద్ద కొడుకు సోము కూడా గ్రామ సర్పంచ్ అయిన సత్పాల్ సింగ్ యొక్క పశువులను కాచుకుంటూ పాలేరుగా పని చేస్తాడు. సర్పంచ్, సోమును పూర్తి సంవత్సరానికి పనిలో పెట్టుకుని, అందుకుగాను అతనికి రూ.1000/- చెల్లిస్తాడు. రాముకి మరో ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు, కానీ వారు చిన్న వారు కావడంతో పొలంలో పని చేయలేరు. అతని భార్య సున్‌హరి కూడా పశువుల నివాసాన్ని శుభ్రపరిచే పని చేస్తోంది (పార్ట్ టైం). పశువుల పేడను తొలగించడం మరియు నిర్వహించడం ఆమె విధి. ఆమె రోజువారీ పనికి గాను 1/2 లీటర్ పాలు, కూరగాయలతో పాటు కొంచెం వండిన ఆహారం పొందుతుంది. అంతేకాకుండా తీరికలేని వ్యవసాయ కాలంలో తన భర్తతో కలిసి పొలంలో పని చేసి అతని సంపాదనకు అదనపు ఆదాయాన్ని అందిస్తుంది. వ్యవసాయం కాలానుగుణ కార్యకలాపం కావడం వల్ల, రాముకి విత్తడం, నాట్లు వేయడం, పంట కోసే సమయాలలో మాత్రమే ఉపాధి లభిస్తుంది. మొక్కలు నాటిన దగ్గర నుండి పంట వచ్చేంతవరకు సంవత్సరంలో 4 నెలలు అతను నిరుద్యోగిగా ఉంటాడు. ఆ సమయంలో అతను ఇతర కార్యకలాపాలలో పని కోసం వెతుకుతాడు. కొన్నిసార్లు గ్రామంలో ఇటుకలు చేయడం లేదా నిర్మాణ పనులలో అతను ఉపాధి పొందుతాడు. ఈ ప్రయత్నాలన్నింటి ద్వారా రాము తన కుటుంబానికి రెండు పూటలా భోజనం కోసం అవసరమైన వస్తువులను కొనుగోలు చేయడానికి నగదు లేదా వస్తు రూపంలో తగినంత సంపాదించగలడు. అయితే అతనికి ఏ పని దొరకని రోజుల్లో అతను, అతని కుటుంబం నిజంగా కష్టాలను ఎదుర్కొంటారు. కొన్నిసార్లు అతని చిన్నపిల్లలు ఆహారం లేకుండా నిద్ర పోవాల్సి వస్తుంది. పాలు, కూరగాయలు ఈ కుటుంబ రోజువారీ భోజనంలో భాగంగా ఉండవు. వ్యవసాయ పనుల కాలానుగుణ స్వభావం వలన 4 నెలలపాటు నిరుద్యోగిగా మిగిలిపోయినపుడు, రాము ఆహార అభద్రతకు లోనవుతాడు.



### Let's Discuss

- Why is agriculture a seasonal activity?
- Why is Ramu unemployed for about four months in a year?
- What does Ramu do when he is unemployed?
- Who are supplementing income in Ramu's family?
- Why does Ramu face difficulty when he is unable to have work?
- When is Ramu food insecure?

**Story of Ahmad**

Ahmad is a rickshaw puller in Bangalore. He has shifted from Jhumri Taliah along with his 3 brothers, 2 sisters and old parents. He stays in a *jhuggi*. The survival of all members of his family depends on his daily earnings from pulling rickshaw. However, he does not have a secured employment and his earnings fluctuate every day. During some days he gets enough earning for him to save some amount after buying all his day-to-day necessities. On other days, he barely earns enough to buy his daily necessities. However, fortunately, Ahmad has a yellow card, which is PDS Card for below poverty line people. With this card, Ahmad gets sufficient quantity of wheat, rice, sugar and kerosene oil for his daily use. He gets these essentials at half of the market price. He purchases his monthly stock during a particular day when the ration shop is opened for below poverty people. In this way, Ahmad is able to eke out his survival with less than sufficient earnings for his big family where he is the only earning member.

### Let's Discuss

- Does Ahmad have a regular income from rickshaw-pulling?
- How does the yellow card help Ahmad run his family even with small earnings from rickshaw-pulling?

The social composition along with the inability to buy food also plays a role in food insecurity. The SCs, STs and some sections of the OBCs (lower castes among them) who have either poor land-base or very low land productivity are prone to food insecurity. The people affected by natural disasters, who have to migrate to other areas in search of work, are also among the most food insecure people. A high incidence of malnutrition prevails among women. This is a matter of serious concern as it puts even the unborn baby at the risk of malnutrition. A large proportion of pregnant and nursing mothers and children under the age of 5 years constitute an important segment of the food insecure population.

According to the National Health and Family Survey (NHFS) 1998–99, the number of such women and children is approximately 11 crore.

The food insecure people are disproportionately large in some regions of the country, such as economically backward states with high incidence of poverty, tribal and remote areas, regions more prone to natural disasters etc. In fact, the states of Uttar Pradesh (eastern and south-eastern parts), Bihar, Jharkhand, Orissa, West Bengal, Chattisgarh, parts of Madhya Pradesh and Maharasthra account for largest number of food insecure people in the country.

Hunger is another aspect indicating food insecurity. Hunger is not just an expression of poverty, it brings about poverty. The attainment of food security therefore involves eliminating current hunger and reducing the risks of future hunger. Hunger has chronic and seasonal dimensions. Chronic hunger is a consequence of diets persistently inadequate in terms of quantity and/or

### మనం చర్చిద్దాం

- వ్యవసాయం ఒక కాలానుగుణ కార్యకలాపంగా ఎందుకు ఉంది ?
- రాము సంవత్సరంలో నాలుగు నెలలుపాటు ఎందుకు నిరుద్యోగిగా ఉన్నాడు?
- రాము నిరుద్యోగిగా ఉన్నప్పుడు ఏమి చేస్తాడు?
- రాము కుటుంబంలో అదనపు ఆదాయాన్ని ఎవరు సమకూరుస్తున్నారు ?
- అతనికి పని లేనపుడు, రాము ఎందుకు ఇబ్బందిని ఎదుర్కొంటాడు?
- రాముకు ఆహార అభద్రత ఎప్పుడు కలుగుతుంది?.

**అహమ్మద్ కథ**

అహమ్మద్ బెంగుళూరులో ఒక రిక్షాలాగే కార్మికుడు. అతను తన ముగ్గురు సోదరులు, ఇద్దరు సోదరీమణులు మరియు వృద్ధులైన తల్లిదండ్రులతో పాటు ఝుంరి తలియా నుండి రావడం జరిగింది. అతను మురికివాడ(జుగ్గి) లో నివాసం ఉంటున్నాడు. అతను రిక్షా లాగడం ద్వారా వచ్చే రోజువారీ సంపాదనపై అతని కుటుంబం లోని సభ్యులందరి మనుగడ ఆధారపడి ఉంటుంది. అయితే అతనికి సురక్షితమైన ఉద్యోగం లేదు. అతని సంపాదన రోజు రోజుకి మారుతూ ఉంటుంది. కొన్ని రోజుల్లో అతను తన రోజువారీ అవసరాలు అయిన వాటిని కొనుగోలు చేసిన తరువాత కూడా కొంత మొత్తాన్ని పొదుపు చేసుకోవడానికి తగినంత సంపాదన పొందుతాడు. మిగతా రోజుల్లో తన రోజువారీ అవసరాలు అయిన వాటిని కొనడానికి సరిపోయేంత మాత్రమే సంపాదిస్తాడు. అయితే అదృష్టవశాత్తు అహ్మద్ పసుపు కార్డును కలిగి ఉన్నాడు. ఇది పేదరిక గీతకు దిగువన ఉన్న ప్రజలకు ఇచ్చే PDS కార్డు. ఈ కార్డుతో అహమ్మద్ తన రోజువారీ అవసరాలకు సరిపడే గోధుమలు, బియ్యం, చెక్కర మరియు కిరోసిన్‌లను పొందుతాడు. ఈ నిత్యావసర వస్తువులు మార్కెట్ ధరలో సగం ధరకే అతనికి లభిస్తాయి. పేదరిక గీత కింద ఉన్న వారి కోసం చౌక ధరల దుకాణాన్ని తెరిచే ఒక నిర్దిష్ట రోజులో అతను తన నెలవారీ సరుకులను కొనుగోలు చేస్తాడు. ఈ విధంగా అతని కుటుంబంలో అతను మాత్రమే సంపాదిస్తున్న సభ్యుడిగా గల అతని పెద్ద కుటుంబానికి కావలసిన సంపాదన కంటే తక్కువ సంపాదనతోనే అహ్మద్ మనుగడ సాగించ గలుగుతున్నాడు.

### మనం చర్చిద్దాం

- రిక్షా లాగడం ద్వారా అహమ్మద్‌కు క్రమమైన ఆదాయం ఉందా?
- అహ్మద్‌కు పసుపు కార్డు ఏ విధంగా రిక్షా లాగడం ద్వారా వచ్చే కొద్దిపాటి సంపాదనతో తన కుటుంబాన్ని నడపడానికి సహాయ పడుతుంది?

ఆహారాన్ని కొనుగోలు చేసే శక్తి లేకపోవడంతో పాటు, సామాజిక కూర్పు కూడా ఆహార అభద్రతలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. SCలు, STలు మరియు OBC ల లోని కొన్ని వర్గాలు (వారిలో అట్టడుగు కులాలు) తక్కువ భూమిని లేదా చాలా తక్కువ భూఉత్పాదకత కలిగినవారు ఆహార అభద్రతకు గురవుతారు. ప్రకృతి వైపరీత్యాల బారిన పడి, పని వెతుక్కుంటూ ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారు కూడా ఎక్కువ ఆహార భద్రత లేని వారిలో ఉన్నారు. మహిళల్లో తీవ్ర పోషకాహార అసమతుల్యత ఎక్కువగా ఉంది. ఇది పుట్టబోయే బిడ్డకు కూడా పోషకాహార అసమతుల్యతను తీసుకువస్తుంది. కాబట్టి ఇది తీవ్ర ఆందోళన కలిగించే విషయం. గర్భిణీ, పాలిచ్చే తల్లులు మరియు 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలలో అధిక శాతం మంది ఆహార భద్రత లేని జనాభాలో ఒక ముఖ్యమైన భాగంగా ఉన్నారు.

నేషనల్ హెల్త్ అండ్ ఫ్యామిలీ సర్వే(NHFS) 1998-99 ప్రకారం ఇటువంటి మహిళలు, పిల్లల సంఖ్య సుమారు 11 కోట్లు.

ఆహార భద్రత లేని ప్రజలు దేశంలోని కొన్ని ప్రాంతాలలో ఎక్కువగాను, కొన్ని ప్రాంతాలలో తక్కువగాను ఉన్నారు. ఎక్కువ పేదరికంతో ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలు, గిరిజన మరియు మారుమూల ప్రాంతాలు, ప్రకృతి వైపరీత్యాలకు ఎక్కువ లోనయ్యే ప్రాంతాలు మొదలైన వాటిలో వీరు ఎక్కువగా ఉన్నారు. వాస్తవానికి ఉత్తర ప్రదేశ్, (తూర్పు మరియు ఆగ్నేయ భాగాలు) బీహార్, ఝార్ఖండ్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్ మరియు మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలు లాంటివి దేశంలో అత్యధిక సంఖ్యలో ఆహార అభద్రత కలిగిన వ్యక్తులను కలిగి ఉన్నాయి.

ఆకలి అనేది ఆహార అభద్రతను సూచించే మరొక అంశం. ఆకలి అనేది పేదరికం యొక్క వ్యక్తీకరణ మాత్రమే కాదు. అది పేదరికాన్ని కూడా తెస్తుంది. కాబట్టి ఆహార భద్రతను సాధించడంలో ప్రస్తుత ఆకలిని తొలగించడం, భవిష్యత్తులో ఆకలి ప్రమాదాలను తగ్గించడం అనేవి ఉంటాయి. ఆకలి అనేది దీర్ఘకాలిక మరియు కాలానుగుణ కోణాలను కలిగి ఉంటుంది. పరిమాణం మరియు / లేదా నాణ్యత పరంగా చాలా రోజులపాటు సరిపడినంత ఆహారాన్ని తీసుకోకపోవడం వలన దీర్ఘకాలిక ఆకలి ఏర్పడుతుంది.



quality. Poor people suffer from chronic hunger because of their very low income and in turn inability to buy food even for survival. Seasonal hunger is related to cycles of food growing and harvesting. This is prevalent in rural areas because of the seasonal nature of agricultural activities and in urban areas because of casual labourers, e.g., there is less work for casual construction labourers during the rainy season. This type of hunger exists when a person is unable to get work for the entire year.

**Table 4.2:** Percentage of Households with 'Hunger' in India

| Year | Type of hunger | | |
|---|---|---|---|
| | Seasonal | Chronic | Total |
| *Rural* | | | |
| 1983 | 16.2 | 2.3 | 18.5 |
| 1993–94 | 4.2 | 0.9 | 5.1 |
| 1999–2000 | 2.6 | 0.7 | 3.3 |
| *Urban* | | | |
| 1983 | 5.6 | 0.8 | 6.4 |
| 1993–94 | 1.1 | 0.5 | 1.6 |
| 1999–2000 | 0.6 | 0.3 | 0.9 |

***Source***: Sagar (2004)

The percentage of seasonal, as well as, chronic hunger has declined in India as shown in the above table.

**India is aiming at Self-sufficiency in Foodgrains since Independence.**

After Independence, Indian policy-makers adopted all measures to achieve self-sufficiency in food grains. India adopted a new strategy in agriculture, which resulted in **'Green Revolution'**, especially in the production of wheat and rice.

Indira Gandhi, the then Prime Minister of India, officially recorded the impressive strides of Green Revolution in agriculture by releasing a special stamp entitled 'Wheat Revolution' in July 1968. The



**Picture 4.3** *A farmer from Punjab standing in a field of one of the High Yielding Varieties of wheat on which the Green Revolution is based*

success of wheat was later replicated in rice. The increase in foodgrains was, however, disproportionate. The highest rate of growth was achieved in Uttar Pradesh and Madhya Pradesh, which was 44.01 and 30.21 million tonnes in 2015–16. The total foodgrain production was 252.22 Million tonnes in 2015–16 and it has changed to 275.68 million tonnes in 2016–17.

Uttar Pradesh and Madhya Pradesh recorded a significant production in field of wheat which was 26.87 and 17.69 million tonnes in 2015–16, respectively.

West Bengal and UP, on the other hand, recorded significant production of rice 15.75 and 12.51 Million tonnes in 2015–16 respectively.

**Suggested Activity**

Visit some farms in a nearby village and collect the details of food crops cultivated by the farmers.

### Food Security in India

Since the advent of the Green Revolution in the early-1970s, the country has avoided famine even during adverse weather conditions.

India has become self-sufficient in foodgrains during the last 30 years because of a variety of crops grown all over the country. The availability of foodgrains (even in adverse weather conditions or otherwise) at the country

వారి చాలా తక్కువ సంపాదన వలన, తద్వారా బతకడానికి కూడా ఆహారం కొనలేని కారణంగా పేదప్రజలు దీర్ఘకాలిక ఆకలితో బాధపడతారు. పంటల పెరుగుదల, కోత చక్రాలతో కాలానుగుణ ఆకలి ముడిపడి ఉంటుంది. వ్యవసాయ కార్యకలాపాల కాలానుగుణ స్వభావం కారణంగా గ్రామీణ ప్రాంతాలలోను, సాధారణ (అనియత) కార్మికుల కారణంగా పట్టణ ప్రాంతాలలోను ఇది ఉంది. ఉదాహరణకు వర్షాకాలంలో సాధారణ నిర్మాణ కార్మికులకు తక్కువ పని ఉంటుంది. ఒక వ్యక్తికి ఏడాది పొడవునా పని దొరకనప్పుడు ఈ రకమైన ఆకలి ఉంటుంది.

**పట్టిక 4.2 :** భారతదేశంలో 'ఆకలి'తో ఉన్న కుటుంబాల శాతం.

| సంవత్సరం | ఆకలి రకం | | |
|---|---|---|---|
| | కాలానుగుణ | దీర్ఘకాలిక | మొత్తం |
| గ్రామీణ | | | |
| 1983 | 16.2 | 2.3 | 18.5 |
| 1993–94 | 4.2 | 0.9 | 5.1 |
| 1999–2000 | 2.6 | 0.7 | 3.3 |
| పట్టణ | | | |
| 1983 | 5.6 | 0.8 | 6.4 |
| 1993–94 | 1.1 | 0.5 | 1.6 |
| 1999–2000 | 0.6 | 0.3 | 0.9 |

***మూలం :*** సాగర్ (2004)

పై పట్టికలో చూపించిన విధంగా భారత దేశంలో కాలానుగుణ, దీర్ఘకాలిక ఆకలి శాతం తగ్గింది.

**స్వాతంత్ర్యానంతరం నుండి భారతదేశం ఆహారధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించడానికి ప్రయత్నిస్తోంది.**

స్వాతంత్ర్యం తరువాత భారత విధాన నిర్ణేతలు (ప్రభుత్వం వారు) ఆహారధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించడానికి అన్ని చర్యలు తీసుకున్నారు. వ్యవసాయంలో, ప్రత్యేకించి గోధుమ మరియు వరి ఉత్పత్తిలో భారత దేశం ఒక కొత్త వ్యూహాన్ని అనుసరించింది. ఇది **హరిత విప్లవానికి** దారితీసింది.

1968 జూలైలో 'గోధుమ విప్లవం' అనే పేరుతో ప్రత్యేక స్టాంపును విడుదల చేయడం ద్వారా వ్యవసాయంలో హరిత విప్లవం యొక్క అద్భుతమైన పురోగతిని అప్పటి భారత ప్రధాని ఇందిరాగాంధీ ధ్రువీకరించారు.



**చిత్రం 4.3:** *హరిత విప్లవానికి ఆధారమైన అధిక దిగుబడినిచ్చే రకాలలోని ఒక రకానికి చెందిన గోధుమ పంట పొలంలో నిలబడి ఉన్న ఓ పంజాబ్ రైతు.*

గోధుమలో సాధించిన విజయం తరువాత వరి పంటలోను ప్రతిరూపం దాల్చింది. అయితే ఆహారధాన్యాలలో పెరుగుదల అసమానంగా ఉండేది. ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు 2015 –16 సంవత్సరంలో వరుసగా 44.01 మరియు 30.21 మిలియన్ టన్నులతో అత్యధిక వృద్ధిని సాధించాయి. మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి 2015–16 లో 252.22 మిలియన్ టన్నులు కాగా, 2016–17 లో అది 275.68 మిలియన్ టన్నులకు చేరింది.

ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు 2015–16 సం॥లో వరుసగా 26.87 మరియు 17.69 మిలియన్ టన్నులతో గోధుమ పంటలో గణనీయమైన ఉత్పత్తిని సాధించాయి.

అదేవిధంగా పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు 2015–16 సం॥లో వరుసగా 15.75 మరియు 12.51 మిలియన్ టన్నులతో వరిలో గణనీయమైన ఉత్పత్తిని సాధించాయి.

### సూచించిన కృత్యం:

సమీప గ్రామంలోని కొన్ని పొలాలను సందర్శించి రైతులు సాగు చేసే ఆహార పంటల వివరాలను సేకరించండి.

### భారతదేశంలో ఆహార భద్రత

1970ల తొలి దశకంలో హరిత విప్లవం ప్రారంభమైనప్పటి నుంచి ప్రతికూల వాతావరణ పరిస్థితులలో కూడా దేశం కరువును నివారించింది.

దేశమంతటా భిన్న రకాలైన పంటలు పండించడం వల్ల గడిచిన 30 ఏళ్లలో భారతదేశం ఆహారధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించింది.

**Graph 4.1:** Production of Foodgrains in India (Million Tonnes)




***Source*:** Department of Agricultural, Cooperation and Farmers Welfare, Ministry of Agriculture and Farmers Welfare, Directorate of Economics and Statistics, 2020-21.

**Let's Discuss**

Study Graph 4.1 and answer the following questions:

(a) In which year did our country cross the 200 Million tonne per year mark in foodgrain production?

(b) In which decade did India experience the highest decadal increase in foodgrain production?

(c) Is production increase consistent in India since 2000–01?

level has further been ensured with a carefully designed food security system by the government. This system has two components: (a) buffer stock, and (b) public distribution system.

### What is Buffer stock?

Buffer Stock is the stock of foodgrains, namely wheat and rice, procured by the government through the **Food Corporation of India (FCI)**. The FCI purchases wheat and rice from the farmers in states where there is surplus production. The farmers are paid a pre-announced price for their crops. This price is called **Minimum Support Price (MSP)**. The MSP is declared by the government every year before the sowing season to provide incentives to farmers for raising the production of these crops. The purchased foodgrains are stored in granaries. Do you know why this buffer stock is created by the government? This is done to distribute foodgrains in the deficit areas and among the poorer strata of the society at a price lower than the market price also known as **Issue Price**. This also helps resolve the problem of shortage of food during adverse weather conditions or during the periods of calamity.

### What is the Public Distribution System?

The food procured by the FCI is distributed through government regulated ration shops among the poorer section of the society. This is called the Public Distribution System (PDS). Ration shops are now present in most localities,

**రేఖాచిత్రం 4.1** భారతదేశంలో ఆహారధాన్యాల ఉత్పత్తి( మిలియన్ టన్నులలో)




***మూలం:*** – వ్యవసాయ, సహకార మరియు రైతుల సంక్షేమ విభాగం, వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ, ఆర్థిక మరియు గణాంక సంచాలక విభాగం, 2020–21

## మనం చర్చిద్దాం

రేఖా చిత్రం 4.1 ని అధ్యయనం చేసి, క్రింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

(ఎ) ఆహారధాన్యాల ఉత్పత్తిలో సంవత్సరానికి 200 మిలియన్ టన్నుల గీటురాయిని మనదేశం ఏ సంవత్సరంలో అధికమించింది?

(బి) ఏ దశాబ్దంలో ఆహారధాన్యాల ఉత్పత్తిలో అత్యధిక దశాబ్దపు పెరుగుదలను భారతదేశం చవిచూసింది?

(సి) భారతదేశంలో 2000–01 సం।। నుండి ఉత్పత్తిలో పెరుగుదల స్థిరంగా ఉందా?

ప్రభుత్వం జాగ్రత్తగా రూపొందించిన ఆహార భద్రతా వ్యవస్థ వలన (ప్రతికూల వాతావరణ పరిస్థితులలో కూడా లేదా ఇతర సమయాలలో) ఆహారధాన్యాల లభ్యత దేశవ్యాప్తంగా మరింత చేకూరింది. ఈ వ్యవస్థలో రెండు అంశాలు ఉన్నాయి: (ఏ) బఫర్ నిల్వలు మరియు (బి) ప్రజా పంపిణీ వ్యవస్థ.

### బఫర్ నిల్వలు అంటే ఏమిటి?

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (FCI) ద్వారా ప్రభుత్వం సేకరించిన గోధుమలు, బియ్యం వంటి ఆహార ధాన్యాల నిల్వలను బఫర్ నిల్వలు అని అంటారు. మిగులు ఉత్పత్తి ఉన్న రాష్ట్రాలలోని రైతుల నుండి FCI గోధుమలు మరియు బియ్యాన్ని కొనుగోలు చేస్తుంది. వారి పంటలకు ముందుగా ప్రకటించిన ధరను రైతులకు చెల్లిస్తారు. ఈ ధరను **కనీస మద్దతు ధర** (MSP) అంటారు. ఈ పంటల ఉత్పత్తిని పెంచేలా రైతులకు ప్రోత్సాహకాలు అందించడానికి ప్రభుత్వం ప్రతి సంవత్సరం నాట్లు వేయడానికి ముందు MSPని ప్రకటిస్తుంది. కొనుగోలు చేసిన ఆహారధాన్యాలను ధాన్యాగారాలలో నిల్వ చేస్తారు. ఈ బఫర్ స్టాకును ప్రభుత్వం ఎందుకు ఏర్పరుస్తుందో మీకు తెలుసా? కొరత ప్రాంతాలలోనూ, సమాజంలోని పేద వర్గాలకు మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు పంపిణీ చేయడానికి ఇది ఏర్పరుస్తారు. దీనినే **జారీ ధర** అని కూడా అంటారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో లేదా విపత్తుల సమయంలో ఆహార కొరత సమస్యను పరిష్కరించడంలో కూడా ఇది సహాయ పడుతుంది.

### ప్రజా పంపిణీ వ్యవస్థ అంటే ఏమిటి?

FCI ద్వారా సేకరించిన ఆహార ధాన్యాలను, సమాజంలోని పేద వర్గాలకు, ప్రభుత్వ నియంత్రిత రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తారు. దీనినే ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) అంటారు. రేషన్ దుకాణాలు ఇప్పుడు గ్రామాలు, పట్టణాలు మరియు నగరాలు వంటి చాలా ప్రాంతాల్లో ఉన్నాయి.

villages, towns and cities. There are about 5.5 lakh ration shops all over the country. Ration shops also, known as **Fair Price Shops,** keep stock of foodgrains, sugar, and kerosene for cooking. These items are sold to people at a price lower than the market price. Any family with a ration card* can buy a stipulated amount of these items (e.g. 35 kg of grains, 5 litres of kerosene, 5 kgs of sugar etc.) every month from the nearby ration shop.

*There are three kinds of ration cards: (a) Antyodaya cards for the poorest of the poor; (b) BPL cards for those below poverty line; and (c) APL cards for all others.

### Suggested Activity

Visit your area's ration shop and get the following details

1. When does the ration shop open?
2. What are the items sold at the ration shop?
3. Compare the prices of rice and sugar from the ration shop with the prices at any other grocery shop? (for families below poverty line)
4. Find out:
   Do you have a ration card?
   What has your family recently bought with this card from the ration shop?
   Are there any problems that they face?
   Why are ration shops necessary?




*Picture 4.4*

The introduction of **Rationing** in India dates back to the 1940s against the backdrop of the Bengal famine. The rationing system was revived in the wake of an acute food shortage during the 1960s, prior to the Green Revolution. In the wake of the high incidence of poverty levels, as reported by the NSSO in the mid-1970s, three important food intervention programmes were introduced: Public Distribution System (PDS) for food grains (in existence earlier but strengthened thereafter); Integrated Child Development Services (ICDS) (introduced in 1975 on an experimental basis) and Food-for-Work** (FFW) (introduced in 1977–78). Over the years, several new programmes have been launched and some have been restructured with the growing experience of administering the programmes. At present, there are several Poverty Alleviation Programmes (PAPs), mostly in rural areas, which have an explicit food component also. While some of the programmes such as PDS, mid-day meals etc. are exclusively food security programmes, most of the PAPs also enhance food security. Employment programmes greatly contribute to food security by increasing the income of the poor.

### Suggested Activity

Gather detailed information about some of the programmes initiated by the government, which have food component.

Hint: Rural wage employment programme, Employment Guarantee Scheme, Sampurna Grameen Rojgar Yojana, Mid Day Meal, Integrated Child Development Services, etc.

Discuss with your teacher.

దేశవ్యాప్తంగా దాదాపు 5.5 లక్షల రేషన్ దుకాణాలు ఉన్నాయి. **చౌక ధరల దుకాణాలు** అని కూడా పిలిచే రేషన్ దుకాణాలు ఆహార ధాన్యాలు, చక్కెర మరియు వంటకోసం వాడే కిరోసిన్‌ను నిల్వ ఉంచుతాయి. ఈ వస్తువులను మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు ప్రజలకు విక్రయిస్తారు. రేషన్ కార్డు*కలిగిన ఏ కుటుంబమైన ఈ వస్తువులను (ఉదాహరణకు 35 కిలోల ధాన్యం, 5 లీటర్ల కిరోసిన్, 5 కిలోల పంచదార మొదలగునవి) నిర్ణీత మొత్తంలో ప్రతి నెలా సమీపంలోని రేషన్ దుకాణం నుండి కొనుగోలు చేయవచ్చు.

* మూడు రకాల రేషన్ కార్డులు ఉన్నాయి: (ఎ) నిరుపేదలకు అంత్యోదయ కార్డులు. (బి) దారిద్ర రేఖకు దిగువన ఉన్నవారికి బిపిఎల్ (BPL) కార్డులు. (సి) మిగిలిన వారందరికీ APL కార్డులు.

### సూచించిన కృత్యం

మీ ప్రాంత రేషన్ దుకాణాన్ని సందర్శించి, ఈ క్రింది వివరాలను సేకరించండి.

1. రేషన్ దుకాణం ఎప్పుడు తెరచి ఉంటుంది?
2. రేషన్ దుకాణంలో విక్రయించే వస్తువులు ఏమిటి?
3. రేషన్ దుకాణంలోని బియ్యం, చక్కెర ధరలను ఏదైనా ఇతర కిరాణా దుకాణం లోని ధరలతో పోల్చండి? (దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల కొరకు)
4. కనుగొనండి:
   మీకు రేషన్ కార్డు ఉందా?
   ఈ కార్డుతో మీ కుటుంబం ఇటీవల కాలంలో రేషన్ దుకాణం నుండి ఏమి కొనుగోలు చేసింది?



చిత్రం 4.4

వారు ఎదుర్కొనే సమస్యలు ఏమైనా ఉన్నాయా?
రేషన్ దుకాణాలు ఎందుకు అవసరం?

బెంగాల్ కరువు నేపథ్యంలో భారతదేశంలో 1940ల కాలంలో **ఆహారధాన్యాల పరిమితి లేదా కోత**(Rationing)ను ప్రవేశపెట్టడం జరిగింది. హరిత విప్లవానికి ముందు 1960లలో తీవ్రమైన ఆహార కొరత నేపథ్యంలో ఈ ఆహార ధాన్యాల పరిమితి వ్యవస్థను పునరుద్ధరించారు. 1970లలో NSSO నివేదించిన దాని ప్రకారం పేదరిక స్థాయిలు అధికంగా ఉన్న కారణంగా మూడు ముఖ్యమైన ఆహార ప్రమేయ (Food intervention) కార్యక్రమాలు ప్రవేశపెట్టారు. ఆహార ధాన్యాల కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ(PDS) (ముందుగా ఉనికిలో ఉంది, కానీ ఆ తర్వాత బలోపేతం చేశారు), సమీకృత శిశు అభివృద్ధి సేవలు (ICDS) (ప్రయోగాత్మకంగా 1975లో ప్రవేశపెట్టారు) మరియు పనికి ఆహార పథకం** (FFW) (1977-78 లో ప్రవేశపెట్టారు). సంవత్సరాలు గడిచేకొద్దీ అనేక కొత్త కార్యక్రమాలు ప్రారంభించారు. కార్యక్రమాల నిర్వహణలో పెరుగుతున్న అనుభవంతో కొన్ని పునర్నిర్మించారు. ప్రస్తుతం అనేక పేదరిక నిర్మూలన (ఉపశమన) కార్యక్రమాలు (PAPS) ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో అమలులో ఉన్నాయి. వీటిలో ఆహారం ఒక స్పష్టమైన అంశంగా ఉంది. వీటిలో ప్రజా పంపిణీ వ్యవస్థ(PDS), మధ్యాహ్న భోజనం లాంటి కొన్ని కార్యక్రమాలు ప్రత్యేకించి ఆహార భద్రత కార్యక్రమాలు కాగా, చాలా వరకు PAPలు ఆహార భద్రతను కూడా పెంచుతాయి. ఉపాధి కార్యక్రమాలు పేదల ఆదాయాన్ని పెంచడం ద్వారా ఆహారభద్రతకు దోహదపడతాయి.

### సూచించిన కృత్యం

ఆహార అంశాన్ని కలిగిఉన్న ప్రభుత్వం ప్రారంభించిన కొన్నికార్యక్రమాల గురించి పూర్తి సమాచారాన్ని సేకరించండి.

సూచన:- గ్రామీణ వేతన ఉపాధి కార్యక్రమం, ఉపాధి హామీ పథకం, సంపూర్ణ గ్రామీణ రోజ్‌గార్ యోజన, మధ్యాహ్న భోజన పథకం, సమీకృత శిశు అభివృద్ధిసేవలు మొదలగునవి.

మీ ఉపాధ్యాయునితో చర్చించండి.

****The National Food Security Act, 2013**

This Act provides for food and nutritional security life at affordable prices and enables people to live a life with dignity. Under this act, 75% of the rural population and 50% of the urban population have been categorised as eligible households for food security.

## Current Status of Public the Distribution System

Public Distribution System (PDS) is the most important step taken by the Government of India (GoI) towards ensuring food security. In the beginning, the coverage of PDS was universal with no discrimination between the poor and the non-poor. Over the years, the policy related to PDS has been revised to make it more efficient and targeted. In 1992, Revamped Public Distribution System (RPDS) was introduced in 1,700 blocks in the country. The target was to provide the benefits of PDS to remote and backward areas. From June 1997, in a renewed attempt, Targeted Public Distribution System (TPDS) was introduced to adopt the principle of targeting the 'poor in all areas'. It was for the first time that a differential price policy was adopted for poor and non-poor. Further, in 2000, two special schemes were launched *viz.*, *Antyodaya Anna Yojana**** (AAY) and *Annapurna Scheme* (APS) with special target groups

**Table 4.3:** Some Important Features of PDS

| Name of scheme | Year of introduction | Coverage target group | Latest volume | Issue price (Rs per kg.) |
|---|---|---|---|---|
| PDS | Up to 1992 | Universal | – | W-2.34<br>R-2.89 |
| RPDS | 1992 | Backward blocks | 20 kg of foodgrains | W-2.80<br>R-3.77 |
| TPDS | 1997<br>launched in<br>2000 | Poor and non-poor<br>BPL<br>APL | 35 kg of foodgrains/month | BPL – W-4.15<br>R-5.65<br>APL-W-6.10<br>R-8.30 |
| AAY | 2002 | Poorest of the poor | 35 kg of per household foodgrains per month | W-2.00<br>R-3.00 |
| APS | 2000 | Indigent senior citizens | 10 kg of foodgrains | Free |
| National Food Security Act (NFSA) | 2013 | Priority households | 5 Kg per person per month | W-2.00<br>R-3.00<br>Coarse-1.00 grains |

**Note:** W - Wheat; R - Rice; BPL - Below poverty line; APL - Above poverty line
***Source***: Food Corporation of India, fci.gov.in/sales.php-view-41,2021
(updated on 29.09.2021) National Food Security Act, 2013

****జాతీయ ఆహార భద్రత చట్టం-2013**

ఈ చట్టం సరసమైన ధరలకు ఆహారాన్ని, పోషకాహార భద్రత గల జీవితాన్ని ప్రజలకు అందిస్తుంది. అదేవిధంగా ప్రజలు గౌరవప్రదంగా జీవించడానికి వీలు కల్పిస్తుంది. ఈ చట్టం క్రింద 75% గ్రామీణ జనాభా, 50% పట్టణ జనాభాను ఆహార భద్రత కోసం అర్హులైన కుటుంబాలుగా వర్గీకరించారు.

## ప్రజాపంపిణీ వ్యవస్థ యొక్క ప్రస్తుత స్థితి

ప్రజా పంపిణీ వ్యవస్థ అనేది ఆహార భద్రతను కల్పించడానికి భారత ప్రభుత్వం (GoI) తీసుకున్న అతి ముఖ్యమైన చర్య. మొదట్లో ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) పేదలు, పేదలు కాని వారి మధ్య ఎటువంటి వివక్షత లేకుండా అందరికీ వర్తించేది. సంవత్సరాలు గడిచే కొద్దీ దీనిని మరింత సమర్థవంతం, లక్ష్యాత్మకంగా చేయుటకు ప్రజా పంపిణీ వ్యవస్థకు (PDS) సంబంధించిన విధానాన్ని సవరించారు. 1992లో దేశంలోని 1700 బ్లాకుల్లో పునరుద్ధరించిన ప్రజా పంపిణీ వ్యవస్థ (RPDS)ను ప్రవేశపెట్టారు. మారుమూల, వెనుకబడిన ప్రాంతాలకు PDS యొక్క ప్రయోజనాలను అందించడం దీని లక్ష్యం. 'అన్ని ప్రాంతాలలోని పేదలే' లక్ష్యం అనే సూత్రాన్ని పాటించడానికి, 1997 జూన్ నుండి నూతనంగా లక్ష్యాత్మక ప్రజా పంపిణీ వ్యవస్థ (TPDS)ను ప్రవేశపెట్టారు. పేదలు, పేదలు కాని వారి కోసం భేదాత్మక ధరల విధానాన్ని అవలంబించడం ఇదే మొదటిసారి. ఆ తర్వాత ప్రత్యేక సమూహాలే లక్ష్యంగా 2000 సంవత్సరంలో రెండు ప్రత్యేక పథకాలు – నిరుపేదల కోసం అంత్యోదయ అన్నయోజన (AAY)***,

**పట్టిక 4.3 :** ప్రజాపంపిణీ వ్యవస్థ యొక్క కొన్ని ముఖ్యమైన లక్షణాలు

| పథకం పేరు | ప్రారంభమైన సంవత్సరం | లబ్ధి పొందే సమూహం | తాజా పరిమాణం | జారీ ధర (కేజీకి రూ॥లలో) |
|---|---|---|---|---|
| ప్రజాపంపిణీ వ్యవస్థ(PDS) | 1992 వరకు | సార్వత్రికం | – | W-2.34<br>R-2.89 |
| పునరుద్ధరించిన ప్రజా పంపిణీ వ్యవస్థ (RPDS) | 1992 | వెనుకబడిన విభాగాలు | 20 kg ల ఆహారధాన్యాలు | W-2.80<br>R-3.77 |
| లక్ష్యాత్మక ప్రజా పంపిణీ వ్యవస్థ (TPDS) | 1997<br>ప్రారంభించబడింది 2000లో | పేదలు, పేదలు కాని వారు<br>BPL, APL | 35Kg ల ఆహారధాన్యాలు/ నెలకు | BPL – W-4.15<br>R-5.65<br>APL-W-6.10<br>R-8.30 AAY |
| అంత్యోదయ అన్నయోజన(AAY) | 2002 | నిరుపేదలు | ప్రతి ఇంటికి నెలకు 35kg ల ఆహారధాన్యాలు | W-2.00<br>R-3.00 |
| నిరుపేద సీనియర్ సిటిజన్స్ కోసం అన్నపూర్ణ పథకం (APS) | 2000 | నిరుపేద సీనియర్ సిటిజన్స్ | 10 kg ల ఆహారధాన్యాలు | Free |
| జాతీయ ఆహార భద్రత చట్టం (NFSA) | 2013 | ప్రాధాన్యత కలిగిన గృహాలు | ఒక్కో వ్యక్తికి నెలకు 5kg లు | W-2.00<br>R-3.00<br>ముడిధాన్యాలు-1.00 |

**గమనిక:–** W– గోధుమ. R– బియ్యం BPL దారిద్ర్యరేఖకు దిగువన APL దారిద్ర్యరేఖకు ఎగువన

***Source***: Food Corporation of India, fci.gov.in/sales.php-view-41,2021 (updated on 29.09.2021) National Food Security Act, 2013



of 'poorest of the poor' and 'indigent senior citizens', respectively. The functioning of these two schemes was linked with the existing network of the PDS.

Some important features of PDS are summarised in Table 4.3.

The PDS has proved to be the most effective instrument of government policy over the years in stabilising prices and making food available to consumers at affordable prices. It has been instrumental in averting widespread hunger and famine by supplying food from surplus regions of the country to the deficit ones. In addition, the prices have been under revision in favour of poor households in general. The system, including the minimum support price and procurement has contributed to an increase in foodgrain production and provided income security to farmers in certain regions.

However, the Public Distribution System has faced severe criticism on several grounds. Instances of hunger are prevalent despite overflowing granaries. FCI godowns are overflowing with grains, with some rotting away and some being eaten by rats. Graph 4.2 shows the difference in foodgrain stocks in Central pool and its stocking norms.

*****Antyodaya Anna Yojana (AAY)**

AAY was launched in December 2000. Under this scheme one crore of the poorest among the BPL families covered under the targeted public distribution system were identified. Poor families were identified by the respective state rural development departments through a Below Poverty Line (BPL) survey. Twenty-five kilograms of foodgrains were made available to each eligible family at a highly subsidised rate of ₹ 2 per kg for wheat and ₹ 3 per kg for rice. This quantity has been enhanced from 25 to 35 kg with effect from April 2002. The scheme has been further expanded twice by additional 50 lakh BPL families in June 2003 and in August 2004. With this increase, 2 crore families have been covered under the AAY.

**Graph 4.2:** Central Foodgrains (Wheat + Rice) Stock and Minimum Buffer Norm (Million Tonnes)




***Source***: Food Corporation and India (dfpd.gov.in/foodgrain-stocking), 2020-21 (Accessed on 29/09/2021)

నిరుపేద సీనియర్ సిటిజన్స్ కోసం అన్నపూర్ణ పథకం (APS)ను ప్రారంభించారు. ఈ రెండు పథకాల నిర్వహణను, ప్రస్తుతమున్న PDS నెట్వర్క్‌తో అనుసంధానించారు.

PDS యొక్క కొన్ని ముఖ్యమైన లక్షణాలు పట్టిక 4.3లో సంగ్రహంగా ఇవ్వడం జరిగింది.

ప్రజా పంపిణీ వ్యవస్థ(PDS) అనేక సంవత్సరాలుగా ధరలను స్థిరీకరించడంలో, వినియోగదారులకు సరసమైన ధరలకు ఆహారాన్ని అందుబాటులో ఉంచడంలో అత్యంత ప్రభావవంతమైన ప్రభుత్వ విధానంగా నిరూపించుకుంది. దేశంలోని మిగులువున్న ప్రాంతాలనుండి కొరత ఉన్న ప్రాంతాలకు ఆహారాన్ని సరఫరా చేయడం ద్వారా విస్తృతమైన ఆకలి, కరువును అడ్డుకోవడంలో ఇది సాధనంగా ఉంది. దీనితోపాటు, సాధారణంగా పేద కుటుంబాలకు అనుకూలంగా ధరలు సవరించడం జరుగుతుంటుంది. కనీస మద్దతు ధర, ఆహారధాన్యాల సేకరణలు కలిగిన ఈ వ్యవస్థ ఆహారధాన్యాల ఉత్పత్తిలో పెరుగుదలకు, కొన్ని ప్రాంతాలలో రైతులకు ఆదాయ భద్రతను కల్పించడానికి దోహద పడింది.

అయితే అనేక అంశాల మీద ప్రజా పంపిణీ వ్యవస్థ తీవ్ర విమర్శను ఎదుర్కొన్నది. ధాన్యాగారాలు పొంగిపొర్లుతున్నప్పటికీ ఆకలి సందర్భాలు నెలకొన్నాయి. FCI గోదాములు ధాన్యంతో నిండిపోతున్నాయి. ఈ ధాన్యం కొంత కుళ్ళి పోగా, కొంత ఎలుకలు తినేస్తున్నాయి. రేఖాచిత్రం 4.2 కేంద్రం సమీకరించిన, దాని నిల్వ నిబంధనలలో ఉన్న ఆహార ధాన్యాల వ్యత్యాసాన్ని చూపుతుంది.

***** అంత్యోదయ అన్న యోజన (AAY)**

అంత్యోదయ అన్న యోజన (AAY) ను డిసెంబర్ 2000లో ప్రారంభించారు. ఈ పథకం కింద లక్ష్యాత్మక ప్రజా పంపిణీ వ్యవస్థ కిందవున్న BPL కుటుంబాలలోని ఒక కోటి మంది నిరుపేదలను గుర్తించారు. పేద కుటుంబాలను ఆయా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖలు పేదరిక గీతకు దిగువన అనే సర్వేక్షణ(సర్వే) ద్వారా గుర్తించాయి. అర్హులైన ప్రతి కుటుంబానికి 25 కిలోల ఆహార ధాన్యాలను అత్యంత రాయితీ ధరపై–కిలో గోధుమలు రూ.2/– లు మరియు కిలో బియ్యం రూ.3/– లు చొప్పున అందించారు. ఏప్రిల్ 2002 నుండి ఈ పరిమాణాన్ని 25 నుండి 35 కిలోలకు పెంచారు. ఆ తర్వాత ఈ పథకాన్ని అదనంగా 50 లక్షల BPL కుటుంబాలతో జూన్ 2003 లోను, ఆగస్టు 2004 లోను విస్తరించారు. ఈ పెరుగుదలతో రెండు కోట్ల కుటుంబాలు AAY కిందకు చేరాయి.

**రేఖా చిత్రం 4.2:–** కేంద్ర ఆహార ధాన్యాలు (గోధుమ +బియ్యం) నిల్వ మరియు కనీస బఫర్ నిభందన (మిలియన్ టన్నులు)




***Source***: Food Corporation and India (dfpd.gov.in/foodgrain-stocking), 2020-21
(Accessed on 29/09/2021)

*+Subsidy is a payment that a government makes to a producer to supplement the market price of a commodity. Subsidies can keep consumer prices low while maintaining a higher income for domestic producers.*

### Let's Discuss

Study the Graph 4.2 and answer the following questions:

- In which recent year foodgrain stock with the government was maximum?
- What is the minimum buffer stock norm for the FCI?
- Why were the FCI granaries overflowing with foodgrains?

In 2014, the stock of wheat and rice with FCI was 65.3 million tonnes which was much more than the minimum buffer norms. However, these remained consistently higher than the buffer norms. The situation improved with the distribution of foodgrains under different schemes launched by the government. There is a general consensus that high level of buffer stocks of foodgrains is very undesirable and can be wasteful. The storage of massive food stocks has been responsible for high carrying costs, in addition to wastage and deterioration in grain quality. Freezing of MSP for a few years should be considered seriously.

The increased food grains procurement at enhanced MSP# is the result of the pressure exerted by leading foodgrain producing states, such as Punjab, Haryana and Andhra Pradesh. Moreover, as the procurement is



***Picture 4.5*** *Farmers Carrying Bags of Grains to the Granaries.*

concentrated in a few prosperous regions (Punjab, Haryana, Western Uttar Pradesh, Andhra Pradesh and to a lesser extent in West Bengal) and mainly of two crops— wheat and rice— increase in MSP has induced farmers, particularly in surplus states, to divert land from production of coarse grains, which is the staple food of the poor, to the production of rice and wheat. The intensive utilisation of water in the cultivation of rice has also led to environmental degradation and fall in the water level, threatening the sustainability of the agricultural development in these states.

# The rising Minimum Support Prices (MSP) have raised the maintenance cost of procuring foodgrains by the government. Rising transportation and storage costs of the FCI are other contributing factors in this increase.

*⁺రాయితీ అనేది ఒక వస్తువు యొక్క మార్కెట్ ధరకు అదనంగా ఉత్పత్తిదారునికి ప్రభుత్వం చేసే చెల్లింపు. రాయితీలు వినియోగదారుల ధరలను తక్కువగా ఉంచడంతో పాటు అదే సమయంలో దేశీయ ఉత్పత్తిదారులు ఎక్కువ ఆదాయాన్ని పొందేలా చూస్తాయి.*

## మనం చర్చిద్దాం

రేఖా చిత్రం 4.2 అధ్యయనం చేసి క్రింది ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

- ప్రభుత్వం వద్ద ఇటీవలి ఏ సంవత్సరంలో ఆహార ధాన్యాల నిల్వ గరిష్ఠంగా ఉంది?
- భారత ఆహార సంస్థ ( FCI) యొక్క కనీస బఫర్ నిల్వలకు ప్రమాణం ఏమిటి?
- భారత ఆహార సంస్థ (FCI) ధాన్యాగారాలు ఆహార ధాన్యాలతో ఎందుకు నిండిపోయేవి?

2014లో భారత ఆహార సంస్థ (FCI) వద్ద ఉన్న గోధుమలు, బియ్యం నిల్వలు 65.3 మిలియన్ టన్నులు. ఇది కనీస బఫర్ నిబంధనల కంటే చాలా ఎక్కువ. అయినప్పటికీ బఫర్ నిబంధనల కంటే ఇవి స్థిరంగా ఎక్కువగానే ఉంటున్నాయి. అయితే ప్రభుత్వం ప్రారంభించిన వివిధ పథకాల కింద ఆహారధాన్యాలను పంపిణీచేయడంతో, ఈ పరిస్థితి మెరుగుపడింది. అధిక స్థాయిలో ఉన్న ఆహారధాన్యాల బఫర్ నిల్వలు అవాంఛనీయమని, వృధా కాగలవని ఒక సాధారణ అభిప్రాయం ఉంది. వృధా, ధాన్యం యొక్క నాణ్యత క్షీణించడంతో పాటు, అధిక స్థాయిలో ఉన్న ఆహార నిల్వలు భద్రపరచడం అనేది నిర్వహణ వ్యయాలు ఎక్కువ అవడానికి కారణం అవుతున్నది. కొన్ని సంవత్సరాల పాటు MSP (కనీస మద్దతు ధర)ను స్తంభింప చేయడాన్ని తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుంది.

పంజాబ్, హర్యానా మరియు ఆంధ్ర ప్రదేశ్ వంటి ప్రముఖ ఆహారధాన్యాలను ఉత్పత్తి చేసే రాష్ట్రాల ఒత్తిడి ఫలితంగా



***చిత్రం 4.5 :*** *రైతులు ధాన్యపు బస్తాలను ధాన్యాగారాలకు తీసుకెళ్ళుట.*

పెరిగిన కనీస మద్దతు ధర # వద్ద ఆహార ధాన్యాల సేకరణ పెరిగింది. అంతేకాకుండా ఈ సేకరణ కొన్ని సంపన్న ప్రాంతాలలో (పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ మరియు పశ్చిమబెంగాల్‌లో కొంతవరకు) కేంద్రీకృతమై ఉంది. ముఖ్యంగా గోధుమ, వరి లాంటి రెండు పంటలనే సేకరించడం వలన, కనీస మద్దతు ధర (MSP) పెరగడం వలన, రైతులను ముఖ్యంగా సంపన్న రాష్ట్రాలలోని రైతులను పేద ప్రజల ప్రధాన ఆహారమైన ముతక ధాన్యాల ఉత్పత్తి నుండి భూమిని బియ్యం, గోధుమల ఉత్పత్తికి మళ్ళించడానికి ప్రేరేపించింది. వరిసాగులో నీటిని ఎక్కువగా ఉపయోగించడం వల్ల పర్యావరణ క్షీణతకు, నీటిమట్టం పడిపోవడానికి కూడా దారి తీసి, ఈ రాష్ట్రాలలో వ్యవసాయ అభివృద్ధి యొక్క సుస్థిరతకు ముప్పు తెచ్చింది.

# పెరుగుతున్న కనీస మద్దతు ధరలు (MSP) ఆహార ధాన్యాల సేకరణకు ప్రభుత్వానికయ్యే నిర్వహణ వ్యయాన్ని పెంచాయి. FCI యొక్క పెరుగుతున్న రవాణా, నిల్వ ఖర్చులు ఈ పెరుగుదలకు దోహదపడే ఇతర అంశాలు

As per the NSSO report No. 558 in rural India, the per person per month consumption of rice has declined from 6.38 Kg. in 2004-05 to 5.98 Kg in 2011-12. In urban India, the per person per month consumption of rice, too has declined from 4.71 Kg in 2004-05 to 4.49 Kg in 2011-12. Per Capita consumption of PDS rice has doubled in rural India and increased by 66% in urban India since 2004-05. The per Capita consumption of PDS wheat has doubled since 2004-05 in both rural and urban India.

PDS dealers are sometimes found resorting to malpractices like diverting the grains to open market to get better margin, selling poor quality grains at ration shops, irregular opening of the shops, etc. It is common to find that ration shops regularly have unsold stocks of poor quality grains left. This has proved to be a big problem. When ration shops are unable to sell, a massive stock of foodgrains piles up with the FCI. In recent years, there is another factor that has led to the decline of the PDS. Earlier every family, poor and non-poor had a ration card with a fixed quota of items such as rice, wheat, sugar etc. These were sold at the same low price to every family. The three types of cards and the range of prices that you see today did not exist. A large number of families could buy foodgrains from the ration shops subject to a fixed quota. These included low income families whose incomes were marginally higher than the below poverty line families. Now, with TPDS of three different prices, any family above the poverty line gets very little discount at the ration shop. The price for APL family is almost as high as open market price, so there is little incentive for them to buy these items from the ration shop.

## Role of cooperatives in food security

The cooperatives are also playing an important role in food security in India especially in the southern and western parts of the country. The cooperative societies set up shops to sell low priced goods to poor people. For example, out of all fair price shops running in Tamil Nadu, around 94 per cent are being run by the cooperatives. In Delhi, Mother Dairy is making strides in provision of milk and vegetables to the consumers at controlled rate decided by Government of Delhi. Amul is another success story of cooperatives in milk and milk products from Gujarat. It has brought about the White Revolution in the country. These are a few examples of many more cooperatives running in different parts of the country ensuring food security of different sections of society.

Similarly, in Maharashtra, Academy of Development Science (ADS) has facilitated a network of NGOs for setting up grain banks in different regions. ADS organises training and capacity building programmes on food security for NGOs. Grain Banks are now slowly taking shape in different parts of Maharashtra. ADS efforts to set up Grain Banks, to facilitate replication through other NGOs and to influence the Government's policy on food security are thus paying rich dividends. The ADS Grain Bank programme is acknowledged as a successful and innovative food security intervention.

NSSO నివేదిక సంఖ్య 558 ప్రకారం గ్రామీణ భారతదేశంలో ఒక వ్యక్తి యొక్క బియ్యం వినియోగం నెలకు 2004-05 లో 6.38 kg లు ఉండగా, అది 2011-12 లో 5.98 kg లకు తగ్గింది. పట్టణ భారతదేశంలో కూడా ఒక వ్యక్తి యొక్క బియ్యం వినియోగం 2004-05 సం॥లో నెలకు 4.7 kg లు ఉండగా అది 2011-12 నాటికి 4.49 kg లకు తగ్గింది. 2004-05 నుండి గ్రామీణ భారతదేశంలో PDS (ప్రజా పంపిణీ వ్యవస్థ) బియ్యం తలసరి వినియోగం రెండింతలు పెరిగింది. ఇది పట్టణ భారతదేశంలో 66 శాతం పెరిగింది. భారతదేశంలోని గ్రామీణ, పట్టణప్రాంతాలలో 2004-05 నుండి PDS గోధుమల తలసరి వినియోగం రెండింతలు పెరిగింది.

PDS డీలర్లు కొన్నిసార్లు మంచి మార్జిన్(లాభం) పొందడానికి ధాన్యాలను బహిరంగ మార్కెట్‌కు మళ్ళించడం, రేషన్ షాపుల్లో నాణ్యతలేని ధాన్యాలను విక్రయించడం, దుకాణాలు సక్రమంగా తెరవకపోవడం మొదలైన అక్రమాలకు పాల్పడుతున్నట్టు తెలిసింది. అమ్ముడుపోని నాసిరకమైన ధాన్యాలు రేషన్ దుకాణాలలో మిగిలిపోవడం సాధారణంగా గమనించే విషయం. ఇదొక పెద్ద సమస్యగా మారింది. రేషన్ దుకాణాలు విక్రయించలేనప్పుడు ఆహారధాన్యాల భారీ నిల్వలు FCI వద్ద కుప్పలుగా పెరుగుతాయి. ఇటీవలి సంవత్సరాలలో PDS క్షీణతకు దారితీసిన మరొక అంశం ఉంది. ఇంతకుముందు ప్రతి కుటుంబం- పేదలు, పేదలు కాని వారు కూడా నిర్ణీత కోటాలో బియ్యం, గోధుమలు, పంచదార మొదలైన వస్తువులు పొందగల్గిన రేషన్ కార్డును కలిగి ఉండేవారు. వీటిని ప్రతి కుటుంబానికి ఒకే విధమైన తక్కువ ధర వద్ద విక్రయించేవారు. ఈ రోజు మీరు చూసే మూడు రకాల కార్డులు, వివిధ ధరలు అమలులో లేవు. అధిక సంఖ్యాక కుటుంబాలు నిర్ణీత కోటాకు లోబడి రేషన్ షాపుల నుండి ఆహారధాన్యాలను కొనుగోలు చేసేవారు. వీరిలో పేదరిక గీతకు దిగువన ఉన్న కుటుంబాల కంటే కొంచెం ఎక్కువ ఆదాయం ఉన్న కుటుంబాలు కూడా ఉండేవి. ఇప్పుడు మూడు వేరువేరు ధరలతో కూడిన TPDS వలన పేదరిక గీతకు ఎగువన ఉన్న ఏ కుటుంబానికి కైనా రేషన్ దుకాణంలో చాలా తక్కువ రాయితీ లభిస్తుంది. APL కుటుంబానికిచ్చే ధర దాదాపుగా బహిరంగ మార్కెట్ ధరతో సమానంగా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి రేషన్ దుకాణం నుండి ఈ వస్తువులను కొనుగోలు చేయడానికి వారికి ప్రోత్సాహకం తక్కువగా ఉంది.

## ఆహార భద్రతలో సహకార సంఘాల పాత్ర

భారతదేశంలో, ముఖ్యంగా దేశంలోని దక్షిణ, పశ్చిమ ప్రాంతాలలో ఆహార భద్రతలో సహకార సంఘాలు కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. పేద ప్రజలకు తక్కువ ధర కల్గిన సరుకులు విక్రయించేందుకు సహకార సంఘాలు దుకాణాలను ఏర్పాటు చేస్తున్నాయి. ఉదాహరణకు తమిళనాడులో నడుస్తున్న అన్ని చౌక ధరల దుకాణాలలో దాదాపు 94 శాతం దుకాణాలను సహకార సంఘాలు నిర్వహిస్తున్నాయి. ఢిల్లీలో, ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయించిన నియంత్రిత రేటుతో వినియోగదారులకు పాలు, కూరగాయలను అందించడంలో మదర్ డైరీ పురోగతిని సాధిస్తోంది. గుజరాత్ లోని పాలు, పాల ఉత్పత్తులలో అమూల్‌ది సహకార సంఘాలకు చెందిన మరొక విజయగాథ. ఇది దేశంలో శ్వేత విప్లవానికి నాంది పలికింది. సమాజంలోని వివిధ వర్గాల ఆహారభద్రతకు భరోసానిస్తూ దేశంలోని వివిధ ప్రాంతాలలో నడుస్తున్న అనేక సహకార సంఘాలకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే.

అదేవిధంగా మహారాష్ట్రలో అకాడమీ ఆఫ్ డెవలప్‌మెంట్ సైన్స్ (ADS) వివిధ ప్రాంతాలలో ధాన్యం బ్యాంకులను ఏర్పాటు చేయడానికి వివిధ NGOలకు అవకాశం కల్పించింది. NGOలకు ఆహార భద్రత పై శిక్షణ మరియు సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలను, ADS నిర్వహిస్తుంది. మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో ఇప్పుడు ధాన్యం బ్యాంకులు నెమ్మదిగా రూపుదిద్దుకుంటున్నాయి. ధాన్యపు బ్యాంకులను ఏర్పాటు చేయడానికి, ఇతర NGOలు ఇలాంటి పని సులువుగా చేయడానికి, ఆహార భద్రత పై ప్రభుత్వ విధానాన్ని ప్రభావితం చేయడానికి ADS చేసిన ప్రయత్నాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయి. ADS ధాన్యపు బ్యాంకు కార్యక్రమం విజయవంతమైన, వినూత్నమైన ఆహార భద్రత ప్రమేయ కార్యక్రమంగా గుర్తింపు పొందింది.



## Summary

Food security of a nation is ensured if all of its citizens have enough nutritious food available, all persons have the capacity to buy food of acceptable quality and there is no barrier on access to food. The people living below the poverty line might be food insecure all the time while better off people might also turn food insecure due to calamity or disaster. Although a large section of people suffer from food and nutrition insecurity in India, the worst affected groups are landless or land poor households in rural areas and people employed in ill paid occupations and casual labourers engaged in seasonal activities in the urban areas. The food insecure people are disproportionately large in some regions of the country, such as economically backward states with high incidence of poverty, tribal and remote areas, regions more prone to natural disasters etc. To ensure availability of food to all sections of the society the Indian government carefully designed food security system, which is composed of two components: (a) buffer stock and (b) public distribution system. In addition to PDS, various poverty alleviation programmes were also started which comprised a component of food security. Some of these programmes are: Integrated Child Development Services (ICDS); Food-for-Work (FFW); Mid-Day Meals; Antyodaya Anna Yojana (AAY) etc. In addition to the role of the government in ensuring food security, there are various cooperatives and NGOs also working intensively towards this direction.

## Exercises

1. How is food security ensured in India?
2. Which are the people more prone to food insecurity?
3. Which states are more food insecure in India?
4. Do you believe that green revolution has made India self-sufficient in food grains? How?
5. A section of people in India are still without food. Explain?
6. What happens to the supply of food when there is a disaster or a calamity?
7. Differentiate between seasonal hunger and chronic hunger?
8. What has our government done to provide food security to the poor? Discuss any two schemes launched by the government?
9. Why buffer stock is created by the government?
10. Write notes on:
    (a) Minimum support price
    (b) Buffer stock
    (c) Issue price
    (d) Fair price shops
11. What are the problems of the functioning of ration shops?
12. Write a note on the role of cooperatives in providing food and related items.

## సారాంశం:

ఒక దేశంలోని పౌరులందరికి తగినంత పౌష్టికాహారం దొరికినపుడు, ఆమోదయోగ్యమైన నాణ్యతగల ఆహారాన్ని కొనగల శక్తి అందరికీ ఉన్నప్పుడు, ఆహార సౌలభ్యత మీద ఏ అవరోధం లేకుండా ఉన్నప్పుడు ఆ దేశంలో ఆహార భద్రత ఉంటుంది. పేదరిక గీతకి దిగువన ఉండే ప్రజలు అన్ని వేళలా ఆహార అభద్రతకు లోనుకాగా, విపత్తు కారణంగా ధనికులు కూడా ఆహార అభద్రతకు గురి కావచ్చు. భారత దేశంలో ఎక్కువమంది ప్రజలు ఆహార, పౌష్టికాహార లోపంతో బాధ పడుతున్నప్పటికీ, బాగా ప్రభావితం అయ్యేవారు ఎవరంటే-గ్రామీణ ప్రాంతాలలోని భూమిలేని లేదా భూమిని అభివృద్ధి చేసుకోలేని వర్గాల వారు, పట్టణ ప్రాంతాలలోని తక్కువ వేతనం పొందే వృత్తులను చేపట్టిన, కాలానుగుణ కార్యకలాపాలలో నిమగ్నమైన సాధారణ(అనియత) కార్మికులు. ఆహార అభద్రతకు గురయ్యే వారు దేశంలోని కొన్ని ప్రాంతాలలో ఎక్కువగాను, కొన్ని ప్రాంతాలలో తక్కువగాను ఉన్నారు. ఉదాహరణకు ఎక్కువ పేదరిక తీవ్రత కలిగిన ఆర్థికంగా వెనుకబడిన రాష్ట్రాలు, గిరిజన మరియు మారుమూల ప్రాంతాలు, ఎక్కువగా సహజ విపత్తులకు లోనయ్యే ప్రాంతాలలో వీరు ఎక్కువ. సమాజంలోని అన్ని వర్గాల వారికి ఆహార లభ్యతను అందించడం కోసం, భారత ప్రభుత్వం జాగ్రత్తగా ఆహార భద్రత వ్యవస్థను రూపొందించింది. ఇందులో రెండు అంశాలు ఉన్నాయి: (a) బఫర్ నిల్వలు (b) ప్రజా పంపిణీ వ్యవస్థ. ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) తో పాటు, ఆహార భద్రతను అంశంగా కలిగిన వివిధ పేదరిక నిర్మూలన కార్యక్రమాలను కూడా ప్రారంభించారు. వాటిలో కొన్ని-సమీకృత శిశు అభివృద్ధి పథకం (ICDS), పనికి ఆహార పథకం (FFW), మధ్యాహ్న భోజన పథకం, అంత్యోదయ అన్న యోజన పథకం(AAY) మొదలైనవి. ఆహారభద్రతను కల్పించడంలో ప్రభుత్వ పాత్రతో పాటు, అనేక సహకార సంస్థలు, NGO లు కూడా ఈ దిశగా తీవ్రంగా కృషి చేస్తున్నాయి.

## అభ్యాసాలు

1. భారతదేశంలో ఆహార భద్రతను ఎలా కల్పించారు?
2. ఆహార అభద్రతకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా గల ప్రజలు ఎవరు?
